TS-11-0036701

# నేటి చర్చ
జాతీయ తెలుగు దిన పత్రిక

**మంచిమాట**

కూరలో కారం ఎక్కువైతే తినడానికీ మాటలో వెటకారం ఎక్కువైతే వినడానికీ కష్టంగా ఉంటుంది.

**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చన్యూస్ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155

తెలంగాణ , సంపుటి : 01 సంచిక : 52 గురువారం, అక్టోబర్ 22, 2026 , పేజీలు - 12 వెల : 2/-

## పోలీస్ శాఖలో 7,437 పోస్టుల భర్తీకి
# అనుమతి ఇచ్చాం



- శాంతి భద్రతలు బాగుంటేనే రాష్ట్రంలో అభివృద్ధి వేగంగా ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.
- అమరవీరుల కుటుంబాల సంక్షేమానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు.
- అమరవీరులకు నివాళులర్పించిన సీఎం
- మహిళల భద్రతకు ప్రాధాన్యం

**హైదరాబాద్ :** ప్రజల ప్రాణాలకు రక్షణగా నిలుస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరులకు తెలంగాణ ప్రభుత్వం ఘనంగా నివాళు లర్పించింది. వారి కుటుం బాలకు అండగా ఉంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. పోలీస్ అమరవీరుల కుటుంబా లకు అందించే పరిహారాన్ని భారీగా పెంచామని వెల్లడిం చారు. 2028 నాటికి పోలీస్ శాఖలో అన్ని ఖాళీలను భర్తీ చేస్తామని ప్రకటించారు. హైదరాబాద్ గోషామహల్ స్టేడియంలో జరిగిన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం కార్యక్రమంలో మహిళా భద్రత, డ్రగ్స్ గంజాయి సైబర్ నేరాల కట్టడి, కల్తీ ఆహారంపై ప్రభుత్వ చర్యలపై సీఎం వివరాలు వెల్లడించారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా హైదరాబాద్ గోషామహల్ స్టేడియంలో నిర్వహించిన పోలీస్ స్మారక పరేడ్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డీజీపీ సీవీ ఆనంద్‌తోపాటు పోలీస్ ఉన్నతాధి కారులు పాల్గొన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం వారి సేవలను స్మరించుకుంటూ రూపొందించిన 'అమరులు వారు' పుస్తకాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. అమరులకు నివాళి అర్పించిన అనంతరం ప్రసంగించిన సీఎం, మిగతా 2లో...

## తెలంగాణకు బీసీ సీఎం..
# కానీ ఇప్పుడే కాదు

- బీసీ వ్యక్తి సీఎం కావడానికి డెడ్‌లైన్ ఏమీ లేదన్న మహేశ్ గౌడ్
- రేవంత్ రెడ్డి పాలన 2039 వరకు కొనసాగుతుందని విశ్వాసం
- కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణకు బీసీ సీఎం సాధ్యమని వ్యాఖ్య




**హైదరాబాద్ :** తెలంగాణకు బీసీ వర్గానికి చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి కావడానికి ఎలాంటి గడువులు లేవని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఏదో ఒక రోజు కాంగ్రెస్ పార్టీ ద్వారానే బీసీ నేత ముఖ్యమంత్రి అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన, సంక్షేమ పథకాల అమలు అద్భుతంగా ఉందని మహేశ్ గౌడ్ ప్రశంసించారు. ఈ పనితీరుతో కాంగ్రెస్ ప్రభుత్వం 2034 వరకే కాదని, 2039 వరకు కూడా అధికారంలో ఉంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. మిగతా 2లో...

## ఆ 5 గంటలు విద్యుత్
# వినియోగం తగ్గించండి!



**హైదరాబాద్:** ఎల్‌నినో కారణంగా తెలంగాణలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరిగిపోతోంది. ఉష్ణోగ్రతలు, ఉక్కపోతను తట్టుకునేందుకు ప్రజలు ఏసీలు, కూలర్లు, ఫ్యాన్లు విపరీతం గా వాడుతున్నారు. అయితే ఒకపక్క వ్యవసాయానికి, మరోపక్క తపరిశ్రమలు, గృహ అవసరాలను సమన్వయం చేసుకుంటూ విద్యుత్ సరఫరా చేస్తున్నామని టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేశ్ వీ పాటిల్ తెలిపారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో వినియోగదారులు విద్యుత్‌ను ఎలా పొదుపుగా వినియోగి ంచాలో ఆయన వివరించారు. మిగతా 2లో...

## తాగునీటి కోసం వెయ్యి క్యూసెక్కుల
# నీటి విడుదల

- పాలమూరు-రంగారెడ్డి-నార్లాపూర్ నుంచి ఎల్లూరు జలాశయానికి మంత్రి జూపల్లి కృష్ణారావు నీరు విడుదల చేశారు.
- తాగునీటి కోసం వెయ్యి క్యూసెక్కులను వినియోగిస్తామని తెలిపారు.
- లక్ష ఎకరాలకు అదనంగా నీటిని ఇస్తున్నాం



**పాలమూరు:** పాలమూరు-రంగారెడ్డి-నార్లాపూర్ నుంచి ఎల్లూరు జలాశయానికి మంత్రి జూపల్లి కృష్ణారావు నీరు విడుదల చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 10 ఏళ్ల కాలయాపన చేసి మతి లేకుండా మాట్లాడుతున్నారని, మిగతా 2లో...

## ఏపీలో 19 మున్సిపాలిటీల
# ఎన్నికల ప్రక్రియకు బ్రేక్

- నామినేషన్ల దాఖలును అడ్డుకున్నారంటూ వైసీపీ పిటిషన్
- అభ్యర్థుల తుది జాబితా ప్రచురణను నిలిపివేయాలని సుప్రీం ఉత్తర్వులు
- సుప్రీంకోర్టు సూచనలతో ఎస్ఈసీ కీలక నిర్ణయం



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో 19 మున్సిపాలిటీలలో ఎన్నికల ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల సంఘం తాత్కాలికంగా నిలిపివేసింది. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కాసేపటి క్రితం ఉత్తర్వులు జారీ చేసింది మిగతా 2లో...

## 'జాతీయ భద్రతను పరిరక్షించడంలో
# కేంద్రం విఫలం'

- మణిపుర్ హింసాకాండపై కాంగ్రెస్
- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే బీజేపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.
- శాంతిభద్రతలను కాపాడటంలో, జాతీయ భద్రతను రక్షించడంలో బీజేపీ ఘోరంగా విఫలమైందని ఆయన ఆరోపించారు.




**మణిపుర్:** మణిపుర్‌లో కొనసాగుతున్న హింసాకాండపై కాంగ్రెస్ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసింది. వ్యూహాత్మకంగా కీలకమైన సరిహద్దు రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడటంలో, రాజ్యాంగ హక్కులను పరిరక్షించడంలో, జాతీయ భద్రతను రక్షించడంలో బీజేపీ విఫలమైందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆరోపించారు. ఇటీవల నలుగురు అమాయక పౌరులు హత్యకు గురికావడంపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మే 2023 నుంచి ఇప్పటివరకు 300 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, 24,530 మంది సహాయక శిబిరాల్లో దయనీయ పరిస్థితుల్లో జీవిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో శాంతిని పునరుద్ధరించేందుకు కేంద్రం తీసుకున్న చర్యలపై ప్రధానమంత్రి మిగతా 2లో...

## 2029 డిసెంబర్ 31 నాటికి
# భారత్‌ను డ్రగ్స్ రహిత దేశంగా మార్చమే మా లక్ష్యం



**ఢిల్లీ:** 2029 డిసెంబర్ 31 నాటికి భారత్‌ను మాదకద్రవ్యాల రహిత దేశంగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. రానున్న మూడేళ్ల పాటు ఉమ్మడిగా పోరాడి మాదకద్రవ్యాల మహమ్మారిని దేశం నుంచి తరిమికొట్టాలని అమిత్ షా పిలుపునిచ్చారు. డ్రగ్స్ వల్ల భవిష్యత్ తరాలు నాశనం కావడమే కాకుండా దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటోందని తెలిపారు. దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే సంస్థలకు కూడా డ్రగ్స్ అక్రమ రవాణా ద్వారా ఆర్థిక సాయం అందుతోందని మిగతా 2లో...

## హైదరాబాద్‌లో
# దుర్గామాత నిమజ్జనాలు

### - నగరవ్యాప్తంగా ట్రాఫిక్ ఆంక్షలు




**హైదరాబాద్, అక్టోబర్ 21:** నగరంలో దుర్గామాత విగ్రహాల నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక ఆంక్షలు విధించారు. పలు ప్రాంతాల్లో నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించనున్న నేపథ్యంలో వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా ట్రాఫిక్‌నుదారిమళ్లిస్తున్నారు.పీపుల్ ్ ప్లాజా, గార్డెన్ పాయింట్, జలవిహార్, సంజీవయ్య పార్క్ బేబీ పాండ్స్ వద్ద విగ్రహాల నిమజ్జనాలకు ఏర్పాట్లు చేశారు. ఈ నేపథ్యంలో పంజాగుట్ట, రాజ్‌భవన్ వైపు నుంచి ఖైరతాబాద్ ఫ్లైఓవర్‌కు వచ్చే వాహనాలను ఇతర మార్గాల్లోకి మళ్లిస్తున్నారు. వి.వి. విగ్రహం వద్ద ట్రాఫిక్‌ను నిరంకారి జంక్షన్ వైపు పంపిస్తున్నారు. ఇక్బాల్ మినార్ వైపు సాధారణ వాహనాలకు అనుమతి నిరాకరించారు. నిమజ్జనానికి వచ్చే విగ్రహాల వాహనాలకు మాత్రమే మిగతా 2లో...

## 'రప్పా రప్పా' అంటూ
# రౌడీయిజం చేస్తే సహించం

- శాంతిభద్రతల్లో ఏపీ ఆదర్శంగా నిలవాలి: సీఎం చంద్రబాబు
- పోలీసు అమరవీరుల సంస్మరణ దినంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు
- శాంతిభద్రతల పరిరక్షణలో ఏపీ దేశానికే ఆదర్శం కావాలని పిలుపు?
- రాజకీయ ముసుగులో నేరాలు, రౌడీయిజంపై ఉక్కుపాదం మోపాలని ఆదేశం



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ శాంతిభద్రతల పరిరక్షణలో దేశానికే ఆదర్శంగా నిలవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. రాజకీయ ముసుగులో అరాచకాలు, రౌడీయిజం చేసేవారిని ఉక్కుపాదంతో అణచివేయాలని పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నేరస్తులకు పోలీసు యూనిఫాం చూస్తే భయం కలగాలని, అదే సమయంలో బాధితులకు పూర్తి భరోసా లభించాలని ఆయన ఆకాంక్షించారు. మంగళగిరిలోని 6వ ఏపీఎస్పీ బెటాలియన్‌లో నేడు నిర్వహించిన 'పోలీస్ అమరవీరుల మిగతా 2లో...

## ఇండియా కూటమి తప్పుడు ప్రచారాన్ని
# తిప్పికొడతాం



**హైదరాబాద్:** కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి కలిసి దేశవ్యాప్తంగా తప్పుడు ప్రచారం చేస్తూ, నిరసనల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్ ఆరో పించారు. న్యాయస్థానాలు, రాజ్యాంగబద్ధ సంస్థల విశ్వసనీయతను దెబ్బతీసేలా వారి చర్యలు ఉన్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. బుధవారం హైదరాబాద్‌లో మిగతా 2లో...

## పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి తెలంగాణ రక్షణ సేన
# అభ్యర్థి ఖరారు



**వరంగల్ జిల్లా:** వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి తెలంగాణ రక్షణ సేన అభ్యర్థిని ఖరారు చేసింది. దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్‌ను తమ అభ్యర్థిగా పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత ప్రకటించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ మిగతా 2లో...

(మొదటి పేజీ తరువాయి)

## ఏపీలో 19 మున్సిపాలిటీల....

. దీంతో ఈ మున్సిపాలిటీల్లో నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ, అభ్యర్థుల తుది జాబితా ప్రచురణ నిలిచిపోయాయి.రాష్ట్రంలో అధికార పక్షం వేధింపుల కారణంగా పలు ప్రాంతాల్లో తమ అభ్యర్థులు నామినేషన్లు వేయలేకపోయారని, వారిని అడ్డుకున్నారని ఆరోపిస్తూ వైసీపీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. నామినేషన్ల దాఖలును అడ్డుకున్నారని, గడువు పొడిగించి తగిన రక్షణ కల్పించాలని పిటిషన్‌లో కోరింది. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన అత్యున్నత న్యాయస్థానం, ప్రజాస్వామ్యబద్ధంగా, పారదర్శకంగా ఎన్నికలు జరగడం రాజ్యాంగ మౌలిక సూత్రమని స్పష్టం చేసింది.ఈ నేపథ్యంలో, వైసీపీ చేసిన ఫిర్యాదులను, సమర్పించిన ఆధారాలను కేసుల వారీగా పరిశీలించి అక్టోబర్ 22వ తేదీలోగా నిర్ణయం తీసుకోవాలని ఎస్ఈసీని సుప్రీంకోర్టు ఆదేశించింది. అప్పటివరకు అభ్యర్థుల తుది జాబితాను ప్రచురించవద్దని స్పష్టం చేసింది. అక్టోబర్ 25న తుది జాబితాను విడుదల చేయాలని సూచించింది. సుప్రీంకోర్టు ఉత్తర్వులను పూర్తిగా పరిశీలించిన తర్వాతే తదుపరి చర్యలు ఉంటాయని ఎస్ఈసీ తన ప్రకటనలో తెలియజేసింది.

## హైదరాబాద్‌లో....

అనుమతి కల్పిస్తున్నారు. పాత పోలీస్ స్టేషన్ సైఫాబాద్ వద్ద వాహనాలను రవీంద్ర భారతి, మాసాబ్‌ట్యాంక్ వైపు మళ్లిస్తున్నారు. ఖైరతాబాద్ బడా గణేశ్ లేన్ నుంచి నెక్లెస్ రోటరీ వైపు వాహనాల రాకపోకలను నిలిపివేశారు.అప్పర్ ట్యాంక్?బండ్ నుంచి వచ్చే వాహనాలను లిబర్టీ వైపు మళ్లిస్తున్నారు. లిబర్టీ నుంచి సెక్రటేరియట్ జంక్షన్ వైపు సాధారణ వాహనాలకు అనుమతి ఉండదు. నల్లగుట్ట బ్రిడ్జ్, పీవీ మార్గ్ వైపు నుంచి వచ్చే ట్రాఫిక్‌ను మినిస్టర్ రోడ్డు వైపు మళ్లిస్తున్నారు. రాణిగంజ్, మినిస్టర్ రోడ్డు నుంచి నెక్లెస్ రోడ్డు వైపు వచ్చే వాహనాలకు కూడా ప్రత్యామ్నాయ మార్గాలను సూచిస్తున్నారు. సెక్రటేరియట్ జంక్షన్ పరిసర ప్రాంతాల్లోనూ ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు పలు చోట్ల మళ్లింపులు చేపట్టారు. నిమజ్జన కార్యక్రమాలకు వచ్చే భక్తులు, నగర ప్రజలు ట్రాఫిక్ ఆంక్షలను దృష్టిలో ఉంచుకుని తమ ప్రయాణాలను ముందుగానే ప్లాన్ చేసుకోవాలని సూచిస్తున్నారు. అవసరమైతే ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవడంతో పాటు ట్రాఫిక్ పోలీసుల సూచనలు, ఆదేశాలను పాటించాలని కోరుతున్నారు. నిమజ్జన ప్రాంతాల పరిసరాల్లో రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున వాహనదారులు సహకరించి ట్రాఫిక్ నియంత్రణకు తోడ్పడాలని అధికారులు సూచిస్తున్నారు.

## ఇండియా కూటమి తప్పుడు ప్రచారాన్ని ...

మీడియాతో మాట్లాడుతూ, రాహుల్ గాంధీ దేశ ప్రయోజనాల కంటే అధికారానికే ప్రాధాన్యత ఇస్తున్నారని మండిపడ్డారు. నిరసనల ముసుగులో చట్టాలను ఉల్లంఘించడం, నిరాధార ఆరోపణలు చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. విమర్శలు వాస్తవాల ఆధారంగా ఉండాలని, అశాంతి సృష్టించేందుకు విదేశీ నిధులు కూడా వస్తున్నాయని ఆరోపించారు. ఓటర్ల జాబితాకు సంబంధించి ఎన్నికల సంఘం ఇప్పటికే స్పష్టత ఇచ్చిందని, ఎలాంటి ఆధారాలు లేకుండా లక్షలాది మంది ఓటర్లను జాబితాలో చేర్చాలని డిమాండ్ చేయడం సరికాదన్నారు. న్యాయవ్యవస్థపై ఒత్తిడి తెచ్చేలా యాత్రలు నిర్వహించడాన్ని కూడా ఆయన తప్పుపట్టారు.ఇండియా కూటమి అసత్య కథనాలను తిప్పికొట్టేందుకు బీజేపీ దేశవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు లక్ష్మణ్ ప్రకటించారు. అక్టోబర్ 23 నుంచి నవంబర్ 5 వరకు ఈ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఇందులో భాగంగా ప్రధాన నగరాల్లో బహిరంగ సభలు, మేధావులు-విద్యావంతులతో చర్చాగోష్టులు, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 200 మందితో సమావేశాలు ఏర్పాటు చేస్తామని వివరించారు. దేశ భద్రత, అర్హులైన ఓటర్ల హక్కుల విషయంలో బీజేపీ ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడబోదని ఆయన స్పష్టం చేశారు.తెలంగాణతో పాటు జాతీయ స్థాయిలో ఎన్నికల ప్రక్రియ, ప్రతిపక్షాల నిరసనలపై రాజకీయ వివాదాలు కొనసాగుతున్న నేపథ్యంలో లక్ష్మణ్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. మరోవైపు ప్రజాస్వామ్య సంస్థల పరిరక్షణ, ఎన్నికల సమగ్రత గురించిన ఆందోళనలను తెలియజేయడానికే తమ చర్యలని కాంగ్రెస్ నేతలు పేర్కొంటున్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి తెలంగాణ రక్షణ సేన

ఎన్నికల్లో శ్రీకాంత్ గౌడ్ పేరు ప్రకటించడంతో రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.మరోవైపు, ఈ ఎన్నికల దృష్ట్యా వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉమ్మడి జిల్లాల పరిధిలోని పట్టభద్రులను లక్ష్యంగా చేసుకుని ఎన్నికల కార్యాచరణను కవిత ముందుకు తీసుకెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఈ మేరకు ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ, ప్రచార వ్యూహాల సమన్వయం కోసం సయ్యద్ ఇస్మాయిల్‌ను ఎన్నికల కోఆర్డినేటర్, అబ్జర్వర్‌గా నియమించారు కవిత. ఎన్నికలకు సంబంధించి పార్టీ శ్రేణుల మధ్య సమన్వయం, ప్రచార కార్యక్రమాల పర్యవేక్షణలో ఆయన కీలక పాత్ర పోషించనున్నారు. దసరా సందర్భంగా అభ్యర్థి ప్రకటనతో పాటు ఎన్నికల బాధ్యతలనూ తెలంగాణ రక్షణ సేన ఖరారు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.రానున్న రోజుల్లో పట్టభద్రుల మద్దతు కూడగట్టేందుకు పార్టీ ఎలాంటి కార్యాచరణ చేపడుతుంది, అభ్యర్థి ప్రచారాన్ని ఏ విధంగా ముందుకు తీసుకెళ్తారన్నది మరింత ఆసక్తికరంగా మారింది. తెలంగాణ రక్షణ సేన నుంచి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ పేరు ఖరారు కావడంతో వరంగల్-ఖమ్మం-నల్లగొండ రాజకీయాల్లో ఈ ప్రకటన చర్చనీయాంశంగా మారింది.

## తెలంగాణకు బీసీ సీఎం..

పార్టీ కార్యకర్తల్లో భరోసా నింపేందుకే రేవంత్ రెడ్డి 2034 వరకు తానే సీఎంగా ఉంటానని చెప్పారని, అందులో తప్పేమీ లేదని అన్నారు. వచ్చే టర్మ్‌లో మళ్లీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయినా తమకు ఎలాంటి తొందర లేదని, భవిష్యత్తులో బీసీ నేతకు అవకాశం వస్తుందని పేర్కొన్నారు.బీసీ సీఎం నినాదం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచన అని మహేశ్ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడు ఏం జరుగుతుందో ఊహించలేమని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ పార్టీ బీసీని ముఖ్యమంత్రిని చేయగలదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ పదవులు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పెద్దపీట వేసిందని గుర్తు చేశారు. కొండా సురేఖ విషయంలో ఆమె కుమార్తె సుస్మిత తొందరపడి వ్యవహరించారని ఆయన అభిప్రాయపడ్డారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ బలంగా ఉందని, రాష్ట్రంలో బీజేపీకి భవిష్యత్తు లేదని అన్నారు.

## ఆ 5 గంటలు విద్యుత్

అలాగే నిరంతర విద్యుత్ సరఫరా కోసం టీజీఎస్పీడీసీఎల్ సంస్థ ఏవిధంగా ముందుకెళ్తోందో తదితర అంశాలపై 'ఈనాడు-ఈటీవీ భారత్?' నిర్వహించిన ముఖాముఖిలో ఆ సంస్థ సీఎండీ జితేశ్ వీ పాటిల్ చెప్పుకొచ్చారు.జ: ప్రస్తుతం కొద్ది రోజుల్లో వరి పంటలు కోతకొస్తాయి. వీటిని కాపాడుకునేందుకు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. కానీ రాబోయే సీజన్‌లో దీనిపై అప్రమత్తం కావాల్సి ఉంది. అందుకే డివిజన్?, సెక్షన్, సబ్?స్టేషన్? స్థాయిలో రైతులకు అవగాహన కల్పించేందుకు సిద్ధమయ్యాం.

## తాగునీటి కోసం వెయ్యి క్యూసెక్కుల

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలకు నీటిని ముందుకు తీసుకెళ్లండంటూ బీఆర్ఎస్ నేతలకు జూపల్లి కృష్ణారావు సవాల్? విసిరారు.నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం ఎల్లూరు సమీపంలోని మిషన్ భగీరథ అదనంగా " రా" వాటర్ పంపింగ్ సిస్టంను మంత్రి జూపల్లి కృష్ణారావు పరిశీలించారు. మిషన్ భగీరథ, పీఆర్ఎల్ఐ, ఎంజీకెఎల్ఐ ప్రాజెక్టుల అధికారులతో సమీక్షలు నిర్వహించారు. పీఆర్ఎల్ఐ అంజనగిరి రిజర్వాయర్ నుంచి ఎల్లూరు సమీపంలోని ఎంజీకేఎల్ఐ ఎల్లూరు రిజర్వాయర్?కు నీటిని విడుదల చేశారు. 1000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో ఎంజీకెఎల్ఐ నుంచి లక్ష ఎకరాలకు అదనంగా నీటిని ఇస్తున్నామని, కల్వకుర్తి, నాగర్ కర్నూల్, కొల్లాపూర్, వనపర్తి, అచ్చంపేట నియెజకవర్గాలకు తాగు, సాగునీటి ఇబ్బంది లేకుండా చేస్తున్నామని ఆయన అన్నారు."ఎల్లూరు జలాశయానికి నీరు విడుదల చేశాం. వెయ్యి క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో ఎంజీకెఎల్ఐ నుంచి లక్ష ఎకరాలకు అదనంగా నీటిని ఇస్తున్నాం.

## 'జాతీయ భద్రతను

(మొదటి పేజీ తరువాయి)

నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

మళ్లీ రక్తసిక్తమైన మణిపుర్(మణిపుర్‌లో ఇటీవల జరిగిన హింసాకాండలో నలుగురు అమాయక పౌరులు దారుణంగా హత్యకు గురికావడాన్ని ఖర్గే ఖండించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బీజేపీ అసమర్థత వల్లే రాష్ట్రం మళ్లీ రక్తసిక్తమవుతోందని 'ఎక్స్' వేదికగా విమర్శించారు. మే 2023లో లోయ ప్రాంతానికి చెందిన మైతీ వర్గానికి, కొండ ప్రాంతానికి చెందిన కుకీ వర్గానికి మధ్య ప్రారంభమైన జాతి ఘర్షణలు రాష్ట్రాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టాయని పేర్కొన్నారు. ఈ హింసాకాండలో ఇప్పటివరకు కనీసం 306 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 49 మంది ఆచూకీ తెలియకుండా పోయిందని, వేలాది మంది నిరాశ్రయులయ్యారని తెలిపారు. ఈ ఘర్షణల ప్రభావాన్ని మహిళలు, పిల్లలు, బలహీన వర్గాలకు చెందిన కుటుంబాలు ఇప్పటికీ ఎదుర్కొంటున్నాయని ఖర్గే అన్నారు. వేలాది మంది తమ ఇళ్లకు దూరంగా సహాయక శిబిరాల్లో జీవించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో శాంతిని నెలకొల్పడం, బాధితులకు భద్రత కల్పించడం, నిర్వాసితులను తిరిగి వారి నివాసాలకు చేర్చడం వంటి అంశాల్లో కేంద్రం బాధ్యత వహించాలని స్పష్టం చేశారు.

**మోదీ, అమిత్ షాకు మూడు ప్రశ్నలు**

మణిపుర్ పరిస్థితులపై ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా మూడు కీలక ప్రశ్నలకు సమాధానం చెప్పాలని ఖర్గే డిమాండ్ చేశారు. జూన్ 2023లో అమిత్ షా ఏర్పాటు చేసిన శాంతి కమిటీకి ఏమైందని ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతిని పునరుద్ధరించడానికి, పౌరులను రక్షించడానికి, భద్రతాపరమైన సవాళ్లను పరిష్కరించడానికి ఇప్పటివరకు తీసుకున్న నిర్దిష్ట చర్యలేమిటని నిలదీశారు. సుప్రీంకోర్టు నియమించిన జస్టిస్ గీతా మిట్టల్ కమిటీ సిఫార్సులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో వెల్లడించాలని కోరారు. సహాయక శిబిరాల్లో 31 అసహజ మరణాలు సంభవించినట్లు సుప్రీంకోర్టు వెల్లడించినప్పటికీ, వేలాది మంది ఇంకా ఎందుకు నిరాశ్రయులుగా ఉన్నారని ఖర్గే ప్రశ్నించారు. మహిళలు, పిల్లలు, నిర్వాసిత కుటుంబాల భద్రత, గౌరవం, పునరావాసం కోసం ప్రభుత్వం ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. మూడేళ్లకు పైగా కాలం గడిచినా పరిస్థితుల్లో ఆశించిన మార్పు రాలేదని విమర్శించారు.రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించడం, ముఖ్యమంత్రిని మార్చడం, తిరిగి బీజేపీ ప్రభుత్వం ఏర్పడటం వంటి రాజకీయ పరిణామాలు చోటుచేసుకున్నా శాంతి నెలకొనలేదని ఖర్గే అన్నారు. హింస ప్రారంభమైన తర్వాత దాదాపు 29 నెలల పాటు మణిపుర్‌లో అడుగుపెట్టని ప్రధాని మోదీ, పార్లమెంటులో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడంలో విఫలమయ్యారని ఆరోపించారు. ఇంతటి పాలనా వైఫల్యానికి ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. అమాయకుల ప్రాణాలు మరెన్ని కోల్పోతే కేంద్రం స్పందిస్తుందని నిలదీశారు. మణిపుర్‌కు న్యాయం, గౌరవం, రాజ్యాంగ హక్కులు, శాశ్వత శాంతి లభించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర భద్రత, స్థిరత్వాన్ని బీజేపీ తన రాజకీయ ప్రయోజనాల కోసం పణంగా పెట్టకూడదని హెచ్చరించారు. అలాగే మహిళా రిజర్వేషన్ల విషయంలో ప్రధాని మోదీ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఖర్గే ఆరోపించారు. డీలిమిటేషన్? గురించి వేచి చూడకుండా ప్రస్తుతం సభలో ఉన్నవారితోనే 33శాతం రిజర్వేషన్లు అములు చేయొచ్చని ఆయన స్పష్టం చేశారు.

**పీఎం-దక్ష్ పథకంపైనా కాంగ్రెస్ విమర్శలు**

ఇదిలా ఉండగా, అర్హులైన వర్గాలకు నైపుణ్య శిక్షణ ఇచ్చే పీఎం-దక్ష్ పథకం అమలులో లోపాలున్నాయని ఆరోపిస్తూ కాంగ్రెస్ బుధవారం కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించింది. ఈ పథకం అమలులో తీవ్రమైన లోపాలు ఉన్నాయని పేర్కొంటూ వచ్చిన ఓ మీడియా నివేదికకు సంబంధించిన స్క్రీన్‌షాట్‌ను కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ 'ఎక్స్'లో పంచుకున్నారు. షెడ్యూల్డ్ కులాలు, ఇతర వెనుకబడిన తరగతులు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు, డీనోటిఫైడ్, సంచార, అర్ధ సంచార జాతులు, పారిశుధ్య కార్మికులకు నైపుణ్య శిక్షణ అందించి ఉపాధికి అర్హులుగా చేయడమే పీఎం-దక్ష్ పథకం లక్ష్యం. అయితే గత రెండేళ్లుగా ఈ పథకం అమలు కాలేదని, గత సంవత్సరాల్లో కేటాయించిన బడ్జెట్ కూడా పూర్తిగా ఖర్చు చేయలేదని జైరామ్ రమేశ్ ఆరోపించారు.

అణగారిన వర్గాలకు నైపుణ్యాలు, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన పథకాన్ని ప్రభుత్వం కాగితాలకే పరిమితం చేసిందని విమర్శించారు.

## 'రప్పా రప్పా' అంటూ

(మొదటి పేజీ తరువాయి)

సంస్మరణ దినం' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అంతకుముందు, విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమర పోలీసులకు ఆయన ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "ఖాకీ అంటే బాధ్యత, పోలీసు అంటే భరోసా. ప్రమాదం జరిగినా, నేరం జరిగినా ప్రజలకు మొదటగా గుర్తొచ్చేది పోలీసులే. ప్రజలు పండుగలు ప్రశాంతంగా జరుపుకోవడానికి పోలీసులు తమ కుటుంబ సంతోషాలను త్యాగం చేస్తున్నారు" అని అన్నారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా దసరా ఉత్సవాలు, విజయవాడ ఉత్సవ్, వీఐపీల పర్యటనలు ప్రశాంతంగా ముగియడం వెనుక పోలీసుల నిరంతర శ్రమ అభినందనీయమని కొనియాడారు. 1959లో లడఖ్‌లో చైనా సైనికులతో పోరాడుతూ పది మంది పోలీసులు ప్రాణాలర్పించారని, వారి త్యాగాలకు గుర్తుగా ఏటా ఈ దినాన్ని జరుపుకుంటున్నామని గుర్తుచేశారు.శాంతిభద్రతలతోనే అభివృద్ధి, పెట్టుబడులురాష్ట్రంలో శాంతిభద్రతలు, అభివృద్ధి, ప్రజల సంతోషం ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయని చంద్రబాబు విశ్లేషించారు. "భద్రత, భరోసా ఉన్న చోటకే పరిశ్రమలు, పెట్టుబడులు వస్తాయి. తద్వారానే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. అందుకే తాను అధికారంలో ఉన్న ప్రతిసారీ శాంతిభద్రతలకే అత్యంత ప్రాధాన్యత ఇస్తాను" అని పునరుద్ఘాటించారు. గతంలో ఫ్యాక్షన్‌ను నియంత్రించడం, నక్సలిజాన్ని ఎదుర్కోవడం, మత ఘర్షణలను అరికట్టడంలో ఏపీ పోలీసులు చూపిన ధైర్యసాహసాలు అసాధారణమైనవని ప్రశంసించారు. ఇటీవల దేశ భద్రతకు సంబంధించిన కుట్రలను ఛేదించిన కౌంటర్ ఇంటెలిజెన్స్ విభాగాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఆధునిక నేరాలకు టెక్నాలజీతో చెక్

మారుతున్న కాలానికి అనుగుణంగా నేరాల స్వరూపం కూడా మారుతోందని, పోలీసు శాఖ దర్యాప్తు పద్ధతుల్లో ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలని సీఎం సూచించారు. "ఒకే ఒక్క ఫోన్ కాల్, ఒక లింక్‌తో కష్టపడి సంపాదించుకున్న సొమ్మును సైబర్ నేరగాళ్లు కొల్లగొడుతున్నారు. చదువుకున్నవారు సైతం మోసపోతున్నారు. ఇలాంటి నేరాలు జరగకుండా నివారించడమే ఉత్తమ పోలీసింగ్" అని పేర్కొన్నారు.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), డేటా అనలిటిక్స్, డ్రోన్ టెక్నాలజీ వంటి వాటిని పూర్తిస్థాయిలో వినియోగించి దర్యాప్తు సామర్థ్యాన్ని పెంచుకోవాలని కోరారు. గంజాయి, మాదకద్రవ్యాల నియంత్రణలో 'ఈగల్' బృందం చేస్తున్న కృషిని అభినందించారు. మహిళలపై నేరాలకు పాల్పడాలంటేనే భయపడే వాతావరణం కల్పించాలని ఆదేశించారు.

### అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటాం

పోలీసు అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని చంద్రబాబు భరోసా ఇచ్చారు. పోలీసుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. తీవ్రమైన ఒత్తిడితో పనిచేసే పోలీసులు యోగా, ధ్యానం ద్వారా మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని సూచించారు. అమరుల త్యాగాలకు అసలైన నివాళి అర్పించాలంటే ప్రజలకు నిరంతర భద్రత కల్పించడమే మార్గమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హోంమంత్రి వంగలపూడి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు అమర జవాన్ స్మృతిచిహ్నం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. అనంతరం 'షహీద్ పుస్తక్ టోలీ', 'అమరులు వారు' పుస్తకాలను ఆవిష్కరించారు. పోలీసు శాఖ ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించి, ఫోరెన్సిక్, విపత్తు నిర్వహణ, ఆక్టోపస్ విభాగాల ఆధునిక ఆయుధాల గురించి అడిగి తెలుసుకున్నారు.

## 2029 డిసెంబర్ 31

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. దిల్లీలో బుధవారం నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు."కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఒక నిర్ణయం తీసుకుంది. 2026 సంవత్సరంలో మిగిలిన భాగం, 2027, 2028, 2029 ఈ మూడున్నరేళ్లలో డ్రగ్స్ వ్యతిరేకంగా ఒక ఉమ్మడి పోరాటం చేసి, 2029 డిసెంబర్ 31 నాటికి దేశానికి డ్రగ్స్ సమస్య నుంచి విముక్తి కలిగిస్తాం. ఇది మనకు అత్యంత ముఖ్యమైన లక్ష్యం. మూడు హాట్‌స్పాట్‌లను ఎదుర్కోవడం కంటే కూడా ఇది ఎంతో ముఖ్యమైంది. ఎందుకంటే డ్రగ్స్ సమస్య మన భావి తరాలను డొల్లగా మారుస్తుంది. ఆర్థిక వ్యవస్థపై అనవసరమైన భారాన్ని మోపుతుంది. దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే సంస్థలకు ఆర్థిక సహాయం అందించడం కూడా ఈ డ్రగ్స్ దందా నుంచే జరుగుతుంది."

– అమిత్? షా, కేంద్ర హోం మంత్రి

**డ్రగ్స్‌తో భావితరాలకు ముప్పు**

మాదకద్రవ్యాల సమస్య కేవలం వ్యక్తులకు సంబంధించినది మాత్రమే కాదని, అది దేశ భవిష్యత్తుపైనా ప్రభావం చూపుతుందని అమిత్ షా అన్నారు. అందువల్ల మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టడం జాతీయ భద్రతకు కూడా కీలకమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా 'డ్రగ్స్‌పై పోరాటం' అనే థీమ్‌తో చేపట్టిన భారీ మోటార్ సైకిల్ ర్యాలీని అమిత్ షా జెండా ఊపి ప్రారంభించారు. తొమ్మిది రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన సుమారు 90 మంది పోలీసులతో కూడిన రైడర్లు ఇందులో పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహనను పెంచడమే ఈ కార్యక్రమం ఉద్దేశం. ఈ ర్యాలీలో పాల్గొనే రైడర్లు అక్టోబర్ 31న గుజరాత్‌లోని ఏక్తా నగర్‌లో నిర్వహించే ఏక్తా పరేడ్‌లో పాల్గొంటారని అధికారిక ప్రకటన తెలిపింది. జమ్మూకశ్మీర్, లద్దాఖ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఉత్తర్‌ప్రదేశ్, పంజాబ్, హరియాణా, చండీగఢ్, దిల్లీ ప్రాంతాలతో పాటు పలు కేంద్ర సాయుధ పోలీసు బలగాలు, ఇతర కేంద్ర పోలీసు సంస్థల సిబ్బంది ఈ కార్యక్రమంలో భాగమయ్యారు.

**నక్సలిజం నిర్మూలనలో పోలీసుల పాత్ర కీలకం**

అలాగే దేశంలో దశాబ్దాలుగా కొనసాగిన నక్సలిజాన్ని 2026 మార్చి 31 నాటికి నిర్మూలించామని అమిత్ షా పేర్కొన్నారు. ఈ పోరాటంలో ఛత్తీస్‌గఢ్ పోలీసులు, కేంద్ర సాయుధ పోలీసు బలగాలు, కేంద్ర రిజర్వ్ పోలీసు దళం (సీఆర్‌పీఎఫ్), దాని కోబ్రా బెటాలియన్ కీలక పాత్ర పోషించాయని ప్రశంసించారు. భద్రతా బలగాల త్యాగాలు, అంకితభావం వల్లే ఈ లక్ష్యాన్ని సాధించగలిగామని అన్నారు. 1981 నుంచి 2026 మార్చి మధ్య నక్సలిజానికి సంబంధించిన హింసాకాండలో 3,600 మందికి పైగా భద్రతా సిబ్బంది, సుమారు 13,700 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారని అమిత్ షా తెలిపారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన సిబ్బందికి నివాళులర్పించారు. వారి కుటుంబాలకు దేశం ఎప్పటికీ రుణపడి ఉంటుందని పేర్కొన్నారు. ఐదు దశాబ్దాలుగా కొనసాగిన నక్సలిజం సమస్యను అధిగమించి దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగడానికి భద్రతా సిబ్బంది చేసిన త్యాగాలు పునాది వేశాయని అమిత్ షా అన్నారు. అమరుల కుటుంబాల త్యాగాలను యావత్ దేశం గుర్తిస్తుందని, వారికి ప్రగాఢ కృతజ్ఞతలు తెలుపుతోందని పేర్కొన్నారు.

**అమర పోలీసులకు ప్రధాని మోదీ నివాళులు**

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసులకు ఎక్స్ మాధ్యమంలో ప్రధాని నరేంద్ర మోదీ నివాళులర్పించారు. శాంతి భద్రతలను కాపాడటం, నేరాలను అరికట్టడం, అత్యవసర పరిస్థితుల్లో స్పందించడం వంటి విషయాల్లో పోలీసుల కృషి వెలకట్టలేనిదని ప్రధాని కొనియాడారు. సవాళ్లతో కూడిన పరిస్థితుల్లో అత్యంత నిబద్ధతతో పనిచేస్తున్న పోలీసులకు కృతజ్ఞతలు చెప్పేందుకు పోలీసుల సంస్మరణ దినోత్సవం ఒక మంచి సందర్భం అని పేర్కొన్నారు. ప్రతి ఏడాది అక్టోబర్ 21న జాతీయ పోలీసు సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తారు. 1959 అక్టోబర్ 21న లద్దాఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో భారీగా ఆయుధాలు ధరించిన చైనా సైనికులు జరిపిన దాడిలో 10 మంది పోలీసు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ ఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

## పోలీస్ శాఖలో 7,437 పోస్టుల భర్తీకి

(మొదటి పేజీ తరువాయి)

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం భావోద్వేగంతో కూడిన రోజని పేర్కొన్నారు. సమాజం కోసం ప్రాణాలను త్యాగం చేసిన పోలీసుల సేవలను మరువలేమన్నారు. అమరుల కుటుంబాల్లో ఏర్పడిన లోటును ఎవరూ భర్తీ చేయలేరని అయితే వారి కుటుంబాలు ఒంటరివి కావని, తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ శాఖ, సమాజం అండగా ఉంటాయని భరోసా ఇచ్చారు.పోలీసుల సంక్షేమానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని సీఎం వెల్లడించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల కుటుంబాలకు అందించే పరిహారాన్ని భారీగా పెంచినట్లు తెలిపారు. కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్లు, ఏఎస్ఐలకు కోటి రూపాయలు, ఎస్ఐలు, ఇన్‌స్పెక్టర్లకు కోటి 25 లక్షలు, డీఎస్పీ, అదనపు ఎస్పీ స్థాయి అధికారులకు కోటి 50 లక్షల రూపాయలు, ఎస్పీ, ఐపీఎస్ అధికారులకు రెండు కోట్ల రూపాయల పరిహారం అందించేలా నిర్ణయం తీసుకున్నామని వివరించారు. ఇది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం ఇచ్చే గౌరవమని సీఎం స్పష్టం చేశారు. హోంగార్డుల కుటుంబాలకు ప్రస్తుతం అందిస్తున్న ఐదు లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియాను పది లక్షలకు పెంచాలని డీజీపీని ఆదేశిస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్ర అభివృద్ధికి శాంతిభద్రతల పరిరక్షణ అత్యంత ముఖ్యమని సీఎం పేర్కొన్నారు.పోలీస్ శాఖను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మరో ఐదు వేల ఉద్యోగాల భర్తీకి చర్యలు చేపట్టామని, 2028 నాటికి పోలీస్ శాఖలో అన్ని ఖాళీలను భర్తీ చేస్తామని ప్రకటించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 112 మంది డీఎస్పీలను నియమించామని వెల్లడించారు. ట్రాన్స్‌జెండర్లను ట్రాఫిక్ అసిస్టెంట్లుగా నియమించడం ద్వారా వారి ఆత్మగౌరవాన్ని పెంపొందించే ప్రయత్నం చేశామన్నారు. హోంగార్డు నుంచి డీజీపీ స్థాయి వరకు



పోలీసు సిబ్బంది పిల్లలకు విద్యావకాశాలు కల్పించేందుకు యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. సైబర్ నేరాలు, డ్రగ్స్, కల్తీ ఆహారంపై ఉక్కుపాదం మోపి మహిళల భద్రతకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు సీఎం స్పష్టం చేశారు. "పోలీస్ శాఖను బలోపేతం చేసేందుకు ఈ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. 4,773 కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చాం. పోలీసుశాఖలో మొత్తం 7,437 పోస్టుల భర్తీకి అనుమతి ఇచ్చాం. మిగతా ఖాళీలను కూడా విడతల వారీగా భర్తీ చేస్తాం. 2028 నాటికి పోలీసుశాఖలో అన్ని ఖాళీలను భర్తీ చేస్తాం. పోలీసుశాఖలో ఎక్స్‌గ్రేషియాను హోదా ఆధారంగా రూ.కోటికి పైగా పెంచాం" –రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి

**డ్రగ్స్ నియంత్రణలో ఈగల్ సేవలు భేష్**

యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. డ్రగ్స్ నియంత్రణలో ఈగల్ ఫోర్స్ పనితీరును, డీజీపీని అభినందించారు. కల్తీ ఆహారాన్ని అరికట్టేందుకు టీజీ సేఫ్ వ్యవస్థను తీసుకొచ్చామని వెల్లడించారు. మహిళల భద్రతకు షీ టీమ్స్ సేవలను కొనసాగిస్తూ మరిన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మహిళలు, చిన్నారులకు సంబంధించిన కేసుల్లో పోలీసులు మరింత సున్నితంగా వ్యవహరించాలని, బాధితులకు న్యాయం అందించడంలో జాప్యం జరగకూడదని సీఎం సూచించారు. మహిళల భద్రత కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు.

# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా

**పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయం.**





చర్చ:- అశ్వారావుపేటప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలు అభినందనీయమని అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని ఆదిత్య హాస్పిటల్‌లో లయన్ వైరా కంటి ఆసుపత్రి సౌజన్యంతో, లయన్స్ క్లబ్ అశ్వారావుపేట ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా శిబిరానికి కంటి పరీక్షలు, వైద్య సేవలు పొందేందుకు వచ్చిన ప్రజలను మెచ్చా నాగేశ్వరరావు ఆప్యాయంగా పలకరించారు. వారి ఆరోగ్య పరిస్థితులు, శిబిరంలో అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్య శిబిరానికి వచ్చిన వారికి పండ్లు పంపిణీ చేశారు. ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తూ అవసరమైన వారికి వైద్య సలహాలు, చికిత్స అందిస్తున్న వైద్య బృందంతో ఆయన మాట్లాడి శిబిరం నిర్వహణ వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఉచితంగా కంటి వైద్య సేవలు అందించడం గొప్ప సేవా కార్యక్రమమని అన్నారు. కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రజారోగ్య పరిరక్షణ కోసం స్వచ్ఛంద సంస్థలు, సేవా సంఘాలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలోని నిరుపేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్న లయన్స్ క్లబ్ అశ్వారావుపేట సభ్యులను, లయన్ వైరా కంటి ఆసుపత్రి వైద్యులు, సిబ్బందిని ఆయన అభినందించారు. భవిష్యత్తులోనూ ప్రజలకు ఉపయోగపడే మరిన్ని వైద్య, సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి, యుఎస్ ప్రకాశ్‌రావు, సంకా ప్రసాద్, లింగంకుంట కృష్ణ, కలపాల బాబురావు, వేముల ప్రసాద్, అబ్దుల్ రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# పేగుబంధం లేకున్నా.. పేరు బంధంతో అంతిమ వీడ్కోలు!

**అనాథ మృతదేహానికి అన్నీ తానై అంత్యక్రియలు నిర్వహించిన రిటైర్డ్ ఏఎస్ఐ రాజేశుని శ్రీనివాస్**



చర్చ, జగిత్యాల: ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం ఒక సేవ.. అనాథగా మరణించిన వ్యక్తికి ఆత్మీయుడిలా మారి అంతిమ సంస్కారాలు నిర్వహించడం మరో మానవీయ సేవ. రక్తసంబంధం లేకపోయినా, కనీస పరిచయం కూడా లేని ఓ వ్యక్తికి చివరి మజిలీలో ఆత్మీయతను పంచుతూ రిటైర్డ్ ఏఎస్ఐ రాజేశుని శ్రీనివాస్ మానవత్వాన్ని చాటుకున్నారు. అనాథగా ఈ లోకాన్ని విడిచిన వ్యక్తికి అన్నీ తానై హిందూ సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించి పలువురి ప్రశంసలు అందుకున్నారు. తొమ్మిది నెలల క్రితం శ్రీనివాస్ అనే వ్యక్తి మతిస్థిమితం సరిగా లేక రోడ్లపై తిరుగుతుండగా ఇద్దరు వ్యక్తులు గమనించారు. అతడికి ఆశ్రయం కల్పించాలనే ఉద్దేశంతో జగిత్యాలలోని రాజేశునిగుట్ట వద్ద రాజేశుని శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహిస్తున్న శివ గాయత్రి అనాథ వృద్ధాశ్రమంలో చేర్పించారు. అప్పటి నుంచి ఆశ్రమంలో ఉంటున్న అతడు కొంతకాలంగా కుదుటపడుతున్నట్లుగా కనిపించాడు. అయితే బుధవారం ఉదయం తన ఆరోగ్యం బాగోలేదని, చలిగా ఉందని చెప్పిన అతడు టీ తాగి, బెడ్‌షీట్ కప్పుకొని విశ్రాంతి తీసుకుంటానని పడుకున్నాడు. ఆశ్రమ మేనేజర్ మోటూరి నాగలింగం అనుమానంతో ఆర్ఎంపీ వైద్యుడిని తీసుకువచ్చి చూపించగా, అప్పటికే అతడు మృతి చెందినట్లు వైద్యుడు నిర్ధారించినట్లు తెలిసింది.

చివరి ప్రయాణంలోనూ ఒంటరిగా వదలని మానవత్వం

ఈ విషయాన్ని ఆశ్రమ నిర్వాహకులకు తెలియజేయడంతో వారు వెంటనే స్పందించారు. వైకుంఠ రథాన్ని ఏర్పాటు చేసి, జగిత్యాలలోని చింతకుంట స్మశానవాటికకు మృతదేహాన్ని తరలించారు. అక్కడ రిటైర్డ్ ఏఎస్ఐ రాజేశుని శ్రీనివాస్ స్వయంగా ముందుండి హిందూ సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించారు.

బతికున్నప్పుడు ఆశ్రయం కల్పించడమే కాకుండా, మరణించిన తర్వాత కూడా ఆ వ్యక్తికి గౌరవప్రదమైన వీడ్కోలు అందించడం అక్కడున్న వారిని కదిలించింది.

పేగుబంధం లేకపోయినా, పేరు బంధాన్ని ఆత్మీయతగా మార్చుకున్న రాజేశుని శ్రీనివాస్ సేవాభావం మానవత్వానికి నిదర్శనంగా నిలిచింది.

ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమం ప్రధాన కార్యదర్శి రంగు రాజయ్య, కోశాధికారి కప్పల చంద్రమౌళి, ఆశ్రమ నిర్వాహకులు, మేనేజర్ మోటూరి నాగలింగంతో పాటు ఆశ్రమంలోని వృద్ధులు పాల్గొన్నారు. రాజేశుని శ్రీనివాస్ సేవలను వారు కొనియాడారు.

సేవ చేయాలనే మనసుంటే.. ప్రతి సందర్భమూ ఓ అవకాశమే!

ఈ సందర్భంగా రాజేశుని శ్రీనివాస్ మాట్లాడుతూ, అనాథలుగా ఉన్న వృద్ధులు ఎవరైనా ఉంటే తమ ఆశ్రమంలో చేర్చుకొని ఆశ్రయం కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

అలాగే జన్మదినాలు, వివాహ వార్షికోత్సవాలు, తమ పెద్దల జయంతి, వర్ధంతి వంటి సందర్భాలను ఆశ్రమంలోని వృద్ధుల మధ్య జరుపుకోవాలని సూచించారు. వారికి భోజన సదుపాయం కల్పించి, వారితో ఆనందాన్ని పంచుకోవడం ద్వారా తమ పెద్దల సమక్షంలో వేడుకలు జరుపుకున్న అనుభూతిని పొందవచ్చని పేర్కొన్నారు. మనిషి బతికున్నప్పుడు తోడుగా నిలవడం సేవ.. మరణించిన తర్వాత గౌరవంగా వీడ్కోలు పలకడం మానవత్వం. ఈ రెండింటినీ ఆచరణలో చూపించిన రాజేశుని శ్రీనివాస్ సేవ సమాజానికి స్ఫూర్తిదాయకం.

# మహిషాసురుడి చేతిలో కాక్రోచ్ ..

**జగిత్యాల జమ్మిగద్దెపై వ్యంగ్యాస్త్రం!**



చర్చ, జగిత్యాల: మహిషాసుర దహనం.. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక. కానీ జగిత్యాల జిల్లా కేంద్రంలోని చారిత్రాత్మక జమ్మిగద్దె వద్ద జరిగిన మహిషాసుర దహన కార్యక్రమంలో ఓ వినూత్న ప్రదర్శన అందరి దృష్టిని ఆకర్షించింది. మహిషాసురుడి చేతిలో బొద్దింకను ఉంచి ప్రదర్శించిన కనకదుర్గ సేవా సమితి, "బొద్దింకల వంటి వ్యక్తులను నమ్మకండి" అంటూ వ్యంగ్య సందేశాన్ని వినిపించింది. విజయదశమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఈ ప్రదర్శన పండుగ సందడిలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సాధారణంగా రావణాసుర, మహిషాసుర దహనాలతో చెడుపై మంచి విజయాన్ని చాటిచెప్పే వేడుకల్లో.. ఈసారి బొద్దింకను ప్రతీకగా ఉపయోగించడం చర్చనీయాంశమైంది. దేశవ్యాప్తంగా 'కాక్రోజ్ జనతా పార్టీ' పేరుతో జరుగుతున్న నిరసన కార్యక్రమాల నేపథ్యంలో ఈ ప్రదర్శనకు మరింత ప్రాధాన్యత ఏర్పడింది. బొద్దింకను చేతిలో ఉంచిన మహిషాసురుడి రూపం ద్వారా సమితి ఎవరిని ఉద్దేశించి ఈ సందేశాన్ని ఇచ్చిందన్న ఆసక్తి స్థానికంగా వ్యక్తమైంది. పండుగ వేడుకలకే పరిమితం కాకుండా, ప్రతీకాత్మక ప్రదర్శనతో సమాజానికి ఓ సందేశాన్ని అందించే ప్రయత్నం చేయడం విశేషం. జమ్మిగద్దె వద్ద జరిగిన ఈ వినూత్న ప్రదర్శన విజయదశమి వేడుకల్లో ప్రత్యేక చర్చకు తెరలేపింది.

# పచ్చదనం--పరిశుభ్రతతోనే పట్టణాభివృద్ధి

**అశ్వారావుపేటను సుందర పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి.**
**ప్రధాన రహదారి వెంట హరితవనాలను పరిశీలించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ.**



చర్చ :- అశ్వారావుపేటపచ్చదనం, పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నట్లు అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తెలిపారు. పచ్చని వాతావరణం, పరిశుభ్రమైన పరిసరాలు ప్రజల ఆరోగ్యానికి ఎంతో అవసరమని, పట్టణ సుందరీకరణకు హరితవనాలు దోహదపడతాయని పేర్కొన్నారు. బుధవారం అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన కూడలి, ప్రధాన రహదారి వెంట ఏర్పాటు చేసిన హరితవనాలను ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పరిశీలించారు. హరితవనాల్లో మొక్కల సంరక్షణ, పారిశుధ్య నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను ఆయన పరిశీలించి సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఏర్పాటు చేసిన మొక్కలను నిరంతరం సంరక్షిస్తూ వాటి పెరుగుదలకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అశ్వారావుపేట పట్టణాన్ని మరింత సుందరంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి ఎల్లప్పుడూ కొనసాగుతుందని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాలను చేపట్టాలని పార్టీ కార్యకర్తలు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులకు పిలుపునిచ్చారు. పచ్చదనం పెంపుతో పట్టణంలో ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడటంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని అన్నారు. పట్టణాభివృద్ధిలో రహదారుల అభివృద్ధి కీలకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రహదారులను కూడా దశలవారీగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. రహదారుల అభివృద్ధి, పారిశుధ్యం, పచ్చదనం, మౌలిక వసతుల కల్పనకు సమ ప్రాధాన్యతనిస్తూ అశ్వారావుపేటను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ప్రజలు కూడా పట్టణ పరిశుభ్రతను కాపాడటంలో భాగస్వాములు కావాలని, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా మున్సిపాలిటీ సిబ్బందికి సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. హరితవనాల సంరక్షణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని సూచించారు.

కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కంది పంట ధ్వంసం.. అటవీశాఖపై రైతుల ఆగ్రహం!

**ఉసర్పంచ్ నాలుగు ఎకరాల పంటను నాశనం చేశారని ఆరోపణ.**
**బేస్ క్యాంపు వద్ద గ్రామస్తుల ధర్నా.**





చర్చ :- అశ్వారావుపేట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం రామన్నగూడెం గ్రామంలో కంది పంట ధ్వంసం ఘటన ఉద్రిక్తతకు దారితీసింది. గ్రామ సర్పంచ్ మడకం నాగేశ్వరరావుకు చెందిన పట్టా భూమిలో సాగు చేసిన సుమారు నాలుగు ఎకరాల కంది పంటను అటవీశాఖ సిబ్బంది ధ్వంసం చేశారని ఆరోపిస్తూ గ్రామస్తులు ఆందోళనకు దిగారు. పంటను ధ్వంసం చేయడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ అటవీశాఖ అధికారుల తీరును నిరసించారు.

రామన్నగూడెం టేక్ ప్లాంటేషన్ సమీపంలోని అటవీశాఖ బేస్ క్యాంపు వద్దకు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తమ సమస్యను అధికారులు వెంటనే పరిష్కరించాలని, పంట నష్టంపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. సాగు చేసిన కంది పంట చేతికొచ్చే దశలో ఉండగా ధ్వంసం చేయడంతో రైతుకు భారీగా నష్టం వాటిల్లిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

పట్టా భూమిపై స్పష్టత ఇవ్వాలి

తమకు పట్టా హక్కులు ఉన్న భూముల్లో సాగు చేసుకుంటున్న రైతులకు ఇబ్బందులు కలిగించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

సర్పంచ్‌కు చెందిన భూమి పట్టా వివరాలు, రెవెన్యూ రికార్డులు, అటవీశాఖ పరిధికి సంబంధించిన అంశాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవాలను నిర్ధారించాలని డిమాండ్ చేశారు.

నష్టాన్ని అంచనా వేయాలి

కంది పంట ధ్వంసం కారణంగా రైతుకు జరిగిన నష్టాన్ని అధికారులు తక్షణమే అంచనా వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి, పంట ధ్వంసానికి కారణమైన పరిస్థితులను వెలుగులోకి తీసుకురావడం తో పాటు బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే రైతుకు న్యాయం జరిగేలా నష్టపరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అటవీశాఖ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనపై అధికారులు స్పందించే తీరుపైనే తదుపరి పరిణామాలు ఆధారపడి ఉన్నాయని గ్రామస్తులు పేర్కొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

**పట్టభద్ర ఓటర్లను కలుస్తూ విస్తృత ప్రచారం చేపట్టాలి.**
**అశ్వారావుపేటలో నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే జారె, ఎంపీ రఘురామిరెడ్డి పిలుపు.**







చర్చ :- అశ్వారావుపేటఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి పిలుపునిచ్చారు. పట్టభద్ర ఓటర్లను నేరుగా కలుసుకుని కాంగ్రెస్ పార్టీ విధానాలు, అభ్యర్థి లక్ష్యాలను వివరించి మద్దతు కూడగట్టాలని సూచించారు. బుధవారం అశ్వారావుపేట పట్టణంలోని శ్రీశ్రీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి ఎమ్మెల్సీ ఎన్నికల సమీక్ష సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశానికి ఉమ్మడి నల్లగొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రామ్‌రెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న హాజరయ్యారు.

ప్రతి ఓటరును కలవాలి: ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలను పార్టీ శ్రేణులు ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని పనిచేయాలని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాల్లో పార్టీ నాయకులు సమన్వయంతో ముందుకు సాగుతూ పట్టభద్ర ఓటర్లను కలవాలని సూచించారు. పట్టభద్రుల సమస్యలు, వారి ఆకాంక్షలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న చర్యలను వివరించాలని తెలిపారు.

గ్రామ శాఖ అధ్యక్షులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మండల స్థాయి నాయకులు, పార్టీ అనుబంధ విభాగాల ప్రతినిధులు తమ పరిధిలో ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించాలని కోరారు. ప్రతి నాయకుడు, కార్యకర్తకు ఎన్నికల సమయంలో బాధ్యత ఉందని, క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులంతా ఐక్యంగా పనిచేస్తే కాంగ్రెస్ అభ్యర్థి విజయాన్ని సాధించడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

సమన్వయంతో ముందుకు సాగాలి: ఎంపీ రఘురామిరెడ్డి

ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. పట్టభద్ర ఓటర్లతో నిరంతరం సంప్రదింపులు కొనసాగిస్తూ ఎన్నికల ప్రచారాన్ని ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, గ్రామస్థాయి నాయకులు పరస్పర సహకారంతో పనిచేస్తూ పార్టీ సందేశాన్ని పట్టభద్ర ఓటర్లలోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కోరారు. ఎన్నికల్లో సమన్వయం, క్రమశిక్షణ, క్షేత్రస్థాయి ప్రచారం అత్యంత కీలకమని పేర్కొన్నారు. పార్టీకి చెందిన ప్రతి విభాగం తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు.

పట్టభద్రుల సమస్యలకు ప్రాధాన్యం: సర్వోత్తమ్‌రెడ్డి ఎమ్మెల్సీ అభ్యర్థి

రామ్‌రెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి మాట్లాడుతూ పట్టభద్రుల సమస్యలు, వారి ఆకాంక్షలకు ప్రాధాన్యతనిస్తూ పనిచేస్తానని తెలిపారు. విద్యావంతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటిని సంబంధిత వేదికలపై ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పట్టభద్ర ఓటర్లను వ్యక్తిగతంగా కలుసుకుని తన లక్ష్యాలు, విధానాలను వివరించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై తన విజయానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. పట్టభద్రుల మద్దతుతో ప్రజాసేవకు మరింత అవకాశం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

అన్ని విభాగాలు కలిసికట్టుగా పనిచేయాలి: తోట దేవి ప్రసన్న

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీ సంస్థాగత వ్యవస్థను సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, సేవాదళ్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సెల్, కిసాన్ సెల్, ఎన్ఎస్‌యూఐ, సోషల్ మీడియా విభాగాల నాయకులు ఎన్నికల ప్రచారంలో చురుగ్గా పాల్గొనాలని కోరారు. పట్టభద్ర ఓటర్లను గుర్తించి వారితో ప్రత్యక్షంగా సంప్రదింపులు జరుపుతూ పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని సూచించారు. ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకమని, పార్టీ శ్రేణుల మధ్య సమన్వయం పెంచుకుని క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహిస్తే కాంగ్రెస్ అభ్యర్థికి మంచి ఫలితం సాధించవచ్చని నాయకులు పేర్కొన్నారు.

భారీగా హాజరైన కాంగ్రెస్ శ్రేణులు

సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, కాంగ్రెస్ సేవాదళ్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు, కిసాన్ సెల్ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు, పార్టీ కార్యకర్తలు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, ఇతర కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీని అవమానించిన వారిపై కేసు నమోదు చేయాలి

**బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర నాయకుడు తంబళ్ల రవి డిమాండ్.**
**కొత్తగూడెం ఘటనపై పోలీసులకు ఫిర్యాదు.**
**బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వినతి.**






చర్చ :- అశ్వరావుపేట.దేశ ప్రధాని నరేంద్ర మోదీని రావణాసురుడితో పోలుస్తూ ఆయన ప్రతిమను దహనం చేసిన కొత్తగూడెం ఘటనపై బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర నాయకుడు తంబళ్ల రవి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రధాని పదవిని అవమానించేలా వ్యవహరించిన వారిపై వెంటనే కేసు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు బీజేపీ నాయకులతో కలిసి తంబళ్ల రవి దమ్మపేట ఎస్సైకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తంబళ్ల రవి మాట్లాడుతూ.. దేశ ప్రధానిని రావణాసురుడితో పోల్చడం, ఆయన ప్రతిమను దహనం చేయడం అత్యంత హేయమైన చర్య అని మండిపడ్డారు. ప్రజాస్వామ్య దేశంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉన్నప్పటికీ, రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్న వ్యక్తులను అవమానించే విధంగా వ్యవహరించడం సరికాదన్నారు. రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ వ్యక్తిగత దూషణలకు, అవమానకర చర్యలకు పాల్పడకుండా ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసనలు తెలియజేయాలని సూచించారుభద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు అజ్మీరా సురేష్ నాయక్‌పై తక్షణమే కేసు నమోదు చేసి, ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలపై విచారణ చేపట్టాలని తంబళ్ల రవి కోరారు. రాజకీయ లబ్ధి కోసం దేశ ప్రధానిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం, నిరసనల పేరుతో అవమానకర చర్యలకు పాల్పడటం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. ప్రధాని పదవికి ఉన్న గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే, పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని తంబళ్ల రవి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తంబళ్ల రవి, దార నాగేశ్వరరావు, ఎస్కే బాజీ, సొరకాయల సీతారాములు, సోయం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

- అమరుల సేవలు ప్రతి పోలీసుకు స్ఫూర్తిదాయకం: ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్
- భూపాలపల్లిలో ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం
- అమరులకు నివాళులర్పించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, కలెక్టర్ రాహుల్ శర్మ
- స్మృతి పరేడ్, రక్తదాన శిబిరం నిర్వహణ







**భూపాలపల్లి, అక్టోబర్ 21**

దేశ భద్రత, ప్రజల రక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అన్నారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ముఖ్య అతిథులుగా హాజరై అమరవీరులకు ఘన నివాళులర్పించారు. ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ నేతృత్వంలో స్మృతి పరేడ్ నిర్వహించారు. దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన 155 మంది పోలీసు అమరవీరుల పేర్లను అదనపు ఎస్పీ నరేష్ కుమార్ చదివి వినిపించారు. అనంతరం అమరులకు గౌరవ వందనం సమర్పించి పుష్పాంజలి ఘటించారు.

**అమరుల త్యాగాలు స్ఫూర్తిదాయకం: ఎస్పీ**

ఈ సందర్భంగా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణతోపాటు శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సేవలందించిన అమరవీరుల త్యాగాలను సమాజం ఎప్పటికీ గుర్తుంచుకోవాలన్నారు. వారి ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది మరింత అంకితభావంతో ప్రజలకు సేవలందించాలని పిలుపునిచ్చారు. అమరవీరుల కుటుంబాల సంక్షేమానికి పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

**శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకం: కలెక్టర్**

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ సమాజంలో శాంతిభద్రతలను కాపాడటంలో పోలీసుల సేవలు ఎంతో కీలకమన్నారు. ప్రజలు ప్రశాంతంగా జీవించేందుకు పోలీసులు చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శమని, వారి స్ఫూర్తితో తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించాలని సూచించారు.

**పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివి: ఎమ్మెల్యే**

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రజల భద్రత కోసం పోలీసులు ప్రాణాలను సైతం పణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ చేస్తున్న సేవలు వెలకట్టలేనివని కొని యాడారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశ యాలను కొనసాగించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

**అమరుల కుటుంబాలకు భరోసా**

సంస్మరణ కార్యక్రమానికి హాజరైన పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులను ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పరామర్శించారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. కుటుంబాలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా పోలీసు శాఖ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

**రక్తదాన శిబిరం ప్రారంభం**

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ప్రారంభించారు. అమరవీరుల సేవా స్ఫూర్తితో సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ పోలీసులు ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నరేష్ కుమార్, డీఎస్పీలు సంపత్ రావు, సూర్యనారాయణ, రెహమాన్, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, డీపీఓ సిబ్బంది, పోలీసు సంఘం అధ్యక్షుడు నరేష్, అమరవీరుల కుటుంబ సభ్యులు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జనగామ బతుకమ్మ కుంటలో దుర్గాదేవి నిమజ్జనం





**జనగామ :** జనగామ పట్టణంలోని బతుకమ్మ కుంటలో దుర్గాదేవి నిమజ్జన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులు భక్తిపారవశ్యంతో దుర్గాదేవి విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. అమ్మవారి నామస్మరణలు, భక్తుల జైజయధ్వానాలతో నిమజ్జన ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. దుర్గాదేవికి వీడ్కోలు పలుకుతూ భక్తులు ఘనంగా నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. నవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా ముగియడంతో భక్తులు అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రార్థించారు.

# ఉర్సులో వైభవంగా దసరా వేడుకలు

**రంగలీల మైదానంలో ఘనంగా రావణవధ**



**వరంగల్ :** విజయదశమి సందర్భంగా వరంగల్‌లోని ఉర్సు రంగలీల మైదానంలో దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉర్సు దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన రావణవధ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొండా సురేఖ, కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద, పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు రావణుడి ప్రతిమకు నిప్పంటించారు. ఈ సందర్భంగా నాయకులు ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి విజయదశమి ప్రతీక అని పేర్కొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, రావణవధను తిలకించేందుకు ప్రజలు భారీగా తరలివచ్చారు. సంప్రదాయబద్ధంగా జరిగిన వేడుకలు నగరవాసులను ఆకట్టుకున్నాయి.

# ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

**200 మందికి కంటి పరీక్షలు 30 మంది ఆపరేషన్లకు ఎంపిక.**
**లయన్స్ క్లబ్ సేవలను అభినందించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ.**





**చర్చ :- అశ్వరావుపేట** అశ్వరావుపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి మండలంలోని ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. స్థానిక టీవీఎస్ షోరూం, ఆదిత్య చిన్నపిల్లల ఆసుపత్రి సహకారంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో సుమారు 200 మంది పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి వైద్యుల సూచన మేరకు ఉచితంగా మందులు అందజేశారు.

కంటి పరీక్షల్లో భాగంగా వైద్యులు పలువురికి కంటి సమస్యలను గుర్తించి చికిత్సకు అవసరమైన సూచనలు చేశారు. ఇందులో సుమారు 30 మందిని కంటి ఆపరేషన్లకు ఎంపిక చేశారు. ఎంపికైన వారిని ఈ నెల 24న వైరా లయన్స్ కంటి ఆసుపత్రికి తరలించి, అక్కడ ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించేందుకు లయన్స్ క్లబ్ సభ్యులు ఏర్పాట్లు చేశారు. కంటి పరీక్షలకు వచ్చిన వారికి భోజన వసతిని కూడా నిర్వాహకులు ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు హాజరై కంటి వైద్య శిబిరాన్ని సందర్శించారు. వైద్య సేవలు అందిస్తున్న వైద్యులు, లయన్స్ క్లబ్ సభ్యులతో మాట్లాడి శిబిరం నిర్వహణ, రోగులకు అందుతున్న సేవలను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ.. ప్రజలకు అవసరమైన వైద్య సేవలను ఉచితంగా అందించేందుకు లయన్స్ క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు కంటి వైద్యం, ఆపరేషన్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు.

లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలకు తనవంతు సహకారం అందిస్తానని చెప్పారు. భవిష్యత్తులో లయన్స్ క్లబ్‌కు అవసరమైన వసతులు కల్పించడంతో పాటు క్లబ్ భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని కేటాయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే హామీపై లయన్స్ క్లబ్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కంటి వైద్య శిబిరాన్ని లయన్స్ క్లబ్ అశ్వరావుపేట అధ్యక్షులు లక్కినేని నరేంద్రబాబు, కార్యదర్శి బలమూరి సూర్యారావు, కోశాధికారి జూపల్లి బ్రహ్మారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. లయన్స్ సభ్యులు యూఎస్ ప్రకాష్‌రావు, సీనియర్ లయన్స్ కోటగిరి మోహన్‌రావు, కొఠారి చలపతిరావు, కంచర్ల రామారావు, చీమకుర్తి వెంకటేశ్వరరావు, చీమకుర్తి చక్రం, సుబ్బారావు, చంటిబాబు, పెన్నాడ శ్రీనివాసరావు, కంచర్ల భాస్కరరావు, సమయమంతుల మహేశ్వరరావు తదితరులు పాల్గొని సేవలు అందించారు. వైరా లయన్స్ కంటి ఆసుపత్రికి చెందిన కంటి వైద్యులు డాక్టర్ కాపా మురళీకృష్ణ, డాక్టర్ రవిచంద్రతో పాటు వైద్య బృందం, సిబ్బంది కంటి పరీక్షలు నిర్వహించారు. రోగులకు అవసరమైన వైద్య సూచనలు అందించారు. ఉచిత కంటి పరీక్షలు, మందులు, ఆపరేషన్లకు ఎంపిక చేయడం వంటి సేవలు అందించడంతో ప్రజలు లయన్స్ క్లబ్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజలకు వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

# పోలీసు అమరవీరులకు ఘన నివాళి

**జాన్ విల్సన్ సేవలు చిరస్మరణీయం**

**చర్చ:- హుస్నాబాద్:** పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో స్వర్గీయ సీఐ యాదగిరి, ఎస్సై జాన్ విల్సన్ చిత్రపటాలకు పోలీసు సిబ్బంది, మున్సిపల్ పాలకవర్గ సభ్యులు, పట్టణ ప్రముఖులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్వర్గీయ ఎస్సై జాన్ విల్సన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్‌పర్సన్ దండి లక్ష్మి మాట్లాడుతూ.. హుస్నాబాద్ ప్రాంతంలో ఎస్సైగా పనిచేసిన జాన్ విల్సన్ సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన



ఆశయాలను కొనసాగించాలని, పోలీసుల సూచనలు పాటిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. ఎస్సై పి.లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. విధి నిర్వహణలో పోలీసులు ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ ప్రజల రక్షణకు కృషి చేస్తున్నారని తెలిపారు. జాన్ విల్సన్‌కు హుస్నాబాద్ ప్రాంతంలో ఉన్న అభిమానానికి ఆయన పేరిట కొనసాగుతున్న చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలు, ఆటో స్టాండ్ కు వారి పేరును, ఇళ్లలో, దుకాణాల్లో ఏర్పాటు చేసిన చిత్రాలే నిదర్శనమన్నారు. పోలీసు అమరవీరుల త్యాగాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని పలువురు నాయకులు పేర్కొన్నారు. ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణతోపాటు శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు అందిస్తున్న సేవలను పలువురు నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఛైర్మన్ బోయిని ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి దామెర పద్మారావు, కౌన్సిలర్లు గాదెపాక రవీందర్, వైద్యం కిరణ్ ప్రసాద్, బొలిశెట్టి రాజు, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, మాజీ జెడ్పిటిసి బీలు నాయక్, నాయకులు అయిలేని మల్లికార్జున్‌రెడ్డి, బొజ్జ హరీష్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రాంలీలా రావణ దహనంలో పాల్గొన్న మంత్రి పొన్నం



**చర్చ:- హుస్నాబాద్:** రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు విజయదశమి పండుగను అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి, హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ అన్నారు. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు వద్ద నిర్వహించిన రాంలీలా కార్యక్రమంలో పాల్గొని రావణ దహనం కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. విజయదశమి చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని, ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, విజయాలు తీసుకురావాలని మంత్రి ఆకాంక్షించారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, వారి ఆశీస్సులు, సహకారంతో హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను పరిష్కరిస్తూ, ఈ ప్రాంత ప్రజలకు మరింత గౌరవం తీసుకువచ్చే విధంగా పనిచేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో విద్యారంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. శాతవాహన యూనివర్సిటీల ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థలు, తెలంగాణ పబ్లిక్ స్కూల్, ప్రభుత్వ పాఠశాలల ద్వారా విద్యావకాశాలను విస్తరించి, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించి, భవిష్యత్తులో వివిధ రంగాల్లో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి హుస్నాబాద్ ప్రాంతంలో వైద్య మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి తెలిపారు. 250 పడకల ఆసుపత్రి, పీజీ వైద్య కళాశాల వంటి సదుపాయాల అభివృద్ధితో ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.

నియోజకవర్గంలోని రహదారులు, ఇతర మౌలిక వసతులను అభివృద్ధి చేస్తూ ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. హుస్నాబాద్ ప్రజలకు ప్రత్యేక గుర్తింపుగా నిలుస్తున్న ఎల్లమ్మ చెరువును మరింత సుందరీకరించి, అర్బన్ ఫారెస్ట్ పార్క్ అవసరమైన అభివృద్ధి పనులు పూర్తి చేసి, ఆకర్షణీయమైన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. వ్యవసాయం, పారిశ్రామిక రంగాలతో పాటు ఇతర అభివృద్ధి కార్యక్రమాల ద్వారా హుస్నాబాద్ నియోజకవర్గానికి మరిన్ని అవకాశాలు తీసుకురావడమే లక్ష్యమని స్పష్టం చేశారు. విజయదశమి స్ఫూర్తితో ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, యువజన సంఘాలు, ప్రజలందరూ సమష్టిగా ముందుకు వచ్చి నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రజల ఆశీస్సులు, సహకారంతో హుస్నాబాద్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి, వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, నిర్వాహకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఇండియా కూటమి తప్పుడు ప్రచారాన్ని తిప్పికొడతాం

**హైదరాబాద్ :** ఇండియా కూటమి తప్పుడు ప్రచారం చేస్తోందన్న బీజేపీ ఎంపీ లక్ష్మణ్ న్యాయవ్యవస్థ, రాజ్యాంగ సంస్థల విశ్వసనీయతను దెబ్బతీస్తున్నారని ఆరోపణ అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు దేశవ్యాప్తంగా కార్యక్రమాలు అక్టోబర్ 23 నుంచి నవంబర్ 5 వరకు సభలు, సమావేశాలురాహుల్ గాంధీ అధికార దాహం తో రాజకీయాలు చేస్తున్నారని విమర్శ కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి కలిసి దేశవ్యాప్తంగా తప్పుడు ప్రచారం చేస్తూ, నిరసనల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్ ఆరోపించారు. న్యాయస్థానాలు, రాజ్యాంగబద్ధ సంస్థల విశ్వసనీయతను దెబ్బతీసేలా వారి చర్యలు ఉన్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. బుధవారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ, రాహుల్ గాంధీ దేశ ప్రయోజనాల కంటే అధికారానికే ప్రాధాన్యత ఇస్తున్నారని మండిపడ్డారు. నిరసనల ముసుగులో చట్టాలను ఉల్లంఘించడం, నిరాధార ఆరోపణలు చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. విమర్శలు వాస్తవాల ఆధారంగా ఉండాలని, అశాంతి సృష్టించేందుకు విదేశీ



నిధులు కూడా వస్తున్నాయని ఆరోపించారు. ఓటర్ల జాబితాకు సంబంధించి ఎన్నికల సంఘం ఇప్పటికే స్పష్టత ఇచ్చిందని, ఎలాంటి ఆధారాలు లేకుండా లక్షలాది మంది ఓటర్లను జాబితాలో చేర్చాలని డిమాండ్ చేయడం సరికాదన్నారు. న్యాయవ్యవస్థపై ఒత్తిడి తెచ్చేలా యాత్రలు నిర్వహించడాన్ని కూడా ఆయన తప్పుపట్టారు. ఇండియా కూటమి అసత్య కథనాలను తిప్పికొట్టేందుకు బీజేపీ దేశవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించన్నట్లు లక్ష్మణ్ ప్రకటించారు. అక్టోబర్ 23 నుంచి నవంబర్ 5 వరకు ఈ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఇందులో భాగంగా ప్రధాన నగరాల్లో బహిరంగ సభలు, మేధావులు–విద్యావం తులతో చర్చాగోష్టులు, ప్రతి అసెంబ్లీ నియో జకవర్గంలో 200 మందితో సమావే శాలు ఏర్పాటు చేస్తామని వివరించారు. దేశ భద్రత, అర్హులైన ఓటర్ల హక్కుల విషయం లో బీజేపీ ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడబోదని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణతో పాటు జాతీయ స్థాయిలో ఎన్నికల ప్రక్రియ, ˇరికాదన్నారు. న్యాయవ్యవస్థపై ఒత్తిడి తెచ్చేలా యాత్రలు నిర్వహించడాన్ని కూడా ఆయన తప్పుపట్టారు. ఇండియా కూటమి అసత్య కథనాలను తిప్పికొట్టేందుకు బీజేపీ దేశవ్యా ప్తంగా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించన ప్రతిపక్షాల నిరసనలపై రాజకీయ వివాదాలు కొనసాగుతున్న నేపథ్యంలో లక్ష్మణ్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. మరోవైపు ప్రజాస్వామ్య సంస్థల పరిరక్షణ, ఎన్నికల సమగ్రత గురించిన ఆందోళనలను తెలియజేయడానికే తమ చర్యలని కాంగ్రెస్ నేతలు పేర్కొంటున్నారు.

## మంచిర్యాలలో మళ్ళీ రాజుకున్న విభేదాలు.. ఎమ్మెల్యే అనుచరుడిపై దాడి



**మంచిర్యాల జిల్లా :** మంచిర్యాల జిల్లా లో రాజకీయ వర్గపోరు మరోసారి భగ్గుమంది. దండేపల్లి మండలం తల్లాపేట గ్రామంలో ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అనుచరుడిపై ప్రత్యర్థి వర్గం దాడికి పాల్పడింది. ఈ ఘటనలో ఎమ్మెల్యే వర్గీయుడైన ఆకుల దుర్గప్రసాద్‌కు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో గ్రామంలో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. వివరాల్లోకి వెళితే, తల్లాపేటలో ఆకుల దుర్గప్రసాద్‌పై ప్రత్యర్థులు దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన ఆయనను హుటాహుటిన చికిత్స నిమిత్తం లక్సెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో గ్రామంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే గ్రామానికి చేరుకున్నారు. పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారకుండా శాంతిభద్రతల పరిరక్షణ కోసం భారీగా పోలీసు బలగాలను మోహరించారు. కాగా, అక్టోబర్ 18న బతుకమ్మ వేడుకల సందర్భంగా కూడా ఇదే గ్రామంలో ప్రేమ్ సాగర్ రావు వర్గానికి, ప్రత్యర్థి వర్గానికి మధ్య తీవ్ర ఘర్షణ జరిగింది. గమనార్హం. పాత కక్షలే ఈ దాడికి కారణమై ఉండవచ్చని స్థానికులు భావిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సూర్యాపేటలో పేలుడు కలకలం.. గ్యాస్ సిలిండర్ లీకేజీతో భారీ నష్టం



**సూర్యాపేట :** సూర్యాపేట పట్టణంలో దసరా పండుగ వేళ భారీ పేలుడు సంభవించింది. స్థానిక పీఎస్ఎస్ఆర్ సెంటర్ సమీపంలోని శ్రీసాయి సూపర్ మార్కెట్‌లో మంగళవారం గ్యాస్ సిలిండర్ పేలింది. ప్రమాద ధాటికి సూపర్ మార్కెట్ భవనం తీవ్రంగా ధ్వంసమైంది. గ్యాస్ లీకేజీ కారణంగానే సిలిండర్ పేలి ఉండవచ్చని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. పేలుడు ధాటికి భారీ శబ్దం రావడంతో స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడి భయాందోళనలతో పరుగులు తీశారు. ఈ ఘటనతో పరిసర ప్రాంతాల్లో ఆందోళనకర వాతావరణం నెలకొంది. ప్రమాదంలో తమకు భారీగా ఆస్తి నష్టం వాటిల్లిందని సూపర్ మార్కెట్ నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ప్రమాదం జరిగిన తీరును పరిశీలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనలో ఎవరికైనా గాయాలయ్యాయా అనే కోణంలో అధికారులు ఆరా తీస్తున్నారు. ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం జరిగినట్లు సమాచారం లేదని, పూర్తి వివరాలు దర్యాప్తులో వెల్లడవుతాయని పోలీసులు పేర్కొన్నారు.

# దసరా పండుగ వేళ బంధించిన 4 పాలపిట్టలకు విముక్తి:

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో మూడు చోట్ల పోలీసుల దాడులు నిందితులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన సీపీ సజ్జనార్ జీవకారుణ్యమే నిజమైన భక్తి అని ప్రజలకు పిలుపు వన్యప్రాణుల సంరక్షణకు సహకరించాలని విజ్ఞప్తి దసరా పండుగ సందర్భంగా కొందరు స్వార్థపరులు బోనుల్లో బంధించిన తెలంగాణ రాష్ట్ర పక్షి 'పాలపిట్ట'లకు హైదరాబాద్ నగర పోలీసులు విముక్తి కల్పించారు. పౌరుల నుంచి అందిన పక్కా సమాచారంతో మూడు వేర్వేరు ప్రాంతాల్లో దాడులు నిర్వహించి, మొత్తం నాలుగు పాలపిట్టలను కాపాడినట్లు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీపీ సజ్జనార్ వెల్లడించారు. దసరా పండుగ నాడు పాలపిట్టను చూడటం శుభసూచకంగా భావించే సంప్రదాయాన్ని




కొందరు సొమ్ము చేసుకునేందుకు ప్రయత్నించారు. మూగజీవాలను హింసిస్తే కఠిన చర్యలు తప్పవని ముందుగానే హెచ్చరించినా, కొందరు వాటిని పెడచెవిన పెట్టారు. లంగర్ హౌస్ బాపూ ఘాట్ వద్ద ఓ ఆలయం దగ్గర రెండు పాలపిట్టలను, ఛత్రినాక శ్రీ చిత్రగుప్త స్వామి ఆలయం వద్ద ఒకటి, మంగళ్‌హాట్ బాలాజీనగర్ ఆలయం సమీ పంలో మరో పాలపిట్టను బోను ల్లో బంధించి ఉంచారు. సమా చారం అందుకున్న పోలీసులు వెంటనే స్పందించి ఆయా ప్రాం తాల్లో దాడులు నిర్వహించారు. తీవ్ర యాతనకు గురవుతున్న నాలుగు పాలపిట్టలను స్వాధీన ం చేసుకుని, వాటిని కేబీఆర్ పార్క్ అటవీ శాఖ అధికారులకు సురక్షితంగా అప్పగించారు. ఈ ఘటనలకు పాల్పడిన నిందితులపై అటవీ శాఖ అధికారుల సమన్వయంతో కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు సజ్జనార్ తెలిపారు. "స్వేచ్ఛగా ఎగరాల్సిన పక్షినిపండుగ పేరుతో బంధించి, తిండి, నీరు లేకుండా హింసించడం ఎవరికీ మంచిది కాదు. బోనులోని పక్షి ఆర్తనాదాలతో శుభం ఎలా కనిపిస్తుంది? జీవుల పట్ల కరుణ చూపడమే నిజమైన భక్తి కానీ, ప్రకృతిని బంధించడం కాదు" అని ఆయన తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఇలాంటి అమానవీయ చర్యలను ఎవరూ ప్రోత్సహించవద్దని, వన్యప్రాణులకు హాని తలపెట్టే ఘటనలు ఎక్కడ జరిగినా వెంటనే 18004255364, 9803338666 లేదా డయల్ 112కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఓఎల్ఎక్స్‌లో తక్కువ ధరకే ఐఫోన్ అమాయకుల నుంచి భారీగా నగదు కాజేసిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి

**హైదరాబాద్ :** ఎవరైనా మోసపోతే ఏం చేస్తారు? మళ్లీ అలా జరగకుండా జాగ్రత్త పడతారు. కానీ అతను మాత్రం అలా కాదు. తాను మోసపోయిన అనుభవంతోనే ఏకంగా పదుల సంఖ్యలో అమాయకులను బురిడీ కొట్టించాడు. బీటెక్ చదువుకున్న ఆ యువకుడు ఎక్కడికీ వెళకుండా, ఎంచక్కా ఇంట్లోనే కూర్చుని మోసాలకు తెరలేపాడు. ఓఎల్ఎక్స్‌లో ఖరీదైన స్మార్ట్ ఫోన్ కొందామనుకున్న వారి ఆశలను క్యాష్ చేసుకున్నాడు. ఇంతకీ ఎవరా మోసగాడు? ఓఎల్ఎక్స్ వేదికగా వల పన్ని కొనుగోలుదారులు, అమ్మకందారులను ఎలా బురిడీ కొట్టించాడు? అసలు ఇంట్లో నుంచి బయటకు రాకుండానే మోసాలు ఎలా చేశాడు? తక్కువ ధరకు ఖరీదైన ఫోన్లు అమ్ముతానని బురిడీ ఓఎల్ఎక్స్ ఓఎల్ఎక్స్‌లో తక్కువ ధరకు ఖరీదైన ఫోన్ వస్తుందని ఎవరైనా ఆశపడి ఫోన్ చేస్తే చాలు ఈ కేటుగాడు వల విసురుతాడు. ఫోన్ కొనే వ్యక్తిని ఓ చోటికి రప్పించి నిజంగా ఫోన్ అమ్మే



మరో వ్యక్తిని అక్కడికే పంపిస్తాడు. తీరా అక్కడ మొబైల్ చూసుకుని, అంతా బాగుందని ఆన్‌లైన్‌లో డబ్బులు పంపగానే అసలు ట్విస్ట్ ఇస్తాడు. డబ్బులు తీసుకున్న వ్యక్తి ఫోన్ స్విచ్ఛాఫ్ వస్తుంది. ఫోన్ తెచ్చిన వ్యక్తేమో తనకు డబ్బులు రాలేదంటూ గొడవకు దిగుతాడు. కాసేపటికి కానీ ఆ ఇద్దరికీ తాము మోసపో యామన్న నిజం అర్థం కాదు. అచ్చం ఇలాంటి స్కెచ్‌లు వేసి ఏకంగా 16 సార్లు మోసం చేశాడు. గతంలో ఓఎల్ఎక్స్ వేదికలో మోసపోయిన శ్రీరామ్‌వరంగల్ వాగ్దేవి కాలేజీలో ఇంజినీరింగ్ పూర్తి చేసిన శ్రీరామ్ కొన్నాళ్ల పాటు అయ్యప్ప సొసైటీలోని ఓ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేశాడు. అయితే గతంలో ఓఎల్?ఎక్స్?లో ఒక వస్తువు కొనబోయి ఓ సైబర్ నేరగాడి చేతిలో ఇతను మోసపోయాడు. తాను నష్టపోయిన డబ్బును అదే ఓఎల్ఎక్స్ వేదికగా రాబట్టాలని డిసైడ్ అయ్యాడు. అఖిల్, మనోజ్ అనే మారు పేర్లతో చీటింగ్‌కు తెరలేపాడు. తాను ఏ విధంగా అయితే మోసపోయాడో, అచ్చం అదే విధంగా పక్కా స్కెచ్ వేసి మోసాలకు తెరలేపాడు. డబ్బులు వచ్చాక ఫోన్ స్విచ్ఛాఫ్శ్రీరామ్ మోసం చేసే విధానం చాలా సింపుల్‌గా ఉంటుంది. గూగుల్ నుంచి ఖరీదైన ఐఫోన్లు, శామ్‌సంగ్ ఫోన్ల ఫోటోలు డౌన్లోడ్ చేసి ఓఎల్ఎక్స్‌లో తక్కువ ధరకు అమ్ముతానని యాడ్స్ పెడతాడు. ఎవరైనా కొనేందుకు ఫోన్ చేస్తే కేవలం మధ్యవర్తినని, ఫోన్ అమ్మేది తన సోదరుడని నమ్మిస్తాడు. ఆ తర్వాత నిజంగా ఫోన్ అమ్మే వ్యక్తిని, కొనాలనుకునే వ్యక్తిని ఇద్దరినీ ఒకే చోటికి రప్పిస్తాడు. వాళ్లు ఫోన్ చెక్ చేసుకున్నాక, డబ్బులు మాత్రం తన క్యూఆర్ కోడ్‌కు సెండ్ చేయించుకుంటాడు. ఆ తర్వాత తన ఫోన్ స్విచ్ఛాఫ్ చేసుకుంటాడు. నిందితుడు శ్రీరామ్ ఓఎల్ఎక్స్ ప్రొఫైల్‌లో ఐఫోన్ తక్కువ ధరకే అమ్ముతామని మోసం చేసేవాడు. మొత్తం నాలుగు కమిషనరేట్?లో 4 కేసులు నమోదయ్యాయి. అతడిని మొదటిసారిగా అరెస్టు చేశాం. రిమాండ్‌కు తరలించడం జరుగుత ˇంది. ప్రజలు ఓఎల్ఎక్స్‌లో ఏదైనా కొనుగోలు చేసే ముందు అప్రమత్తంగా ఉండాలి

## హైదరాబాద్‌లో జింక మాంసం కలకలం.. ముగ్గురి అరెస్ట్

**హైదరాబాద్, అక్టోబర్ 20:** కర్ణాటక అడవుల్లో జింకలను వేటాడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ముగ్గురు వ్యక్తులను మలక్‌పేట పోలీసులు అరెస్ట్ చేశారు. వాహన తనిఖీల్లో భాగంగా అనుమానాస్పదంగా కనిపించిన కార్లను తనిఖీ చేయగా, నిందితుల వద్ద జింక మాంసం ఉన్నట్లు గుర్తించిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన హైదరాబాద్‌లో




కలకలం రేపింది. జింకలను వేటాడేందుకు నిందితులు కర్ణాటక అడవులకు వెళ్లినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. వన్యప్రాణుల వేటకు సంబంధించి నిందితుల పాత్ర, వేట జరిగిన ప్రదేశం, ఇతర వివరాలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. వాహన తనిఖీల సందర్భంగా జింక మాంసం బయటపడటంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది. వన్యప్రాణుల వేటకు పాల్పడటం చట్టరీత్యా నేరం కావడంతో పోలీసులు కేసును తీవ్రంగా పరిగణిస్తున్నారు. అరెస్టైన ముగ్గురు నిందితుల నుంచి పోలీసులు తుపాకీ, ఎనిమిది బుల్లెట్లు, నైట్ విజన్ టెలిస్కోప్‌లు, నాలుగు సెల్‌ఫోన్లు, వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అడవుల్లో జంతువుల కదలికలను గుర్తించేందుకు నైట్ విజన్ పరికరాలను ఉపయోగించారా అనే కోణంలోనూ పోలీసులు విచారణ జరుపుతున్నట్లు సమాచారం. నిందితుల వద్ద ఆయుధాలు, మందుగుండు సామగ్రి లభించడంతో ఈ వేట వ్యవహారంలో మరికొంˇరి ప్రమేయం ఉందా అనే అంశంపైనా దృష్టి సారించారు. స్వాధీనం చేసుకున్న వస్తువులను పరిశీలిస్తూ.. నిందితులు ఎక్కడి నుంచి జింక మాంసాన్ని తీసుకొచ్చారు, వేటలో ఉపయోగించిన ఆయుధాలకు సంబంధించిన అనుమతులు ఉన్నాయా అనే వివరాలను సేకరిస్తున్నారు.

## డిస్కంలకు హైకోర్టులో ఊరట




**హైదరాబాద్:** తెలంగాణ డిస్కంలు ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్‌లకు గత బకాయిల అంశంలో హైకోర్టులో బుధవారం తాత్కాలిక ఊరట లభించింది. తెలంగాణ డిస్కంల నుంచి రూ.24 కోట్లు రావాల్సి ఉందని పేర్కొంటూ ఏపీలోని ల్యాంకో కొండపల్లి పవర్ లిమిటెడ్.. కేంద్ర విద్యుత్ శాఖ ఆధ్వర్యంలోని 'ప్రాప్తి' పోర్టల్‌లో ఇన్వాయిస్‌లు నమోదు చేసింది. డిస్కంల వినతి మేరకు ఈ ఇన్వాయిస్‌ల అమలుపై హైకోర్టు స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి విచారణ ఈనెల 28కి వాయిదా వేసింది.

# నగదును క్రిప్టో కరెన్సీగా మార్చి ఇస్తామంటే నమ్మకండి

**హైదరాబాద్ :** నగదును క్రిప్టో కరెన్సీ కింద మార్చుకోవాలనుకునే వారి వద్ద నుంచి దోపిడీ చేయాలని 8 మంది సభ్యుల ముఠా పథకం రచించింది. అయితే ముఠాకు చెందిన మహిళ మిగతా వారిని ఫోన్‌లో ముందుగా సంప్రదించి దోపిడీ ఎలా చేయాలో వివరించింది. ఈ క్రమంలో విజ్ఞేష్? అనే వ్యక్తిని నిందితుల్లో హమీద్?కు ఫోన్ ద్వారా పరిచయం చేసింది. పథకం గురించి వారంతా చర్చించారు. ఈ క్రమంలో నగదును క్రిప్టో కరెన్సీగా మార్చుకోవాలని చూస్తున్న అమరేంద్ర అనే వ్యక్తి విజ్ఞేష్‌కు పరిచయమయ్యాడు. నిందితులు తాము సులభంగా నగదును క్రిప్టో కరెన్సీ కింద మారుస్తామని అతన్ని నమ్మించారు. వారి మాటలు నమ్మిన అమరేంద్ర అతని ముగ్గురు స్నేహితులు ముఠా విసిరిన వలకు చిక్కారు. తన వద్ద ఉన్న రూ.25 లక్షలను క్రిప్టోకు మార్చుకోవడానికి అమరేంద్ర సిద్ధపడ్డాడు. ఇందుకోసం ముఠా ముందుగా ఎంచుకున్న ఓ కార్యాలయానికి బాధితులు రావాలని




పిలిపించారు. కేవలం అమరేంద్ర అతనితో పాటు మరో ఇద్దరు మాత్రమే అక్కడికి రావాలని చెప్పారు. ఇందుకు ఒప్పుకున్న అమరేంద్ర నిందితులు సూచించిన బజార్‌ఘాట్‌లోని ఓ కార్యాలయానికి చేరుకున్నారు. ముఠాలోని ఓ వ్యక్తి ఆ కార్యాలయంలో స్వీపర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 11 ఆదివారం కావడంతో అక్కడ ఎవరూ లేకపోవడంతో అక్కడే వారు తమ పథకం అమలు చేయాలని భావించి బాధితులను పథకం ప్రకారం ఒక చోటకు చేర్చారు. బాధితులను మాటల్లో పెట్టిన ముఠా ఒక్కసారిగా తమ వద్ద ఉన్న పెప్పర్ స్ప్రే బాధితుల కళ్లలో చల్లారు. వారిని కింద తోసివేసి వెంట తెచ్చిన రూ.25 లక్షల బ్యాగ్‌ను తీసుకుని పరారయ్యాడు. ముఠా సభ్యులంతా పాతబస్తీ మీరాలం చెరువు వద్దకు చేరుకుని నగదు మొత్తం అంతా కలిసి పంచుకుని పరారయ్యారు. బాధితుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు నిందితుల ఫోన్ కాల్స్‌ను ట్రేస్ చేయడంతో ఇతర సాంకేతిక ఆధారాలతో మొత్తం 5 మందిని అరెస్టు చేశారు. నిందితుల్లో ఒకరైన సయ్యద్ అజాజ్?పై మెహదీపట్నం పోలీస్‌స్టేషన్‌లో రౌడీషీటర్‌గా ఉన్నాడు. అతనిపై 8 కేసులుండగా వీటిలో మూడు హత్య కేసులు. మరో నిందితుడు జకారియాపై అత్తాపూర్ ఠాణాలో రౌడీషీట్ ఉంది. గ్యాంగ్?లో సయ్యద్, జకారియాతో పాటు సుమైర్ ఖాన్, గుగ్లోత్ విజేష్ కుమార్, ఎండీ ఫరాజ్ హుస్సేన్లను అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి రూ.11.50 లక్షలతో పాటు 3 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. "నగదును క్రిప్టో కరెన్సీ కింద మార్చుకోవాలనుకున్నారు. రూ.25 లక్షలను క్రిప్టోకు మార్చుకోవడానికి అమరేంద్ర భావించాడు. క్రిప్టో కరెన్సీగా మారుస్తామన్న వ్యక్తులు రూ.25 లక్షల బ్యాగ్‌ను తీసుకుని పరారయ్యారు. ఈ దొంగతనంలో 8 మంది ఉన్నారు. ముఠాలోని అయిదుగురిని అరెస్టు చేశాం" – శిల్పవల్లి, ఖైరతాబాద్? డీసీపీపరారీలో ఉన్న మహిళతో పాటు హమీద్, ఫైజల్ కోసం పోలీసులు గాలిస్తున్నామని డీసీపీ శిల్పవల్లి తెలిపారు. అపరిచితులు ఏది చెప్పినా నమ్మవద్దని సూచిస్తున్నారు. ఏ మాత్రం అనుమానం వచ్చినా వెంటనే పోలీసులు ఫిర్యాదు చేయాలన్నారు.

# విశాఖకు విమాన సర్వీసుల నిలిపివేత పిల్‌పై జోక్యం చేసుకోలేం




**అమరావతి :** విశాఖ ఎయిర్‌పోర్ట్ సర్వీసుల నిలిపివేతపై హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి వాణిజ్య, సివిల్ విమాన కార్యకలాపాలను నిలిపివేస్తూ, వాటిని కొత్తగా వస్తున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి బదిలీ చేస్తూ కేంద్ర సివిల్ ఏవియేషన్ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. దీనిపై జోక్యం చేసుకోవడానికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నిరాకరించింది. ఈ బదిలీని సవాలు చేస్తూ రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి ఎం. రామారావుతో పాటు మరికొందరు దాఖలు చేసిన పిల్ (పిల్?) ను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్, జస్టిస్ చల్లా గుణరంజన్ లతో కూడిన ధర్మాసనం తోసిపుచ్చింది. భోగాపురం – విశాఖల మధ్య ఆరు వరుసల జాతీయ రహదారి పూర్తయ్యే వరకైనా విశాఖ నుంచి డొమెస్టిక్ విమానాలను నడిపేలా ఆదేశించాలన్న పిటిషనర్ల విజ్ఞప్తిని కూడా కోర్టు తిరస్కరించింది.

రాకపోకలకు రవాణా సౌకర్యం : భోగాపురం నుంచి విశాఖపట్నానికి ఆరు వరసల జాతీయ రహదారిని(ఎన్‌హెచ్) పూర్తి చేసే వరకైనా డొమెస్టిక్ విమాన సర్వీసులను విశాఖపట్నం నుంచి నడిపేలా ఆదేశించాలని పిటిషనర్లు చేసిన అభ్యర్థనను సైతం ధర్మాసనం తోసిపుచ్చింది. భోగాపురంలో విమాన రాకపోకల వేళలకు అనుగుణంగా రవాణా సౌకర్యాలను కల్పించినట్లు రాష్ట్ర ప్రభుత్వం పేర్కొందని కోర్టు గమనించింది. ఈ నేపథ్యంలో, ఈ ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)లో తాము జోక్యం చేసుకోలేమని కోర్టు స్పష్టం చేసింది. ప్రధాన న్యాయమూర్తి లీసా గిల్, న్యాయమూర్తి చల్లా గుణరంజన్‌లతో కూడిన ధర్మాసనం ఈ విషయాన్ని మౌఖికంగా పేర్కొంది.రహదారి పూర్తయ్యే వరకు సేవల కొనసాగింపు : విశాఖపట్నంలో కార్యకలాపాలను నిలిపేసి భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి నిర్వహించేందుకు వీలు కల్పిస్తూ సివిల్ ఏవియేషన్ మంత్రిత్వశాఖ ఈ ఏడాది జులై 28న జారీచేసిన నోటిఫికేషన్?ను సవాలు చేస్తూ విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి ఎం. రామారావు, మరో ఇద్దరు హైకోర్టులో పిల్ వేశారు. విశాఖ నుంచి భోగాపురం విమానాశ్రయానికి చేరుకోవడానికి రవాణా సౌకర్యం నామమాత్రంగా ఉందన్నారు. వారి తరఫున న్యాయవాది ఠాగూర్ యాదవ్ వాదనలు వినిపిస్తూ, విశాఖపట్నం నుంచి భోగాపురం చేరుకోవడానికి సుమారు రెండు గంటల సమయం పడుతుంది."విశాఖపట్నం నుంచి దేశీయ విమాన సేవలు అందుబాటులో ఉండేలా చూడాలని, కనీసం ఆరు వరుసల జాతీయ రహదారి ప్రాజెక్టు పూర్తయ్యే వరకు ఈ సేవలను కొనసాగించాలని" వారు కోరారు. విమానాశ్రయానికి వెళ్లేందుకు వీలుగా రోజుకు 80 ట్రిప్పులు ఆర్టీసీ సర్వీసును నడుపుతున్నామన్నారు. ఈ వివరాలను పరిగణనలోకి తీసుకొని పిల్‌ను కొట్టేయాలని కోరారు.

## ఏపీ స్థానిక ఎన్నికలు.. బ్యాలెట్ బాక్సుల భద్రతపై కీలక మార్గదర్శకాలు




**అమరావతి, అక్టోబర్ 21:** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి బ్యాలెట్ బాక్సుల భద్రతపై రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. బ్యాలెట్ బాక్సులను అభ్యర్థులు లేదా వారి ఏజెంట్ల సమక్షంలోనే స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరచాలని స్పష్టం చేసింది. స్ట్రాంగ్ రూమ్‌ల తాళాలకు అభ్యర్థులు లేదా వారి ప్రతినిధులు సొంత సీల్స్ వేసుకునే అవకాశం కల్పించింది. భద్రతను మరింత పటిష్ఠం చేసేందుకు డబుల్ లాక్ విధానాన్ని అమలు చేయాలని సూచించి ంది. రెండు తాళాలను వేర్వేరు అధికారుల వద్ద ఉంచేలా ఏర్పాట్లు చేయనున్నారు. స్ట్రాంగ్ రూమ్‌లకు లోపలి వలయంలో రాష్ట్ర సాయుధ పోలీసులు, బయటి వలయంలో సివిల్ పోలీసులతో రెండంచెల భద్రత కల్పించనున్నారు.బ్యాలెట్ బాక్సుల భద్రతపై ఎలాంటి అనుమానాలకు తావులేకుండా స్ట్రాంగ్ రూమ్‌ల లోపల, ప్రవేశ ద్వారాల వద్ద, పరిసర ప్రాంతాల్లో 24 గంటల పాటు సీసీటీవీ నిఘా ఏర్పాటు చేయనున్నారు. స్ట్రాంగ్ రూమ్‌కు 100 మీటర్ల పరిధిలో సీసీటీవీ ఫుటేజ్‌ను నిరంతరం పర్యవేక్షించేలా కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. అభ్యర్థులు, వారి ప్రతినిధులు అక్కడి నుంచి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించుకోవచ్చు. స్ట్రాంగ్ రూమ్‌లను తెరవడం, మూసివేయడం వంటి ప్రక్రియలను అభ్యర్థులు లేదా వారి ప్రతినిధుల సమక్షంలోనే వీడియోగ్రఫీ రికార్డింగ్‌తో నిర్వహించాలి. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా జనరేటర్లు, ఇన్వర్టర్లను సిద్ధంగా ఉంచాలని సూచించింది. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను పెంచడం, బ్యాలెట్ బాక్సుల భద్రతపై విశ్వాసం కల్పించడం ఈ మార్గదర్శకాల ప్రధాన ఉద్దేశం.

## స్థానిక ఎన్నికలపై సుప్రీంకోర్టు ఆదేశాలు.. ఎస్ఈసీ అత్యవసర భేటీ



**అమరావతి, అక్టోబర్ 21:** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలపై సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల నేపథ్యంలో ఏడు జిల్లాల ఉన్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా వైసీపీ నుంచి వచ్చిన ఫిర్యాదులు, ఆధారాలతోపాటు వాటిపై తీసుకున్న చర్యల గురించి ఆయా జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో ఆయన మాట్లాడారు. సుప్రీంకోర్టు తీర్పు కాపీ వచ్చిన తరువాత మాత్రమే తుది నిర్ణయం తీసుకోవాలని ఎస్ఈసీ అనిల్ చంద్ర పునేఠా భావిస్తున్నట్లు తెలుస్తుంది.మరో వైపు ఈ అంశంపై సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వ స్టాండింగ్ కౌన్సిల్, రాష్ట్ర అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్‌తో ఎస్ఈసీ చర్చించారు. ఏడు జిల్లాలోని 19 పురపాలక సంఘాలు, నగర పంచాయితీల్లో తమను నామినేషన్లు వేయనివ్వకుండా అడ్డుకున్నారని అందువలన నామినేషన్ల గడువు పెంచాలంటూ సుప్రీంకోర్టును వైసీపీ ఆశ్రయించిన సంగతి తెలిసిందే.దీనిపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. వైసీపీ చేసిన ఫిర్యాదులను పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని ఎస్ఈసీని ఆదేశించింది. అలాగే అక్టోబర్ 25వ తేదీన ఈ 19 పురపాలక సంఘాలు, నగర పంచాయితీల నుంచి బరిలో దిగిన అభ్యర్థుల తుది జాబితా ప్రకటించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఏడు జిల్లాల కలెక్టర్లతోపాటు ఎస్పీలతో ఎస్ఈసీ అనిల్ చంద్ర పునేఠా అత్యవసర సమావేశమయ్యారు.

# ఏపీలో మొదలైన పరిషత్ పోరు ఎంపీటీసీ, జెడ్పీటీసీ నామినేషన్లు

: రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల సమరం మరింత వేడెక్కింది. గ్రామీణ ప్రాంతాల్లో పరిషత్ పోరుకు కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. ఎంపీటీసీ, జెడ్పీటీసీలతో పాటు మండల, జిల్లా పరిషత్ అధ్యక్ష స్థానాలకు ఇవాళ్టి నుంచి నామినేషన్ల పర్వం మొదలుకానుంది. ఉదయం 11 గంటల నుంచి అధికారులు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను చేపట్టనున్నారు. మండల పరిషత్, జిల్లా పరిషత్ కార్యాలయాల్లో ఇందుకోసం ప్రత్యేకంగా అన్ని ఏర్పాట్లు చేశారు.రాష్ట్రంలో మొత్తం 28 జిల్లా ప్రజాపరిషత్‌లు ఉన్నాయి. వీటి పరిధిలో 663 జెడ్పీటీసీ స్థానాలు ఉండగా, అందులో 659 స్థానాలకు మాత్రమే ఇప్పుడు ఎన్నికలు జరగనున్నాయి. మిగిలిన నాలుగు స్థానాలకు అధికారులు ఎన్నికలు నిర్వహించడం లేదు. అలాగే మొత్తం 659 మండల ప్రజాపరిషత్‌ల పరిధిలో 9,858 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. వీటిలో 29 స్థానాలు మినహాయించి, మిగిలిన 9,829 ఎంపీటీసీ స్థానాలకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) నోటిఫికేషన్ ఇచ్చింది. ఈ మేరకు నేటి నుంచి అభ్యర్థులు తమ నామపత్రాలను దాఖలు చేయనున్నారు.అప్రమత్తమైన యంత్రాంగం : రాష్ట్రవ్యాప్తంగా పరిషత్ పోరులో ఓటర్ల సంఖ్య భారీగా ఉంది.



సుమారు 2 కోట్ల 81 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. నామినేషన్లు వేసే అభ్యర్థుల సంఖ్య, వారి వెంట వచ్చే మద్దతుదారుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తమయ్యారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎస్ఈసీ ఆదేశాల మేరకు పకడ్బందీగా నామినేషన్ల స్వీకరణకు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది.నేడే మున్సిపల్ బరిపై స్పష్టత : మరోవైపు పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ ఎన్నికల ఘట్టం కీలక దశకు చేరుకుంది. నామినేషన్ల ఉపసంహరణ గడువు నేటి మధ్యాహ్నం 3 గంటలతో ముగియనుంది. దీంతో ప్రధాన పార్టీల నాయకులు బుజ్జగింపుల పర్వాన్ని వేగవంతం చేశారు. రెబల్స్ చేత నామినేషన్లు వెనక్కి తీసుకునేలా ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ సాయంత్రానికి ఎంతమంది అభ్యర్థులు బరిలో ఉన్నారనేది స్పష్టంగా తేలిపోనుంది. ఏయే వార్డుల్లో ఏకగ్రీవాలు జరిగాయనే కచ్చితమైన లెక్క కూడా ఇవాళ సాయంత్రం నాటికి అధికారికంగా వెల్లడి కానుంది.

# కుప్పంలో వైభవంగా శ్రీ మహాలక్ష్మీ దీపోత్సవం – 16 వేల దీపకాంతులతో ఆధ్యాత్మిక శోభ

**కుప్పం:** కుప్పంలో శ్రీ మహాలక్ష్మీ దీపోత్సవం అత్యంత కన్నులపండువగా సాగింది. సకల సంపదలకు అధిష్ఠాత్రి అయిన శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి అనుగ్రహం కోసం టీటీడీ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ ఉత్సవానికి మహిళా భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. సుమారు 16 వేల మంది మహిళలు ఒకేచోట చేరి దీపాలు వెలిగించారు. సామూహికంగా అమ్మవారికి దీపారాధన చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ఈ వేడుకకు హాజరయ్యారు. ఆమె ఎలాంటి హంగులు లేకుండా సామాన్య భక్తురాలిగా ప్రాంగణంలో కూర్చున్నారు. అమ్మవారికి అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.పూజా ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది. వేదమంత్రాల ఘోష, అన్నమాచార్య సంకీర్తనలతో ఆ ప్రాంతం మార్మోగింది. అంతకుముందు ఆగమ సలహాదారులు శ్రీనివాసాచార్యులు శ్రీ మహాలక్ష్మీ దీపపూజ



ప్రాశస్త్యాన్ని భక్తులకు సవివరంగా తెలియజేశారు. తిరుమల శ్రీవారి ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా పూజలు ప్రారంభించారు. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామివారికి విష్వక్సేన పూజ నిర్వహించారు. శ్రీ చతుర్భుజ మహాలక్ష్మీ అమ్మవారికి వైఖానస ఆగమశాస్త్రం ప్రకారం పుణ్యాహవచనం, శ్రీనివాసార్చన జరిపించారు.సామూహిక దీపారాధనతో దేదీప్యమానం : వేద పండితులు భక్తిశ్రద్ధలతో విష్ణు సహస్రనామ స్తోత్రాన్ని పారాయణం చేశారు. అనంతరం శ్రీ మహాలక్ష్మీ అమ్మవారికి విశేష పూజలు సమర్పించారు. అర్చకులు భక్తులందరితో మూడుసార్లు దీపమంత్రాన్ని పలికించారు. వేలాది మంది భక్తులు సామూహికంగా లక్ష్మీ నీరాజనం సమర్పించారు. భక్తులందరూ ఒకేసారి దీపాలు వెలిగించడంతో ఆ ప్రాంతమంతా దేదీప్యమానంగా వెలిగిపోయింది. 16 వేల దీపకాంతులు చూడముచ్చటగా కనిపించాయి. సంతృప్తి వ్యక్తం చేశారు."దీపం అనేది అజ్ఞానాంధకారాన్ని తొలగించి జ్ఞానజ్యోతిని వెలిగించే పవిత్ర ప్రతీక. సకల సంపదలు ప్రసాదించే అమ్మవారి దీపోత్సవంలో వేలాది మంది భక్తులు పాల్గొనడం చాలా సంతోషకరం. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా టీటీడీ ఆధ్వర్యంలో అన్ని రకాల ఏర్పాట్లు చేశాం."

## విజయవాడలో రూ.5.84 కోట్ల విలువైన బంగారం, విదేశీ కరెన్సీ సీజ్!




**విజయవాడ, అక్టోబర్ 21:** హైదరాబాద్‌కు అక్రమంగా తరలిస్తున్న భారీ బంగారు స్మగ్లింగ్ ముఠాను డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ ( అధికారులు పట్టుకున్నారు. స్మగ్లింగ్ ముఠా బంగ్లాదేశ్ నుంచి కోల్‌కతా మీదుగా హైదరాబాద్‌కు బంగారం తరలిస్తుండగా అధికారులు భగ్నం చేశారు. ఈ ఆపరేషన్‌లో సుమారు 3.1 కేజీల బంగారం, భారీ మొత్తంలో విదేశీ కరెన్సీని స్వాధీనం చేసుకుని, ఐదుగురు నిందితులను అరెస్ట్ చేశారు. ఈ ఆపరేషన్‌ను డీఆర్ఐ హైదరాబాద్ జోనల్, విజయవాడ రీజనల్ అధికారులు సంయుక్తంగా చేపట్టారు. హైదరాబాద్ వైపు వెళ్తున్న ఓ స్కార్పియో వాహనాన్ని విజయవాడ శివారులో అధికారులు తనిఖీ చేశారు. వాహనంలో ప్రత్యేకంగా తయారుచేసిన రహస్య బాక్స్‌లో విదేశీ కరెన్సీని గుర్తించారు. ఈ కరెన్సీ అక్రమ బంగార విక్రయాల ద్వారా వచ్చిన సొమ్మేనని నిందితులు విచారణలో అంగీకరించారు.

## విజయవాడలో పేలుడు పదార్థాల కలకలం.. ఆర్‌టీసీ బస్సులో వెలుగు చూసిన వైనం




**విజయవాడ:** విజయవాడ ( కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్‌లో ఓ బస్సులో పేలుడు పదార్థాలు లభ్యమయ్యాయి. నరసారావుపేట నుంచి వచ్చిన ఆర్‌టీసీ బస్సులో ఓ ప్రయాణికుడి అప్రమత్తతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో ఈ విషయం నగరంలో కలకలం రేపడంతో ప్రయాణికులు, స్థానికులు ఆందోళనకు గురయ్యాయి.ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఆసిఫ్ అలీ అనే వ్యక్తి నరసారావుపేట నుంచి విజయవాడకు బస్సులో వచ్చాడు. బస్సు దిగిన తరువాత తన బ్యాగుకు బదులు వేరే బ్యాగును తీసుకున్నాడు. తర్వాత ఆ బ్యాగును తెరిచిచూడగా అందులో పేలుడు పదార్థాలు కనిపించాయి. షాక్‌కు గురైన అతడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు.రంగంలోకి దిగిన కృష్ణలంక పోలీసులు బ్యాగును స్వాధీనం చేసుకుని పరిశీలించారు. బ్యాగులో 50 డిటోనేటర్లు, 46 జిలెటిన్ స్టిక్స్‌లు ఉన్నట్లు గుర్తించారు. బాంబ్, డాగ్ స్క్వాడ్లను రప్పించి బస్సుతో పాటు చుట్టూ ఉన్న పరిసరాలను తనఖీ చేశారు. కృష్ణలంక ఎస్సై గిరి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. ఈ పేలుడు పదార్థాలను ఎవరు తీసుకొచ్చారు, ఎక్కడికి తరలిస్తున్నారనే విషయాలపై దర్యాప్తు చేస్తున్నారు. సీసీ ఫుటేజీలు, ప్రయాణికుల వివరాలను పరిశీలిస్తున్నారు. నగరంలో భద్రతను పెంచారు.

# ఎంపీటీసీ, జడ్పీటీసీ నామినేషన్ల తొలి రోజే ఉద్రిక్తతలు

**కడప జిల్లా:** రాష్ట్రంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. మండల పరిషత్, జిల్లా పరిషత్ ఆఫీ సుల్లో నామినేషన్లు స్వీకరిస్తున్నారు. అయితే నామినేషన్లు ప్రారంభమైన తొలి రోజే ఉద్రిక్త తలు చోటు చేసుకున్నాయి. పలు జిల్లాల్లో నామి నేషన్ కేంద్రాల వద్ద గొడవలు, తోపులాటలు జరిగాయి.కడప జిల్లాలో ఎంపీటీసీ, జడ్పీటీసీ నామినేషన్ల వేళ పలుచోట్ల ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఎంపీ అవినాష్ రెడ్డి, రవీంద్రనా థ్ రెడ్డి సహ వైఎస్సార్సీపీ శ్రేణులు గుంపుగా నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలోకి వెళ్లేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నా రు. అదే సమయంలో పోలీసు భద్రత మధ్య వైఎస్సార్సీపీ అభ్యర్థులను నామినేషన్ కేంద్రానికి తీసుకెళుతుండగా గుర్తుతెలియని వ్యక్తులు వారిపై రాళ్లు విసిరారు. వైఎస్సార్సీపీ శ్రేణులు వారిపై తిరిగి రాళ్లు విసరటంతో కొద్దిసేపు గందర గోళం నెలకొంది. పోరుమామిళ్లలో వైఎస్సార్సీపీ



నాయకుడు కల్లూరి రమణారెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే డా. దాసరి సుధ, ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, ప్రొద్దుటూరులో మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డిని గృహ నిర్బంధం చేశారు.ఖాజీపేటలో నామినేషన్ వేసేందుకు వచ్చిన వైఎస్సార్సీపీ నాయకులను పోలీసులు స్టేషన్?కు తరలించారు. ఇంకా నామినేషన్ వేసేందుకు వైఎస్సార్సీపీ నాయకులు వస్తుండగా టీడీపీ నాయకులు అడ్డుకొని నామినేషన్ పత్రా లను చించివేశారు. వేంప ల్లిలో వైఎస్సార్సీపీ నాయ కుడు సతీష్ రెడ్డి సహా చక్రాయపేట, అట్లూరు, బి. కోడూరు, బద్వేలు, ప్రొద్దుటూరు తదితర మండలాల్లో పలు వురు వైఎస్సార్సీపీ నేతలను హౌస్ వైఎస్సార్సీపీ నేతలను హౌస్ అరెస్ట్ చేశారు. వేంపల్లిలోని ఓ ఫంక్షన్ హాల్?లో వైఎస్సార్సీప కార్యకర్తలు, నాయకుల కోసం తయారు చేస్తున్న భోజనాలను టీడీపీ శ్రేణులు ధ్వంసం చేశారు. వేంపల్లె వైఎస్సార్సీపీ మాజీ జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి తన ఇంటి నుంచి పార్టీ కార్యాలయానికి వెళ్లడానికి యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. బ్రహ్మంగారిమఠంలో నామినేషన్ వేసేందుకు వైఎస్సార్సీప నాయకులు వస్తుండగా టీడీపీ నాయకులు అడ్డుకొని నామినేషన్ పత్రాలను చించివేశారు. పులివెందులలోని రుషి స్కూల్ వెనక శ్రీరాములు అనే వ్యక్తి ద్విచక్ర వాహనాన్ని, లక్ష్మీ థియేటర్ సమీపంలో ఉన్న ఆయిల్ మిల్లును గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించారు. అర్ధరాత్రి పులివెందులలో గుర్తు తెలియని వ్యక్తులు లారీకి నిప్పు పెట్టారు. అన్నమయ్య జిల్లా పుంగనూరులో నామినేషన్ల ప్రక్రియలో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. పుంగనూరు మండల పరిధిలోని 16 ఎంపీటీసీ, ఒక జడ్పీటీసీ స్థానానికి మున్సిపల్? హైస్కూల్? కేంద్రంగా నామినేషన్ల దాఖలు ప్రక్రియ జరుగుతోంది. నామినేషన్ కేంద్రాల వద్ద టీడీపీ, వైఎస్సార్సీపీ నేతలు, కార్యకర్తలు పరస్పరం దాడులకు దిగడంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. ఒకరినొకరు రాళ్లు, కర్రలతో దాడులకు పాల్పడ్డారు. వైఎస్సార్సీపీ కార్యకర్తల దాడిలో పలువురు టీడీపీ కార్యకర్తలు గాయపడ్డారు.

# ఆర్ఎస్ఎస్ పురుషులకే పరిమితమైన సంస్థ మహిళల్ని తమ ఆస్తిగా చూస్తుంది



**న్యూ ఢిల్లీ :** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ లక్ష్యంగా లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. ఆర్ఎస్ఎస్ అనేది కేవలం పురుషులకే పరిమితమైన సంస్థ అని, మహిళలను కేవలం పురుషుల ఆస్తిగానే చూసే భావజాలాన్ని కలిగి ఉందని ఆరోపించారు. తాను మాత్రం శివశక్తిని విశ్వసిస్తానని పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్‌తో రాజకీయ పోరాటం కొనసాగించడం సంతోషంగా ఉందని, ఆ సంస్థకు చెందిన పలువురు మహిళలు కూడా తన రాజకీయ పోరాటానికి మద్దతు ఇస్తున్నారని వ్యాఖ్యానించారు రాహుల్. ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా రాహుల్ గాంధీ ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. భారతదేశ రాజ్యాంగాన్ని, మహిళా హక్కుల్ని రక్షించడానికి ఆర్ఎస్ఎస్‌తో పోరాడటమే తన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. గత కొంత కాలంగా రాహుల్ గాంధీ–ఆర్ఎస్ఎస్ లక్ష్యంగా విమర్శలు చేస్తున్న క్రమంలోనే తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.'ఆర్ఎస్ఎస్ అనేది కేవలం మగవారితో కూడిన, రాజ్యాంగ వ్యతిరేక కల్ట్. మహిళల్ని పురుషుల ఆస్తిగా భావించే ఈ భావజాలాన్ని నేను వ్యతిరేకిస్తున్నాను. నేను శివ–శక్తిని నమ్ముతాను. అందుకే ఆర్ఎస్ఎస్‌తో పోరాడటం నాకు ఎంతో ఆనందాన్ని ఇస్తుంది. మరో విశేషం ఏంటంటే, ఆర్ఎస్ఎస్ సొంత మహిళల్లో చాలా మంది ఇప్పుడు నావైపు ఉన్నారు'– రాహుల్ గాంధీ, లోక్‌సభ ప్రతిపక్ష నేతఅక్టోబర్ 10న కూడా రాహుల్ గాంధీ ఆర్ఎస్ఎస్, బీజేపీపై తీవ్ర విమర్శలు చేశారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై (సా×=) కొనసాగుతున్న రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో, ఆర్ఎస్ఎస్‌కు చెందిన వ్యక్తులు మహిళా నిరసనకారులు, యువతపై హింసకు పాల్పడ్డారని ఆరోపించారు. దిల్లీ పోలీస్ వ్యవస్థను కూడా లక్ష్యంగా చేసుకున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా నియంత్రణలోని దిల్లీ పోలీసులు దౌర్జన్యంగా వ్యవహరిస్తున్నారని, ఆర్ఎస్ఎస్– బీజేపీకి చెందిన వ్యక్తులు మహిళలు, యువతపై హింసకు పాల్పడేందుకు ప్రోత్సాహం ఇస్తున్నారని సోషల్ మీడియాలో ఆరోపించారు.ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌లను ఈ కథలో విలన్లుగా పేర్కొంటూ, వారిపై రాజకీయ ఒత్తిడి పెరుగుతోందని రాహుల్ వ్యాఖ్యానించారు. అధికారుల్ని ఉద్దేశించి 'మమ్మల్ని అందరినీ అరెస్ట్ చేయండి.' అంటూ సవాల్ విసిరారు. రాజ్యాంగాన్ని రక్షించడానికి తమ పోరాటం కొనసాగుతోందని, నిరసనల నుంచి వెనక్కి తగ్గబోమని అన్నారు.విజయదశమి ప్రసంగంలో భగవత్ కీలక వ్యాఖ్యలుమరోవైపు ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల ముగింపు సంవత్సరంలో భాగంగా నాగ్‌పుర్‌లోని రేషింబాగ్ మైదానంలో విజయదశమి కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలు కూడా రాజకీయంగా చర్చనీయాంశంగా మారాయి. ప్రభుత్వాలను మార్చేందుకు జరిగే ఆందోళనలు మాత్రమే దేశంలోని ప్రాథమిక సమస్యలకు ఎప్పటికీ పరిష్కారం చూపలేవని అన్నారు. నిరసనలు రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించే సాధనాలుగా మారితే సమాజంలో శాంతిని చేకూర్చడానికి బదులుగా అనవసరమైన విభజనలకు, చీలికలకు దారితీస్తాయని భగవత్ హెచ్చరించారు. పాలన మార్పు కోసం కొన్ని దుష్ట శక్తులు దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నాయని పేర్కొన్నారు. అధికారంపై ఆశతో కొందరు ఈ దుష్ట శక్తులతో చేరి, అల్లర్లు సృష్టిస్తున్నారని విమర్శించారు. అయితే భారత్–ఆ దుష్ట శక్తులను సమర్థంగా ఎదుర్కొంటుందనే విశ్వాసం తనకు ఉందన్నారు. నిరసనల ద్వారా సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించాలంటే వాటి వెనుక ఉన్న అసలు కారణాల్ని గుర్తించి పరిష్కరించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. సమాజంలో సామరస్యం, జాతీయ సమైక్యతే లక్ష్యంగా ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# సీఎంఆర్ఎల్ కేసు: పినరయి విజయన్ కుటుంబానికి సుప్రీంకోర్టులో ఊరట



**కేరళ :** సీఎంఆర్ఎల్–ఎక్సాలాజిక్ అవినీతి కేసులో కేరళ మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత ప్రతిపక్ష నేత పినరయి విజయన్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులకు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. విజయన్, ఆయన కుమార్తె వీణ, అల్లుడు పీఏ మహమ్మద్ రియాస్‌లపై కేరళ విజిలెన్స్ విభాగం చేస్తున్న దర్యాప్తుపై వారం రోజుల పాటు స్టే విధిస్తూ అత్యున్నత న్యాయస్థానం ఈరోజు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.దసరా సెలవుల సందర్భంగా ప్రత్యేకంగా సమావేశమైన జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. ఎఫ్ఐఆర్‌ను సవాలు చేసేందుకు పిటిషనర్లకు అవకాశం నిరాకరిస్తూ కేరళ హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు పక్కనపెట్టింది. ఈ కేసులో వారం రోజుల్లోగా హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించి అప్పీల్ చేసుకునేందుకు వారికి అనుమతి ఇచ్చింది.కొచిన్ మినరల్స్ అండ్ రూటైల్ లిమిటెడ్ (సీఎంఆర్ఎల్) నుంచి వీణకు చెందిన ఎక్సాలాజిక్ సొల్యూషన్స్ సంస్థకు ఎలాంటి సేవలు అందించకుండానే రూ. 2.78 కోట్లకు పైగా అక్రమంగా చెల్లింపులు జరిగాయనే ఆరోపణలపై ఈ కేసు నమోదైంది. ఈడీ ఇచ్చిన సమాచారం ఆధారంగా కేరళ విజిలెన్స్ అండ్ యాంటీ కరప్షన్ బ్యూరో (వీఏసీబీ) ఎఫ్ఐఆర్ నమోదు చేసింది.

# ఉద్ధవ్‌పై ఎన్డీయే ఎదురుదాడి.. 'అధికార మార్పిడి' వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం



**ముంబై:** శివసేన (యూబీటీ) అధినేత ఉద్ధవ్ థాకరే చేసిన 'అధికార మార్పిడి', 'కాషాయ గుర్తింపు' వ్యాఖ్యలపై ఎన్డీయే కూటమి నేతలు తీవ్రంగా స్పందించారు. ఆయన మాటలను ప్రజలు ఎప్పటికీ అంగీకరించరని, తిరస్కరించడం ఖాయమని స్పష్టం చేశారు. ముంబైలోని చరిత్రాత్మక ఛత్రపతి శివాజీ మహారాజ్ పార్క్‌లో దసరా సందర్భంగా నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఉద్ధవ్ థాకరే ఈ వ్యాఖ్యలు చేశారు.దసరా ర్యాలీలో ఉద్ధవ్ థాకరే మాట్లాడుతూ.. తాము అధికార మార్పిడి కోసమే ఇక్కడకు వచ్చామని ప్రకటించారు. ప్రజా ప్రయోజనాలను విస్మరించిన ఏ ప్రభుత్వాన్నైనా మార్చాల్సిందేనని అన్నారు. "కాషాయం మా గుర్తింపు. దానిని ఎవరూ మా నుంచి దొంగిలించలేరు. ఈ పవిత్ర కాషాయ పతాకాన్ని మహారాష్ట్ర అసెంబ్లీపైనే కాకుండా, ఢిల్లీ పీఠంపై కూడా ఎగరేయాలి" అని ఉద్ఘాటించారు.ఉద్ధవ్ థాకరే వ్యాఖ్యలపై ఎన్డీయే నేతలు తీవ్రస్థాయిలో ఎదురుదాడికి దిగారు. బీజేపీ ఎమ్మెల్యే రామ్ కదమ్ మాట్లాడుతూ "ఉద్ధవ్ ప్రసంగంలో 'ఆపరేషన్ టైగర్ 3' భయం స్పష్టంగా కనిపించింది. హిందుత్వాన్ని వదిలిపెట్టాననే పశ్చాత్తాపం ఆయన మాటల్లో కొట్టొచ్చినట్లు కనపడింది. అందుకే పదేపదే కాషాయం అనే పదాన్ని, ఛత్రపతి శివాజీ మహారాజ్ పేరును ఉచ్ఛరించారు" అని అన్నారు. సనాతన ధర్మాన్ని కించపరుస్తూ, కాషాయానికి ఉగ్రవాదాన్ని ముడిపెట్టే రాహుల్ గాంధీతో చేతులు కలపడం, అఫ్జల్ గురును కీర్తించే ఉమర్ ఖలీద్ వంటి వారికి మద్దతివ్వడం ఉద్ధవ్ థాకరే ద్వంద్వ వైఖరికి నిదర్శనమని రామ్ కదమ్ విమర్శించారు.శివసేన అధికార ప్రతినిధి షైనా ఎన్సీ స్పందిస్తూ, "ఉద్ధవ్ 'స్కార్ఫ్ ధరించే' హిందుత్వం వద్దంటున్నారు. కానీ 2019లో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్నప్పుడు 'టోపీ ధరించే' హిందుత్వాన్ని స్వీకరించారు కదా?" అని ప్రశ్నించారు. "బాలాసాహెబ్ థాకరే గర్వంగా హిందువులమని చెప్పమన్నారు. కానీ ఉద్ధవ్ మాత్రం గర్వంగా అధికార మార్పిడి కోసం పనిచేయాలని చెబుతున్నారు. ఒకరిది నిజమైన హిందుత్వం అయితే, మరొకరిది నకిలీ సెక్యులరిజం" అని ఆమె తెలిపారు..

# 2029 డిసెంబర్ 31 నాటికి భారత్‌ను డ్రగ్స్ రహిత దేశంగా మార్చమే మా లక్ష్యం



**న్యూ ఢిల్లీ :** : 2029 డిసెంబర్ 31 నాటికి భారత్‌ను మాదకద్రవ్యాల రహిత దేశంగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. రానున్న మూడేళ్ల పాటు ఉమ్మడిగా పోరాడి మాదకద్రవ్యాల మహమ్మారిని దేశం నుంచి తరిమికొట్టాలని అమిత్ షా పిలుపునిచ్చారు. డ్రగ్స్ వల్ల భవిష్యత్ తరాలు నాశనం కావడమే కాకుండా దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటోందని తెలిపారు. దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే సంస్థలకు కూడా డ్రగ్స్ అక్రమ రవాణా ద్వారా ఆర్థిక సాయం అందుతోందని పేర్కొన్నారు. దిల్లీలో బుధవారం నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు."కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఒక నిర్ణయం తీసుకుంది. 2026 సంవత్సరంలో మిగిలిన భాగం, 2027, 2028, 2029 ఈ మూడున్నరేళ్లలో డ్రగ్స్ వ్యతిరేకంగా ఒక ఉమ్మడి పోరాటం చేసి, 2029 డిసెంబర్ 31 నాటికి దేశానికి డ్రగ్స్ సమస్య నుంచి విముక్తి కలిగిస్తాం. ఇది మనకు అత్యంత ముఖ్యమైన లక్ష్యం. మూడు హాట్‌స్పాట్‌లను ఎదుర్కోవడం కంటే కూడా ఇది ఎంతో ముఖ్యమైంది. ఎందుకంటే డ్రగ్స్ సమస్య మన భావి తరాలను డొల్లగా మారుస్తుంది. ఆర్థిక వ్యవస్థపై అనవసరమైన భారాన్ని మోపుతుంది. దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే సంస్థలకు ఆర్థిక సహాయం అందించ`డం కూడా ఈ డ్రగ్స్ దందా నుంచే జరు గుతుంది."మాదకద్రవ్యాల సమస్య కేవలం వ్యక్తులకు సంబంధించినది మాత్రమే కాదని, అది దేశ భవిష్యత్తుపైనా ప్రభావం చూపుతు ందని అమిత్ షా అన్నారు. అందువల్ల మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టడం జాతీయ భద్రతకు కూడా కీలకమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా 'డ్రగ్స్‌పై పోరాటం' అనే థీమ్‌తో చేపట్టిన భారీ మోటార్ సైకిల్ ర్యాలీని అమిత్ షా జెండా ఊపి ప్రారంభించారు. తొమ్మిది రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన సుమారు 90 మంది పోలీసులతో కూడిన రైడర్లు ఇందులో పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహనను పెంచడమే ఈ కార్యక్రమం ఉద్దేశం. ఈ ర్యాలీలో పాల్గొనే రైడర్లు అక్టోబర్ 31న గుజరాత్‌లోని ఏక్తా నగర్‌లో నిర్వహించే ఏక్తా పరేడ్‌లో పాల్గొంటారని అధికారిక ప్రకటన తెలిపింది. జమ్మూకశ్మీర్, లద్దాఖ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఉత్తర్‌ప్రదేశ్, పంజాబ్, హరియాణా, చండీగఢ్, దిల్లీ ప్రాంతాలతో పాటు పలు కేంద్ర సాయుధ పోలీసు బలగాలు, ఇతర కేంద్ర పోలీసు సంస్థల సిబ్బంది ఈ కార్యక్రమంలో భాగమయ్యారు.అలాగే దేశంలో దశాబ్దాలుగా కొనసాగిన నక్సలిజాన్ని 2026 మార్చి 31 నాటికి నిర్మూలించామని అమిత్ షా పేర్కొన్నారు. ఈ పోరాటంలో ఛత్తీస్‌గఢ్ పోలీసులు, కేంద్ర సాయుధ పోలీసు బలగాలు, కేంద్ర రిజర్వ్ పోలీసు దళం (సీఆర్‌పీఎఫ్), దాని కోబ్రా బెటాలియన్ కీలక పాత్ర పోషించాయని ప్రశంసించారు. భద్రతా బలగాల త్యాగాలు, అంకితభావం వల్లే ఈ లక్ష్యాన్ని సాధించగలిగామని అన్నారు. 1981 నుంచి 2026 మార్చి మధ్య నక్సలిజానికి సంబంధించిన హింసాకాండలో 3,600 మందికి పైగా భద్రతా సిబ్బంది, సుమారు ఉంటుందని పేర్కొన్నారు. ఐదు దశాబ్దాలుగా కొనసాగిన నక్సలిజం సమస్యను అధిగమించి దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగడానికి భద్రతా సిబ్బంది చేసిన త్యాగాలు పునాది వేశాయని అమిత్ షా అన్నారు. అమరుల కుటుంబాల త్యాగాలను యావత్ దేశం గుర్తిస్తుందని, వారికి ప్రగాఢ కృతజ్ఞతలు తెలుపుతోందని పేర్కొన్నారు.

# సీజేపీ నేతల పిటిషన్.. ఫ్రాన్స్ అల్లర్లను ప్రస్తావించిన ఢిల్లీ హైకోర్టు




**న్యూఢిల్లీ:** జ్యుడీషియల్ కస్టడీ పొడిగింపును సవాలు చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నేతలు సౌరవ్ దాస్, ఆశుతోష్ రాంకా ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ అంశంపై నేడు విచారణ సందర్భంగా న్యాయస్థానం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. నిరసనకు పోలీసు అనుమతుల వెనకున్న ఉద్దేశం నిరసనకారులను అడ్డుకోవడం మాత్రమే కాదని జస్టిస్ సుబ్రహ్మణ్యం నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. నిరసనల సందర్భంగా అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకూడదన్న లక్ష్యం కూడా ఉందని పేర్కొంది. అక్టోబర్ 13న జంతర్‌మంతర్ వద్ద నిరసన తెలిపేందుకు సీజేపీ నేతలు సౌరవ్ దాస్, ఆశుతోష్ రాంకా ప్రయత్నించడంతో వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆ సందర్భంగా సోమవారం వరకూ తమకు విధించిన జ్యుడీషియల్ కస్టడీని బుధవారం వరకూ మళ్లీ పొడిగించడాన్ని దాస్, రాంకా కోర్టులో సవాలు చేశారు.పిటిషన్లపై విచారణ సమయంలో న్యాయస్థానం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. జంతర్‌మంతర్ నిరసనలకు వేదిక కాదని ప్రభుత్వం ప్రకటించాక అక్కడకు దాస్, రాంకా ఎందుకు వెళ్లాల్సి వచ్చిందని కోర్టు ప్రశ్నించింది. 'బారికేడ్ల ఏర్పాటు వెనుక ఒక లక్ష్యం ఉంది. మీరు వాటిని లెక్కచేయక ముందుకు వెళితే మిగతా వారూ అలాగే చేసే అవకాశం ఉంది. అలాంటి వారిని మీరు అదుపు చేయలేకపోవచ్చు' అని పేర్కొంది.'ఇలాంటి పరిస్థితులను మనం విదేశాల్లో చూస్తున్నాము. మొదట విద్యార్థుల సారథ్యంలో మొదలైన నిరసనలు చివరకు తీవ్ర రూపం దాల్చాయి. భవనాలకు నిప్పు పెట్టడాలు, షాపుల్లో లూటీలు జరుగుతున్నాయి. ఇలాంటివి జరగకుండా ఉండేందుకే పోలీసు అనుమతులు ఉన్నాయి. వేరెవరైనా ఈ నిరసనల్లో చేరి మీ పేరు చెడగొట్టకుండా ఉండేందుకు పోలీసుల అనుమ తులు ఉపయోగపడ తాయి' అని కోర్టు పేర్కొంది. ఇక డీనో టిఫై చేసిన ప్రాంతంలో నిరసన చేపట్టిన వారిపై ఏ స్థాయిలో చర్యలు తీసుకోవాలనే అంశాన్ని తదుపరి పరిశీలిస్తామని కూడా కోర్టు తెలిపింది. ఈ సందర్భంగా దాస్, రాంకాల వయస్సులను అడిగి తెలుసుకున్న న్యాయస్థానం ఏయే వయసుల వారిని జెన్ జీ, మిలీనియల్స్‌గా పిలుస్తారని సరదాగా ప్రశ్నించింది.

# మీరు జెన్ జీ కాదు: సీజేపీ నేతలతో ఢిల్లీ హైకోర్టు ఆసక్తికర వ్యాఖ్యలు




**న్యూఢిల్లీ:** కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నేతలు సౌరవ్ దాస్, అశుతోష్ రంకా తమ జ్యుడీషియల్ కస్ట డీ పొడిగింపును సవాలు చేస్తూ ఢిల్లీ హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను బుధవారం వెనక్కి తీసుకున్నారు. ప్రత్యామ్నాయ న్యాయపరమైన మార్గాలు అందుబాటులో ఉండగా నేరుగా హైకోర్టును ఎందుకు ఆశ్రయించారని ధర్మాస నం ప్రశ్నించడంతో వారు ఈ నిర్ణయం తీసుకు న్నారు.జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపిన కేసులో అరెస్టయిన సౌరవ్ దాస్ (27), అశుతోష్ రంకా (32) జ్యుడీషియల్ కస్టడీని స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ అక్టోబర్ 19న మరో రెండు రోజులు పొడిగిం చారు. ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ వారు హైకోర్టును ఆశ్రయిం చారు.ఈ పిటిషన్‌పై విచారణ సందర్భంగా న్యా య రు. పిటిషనర్ల వయసు గురించి న్యాయవాది చెప్పగా, 'అయితే మీరు జెన్ జీ కాదు' అని అన్నారు. రివిజన్ పిటిషన్ వేసే అవకాశం ఉన్న ప్పుడు, ఆర్టికల్ 226 కింద నేరుగా హైకోర్టుకు రావడంపై ఆయన ప్రశ్నించారు. "ఈ పిటిషన్‌ను ఉపసంహరించుకుని, మేజిస్ట్రేట్ కోర్టులో విచారణ ఫలితం కోసం వేచి చూడటం మంచిది" అని ధర్మాసనం సూచించింది. హైకోర్టు సూచనను పరిగణనలోకి తీసుకున్న పిటిషనర్లు తమ పిటిషన్‌ను ఉపసంహరిం చుకున్నారు. దీంతో వారి పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది.

# మా దేశంలో అస్థిరతకు భారత్ కుట్ర: అజిత్ దోభాల్‌పై పాకిస్థాన్ ఆరోపణలు

**న్యూఢిల్లీ:** భారత్ తమ దేశంలో అస్థిరతను సృష్టించేందుకు ఉగ్రవాదాన్ని ఒక విధానంగా ఉపయోగిస్తోందని పాకిస్థాన్ తీవ్ర ఆరోపణలు చేసింది. లండన్‌లోని ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ స్ట్రాటజిక్ స్టడీస్ (ఐఐఎస్ఎస్)లో జరిగిన ఓ కార్యక్రమంలో పాకిస్థాన్ నేషనల్ కమాండ్ అథారిటీ సలహాదారు, రిటైర్డ్ లెఫ్టినెంట్ జనరల్ మజర్ జమిల్ ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. అక్టోబర్ 13న ఆయన చేసిన ప్రసంగానికి సంబంధించిన పూర్తి వివరాలు, రికార్డింగ్ తాజాగా బయటకు రావడంతో ఈ అంశం మరోసారి చర్చనీయాంశమైంది."దక్షిణాసియాలో అణు నిరోధకత, వ్యూహాత్మక స్థిరత్వం" అనే అంశంపై ప్రసంగించిన మజర్ జమిల్.. భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోభాల్‌ను ప్రస్తావిస్తూ "దోభాల్ డాక్ట్రిన్"ను అమలు చేస్తూ పాకిస్థాన్‌ను బలహీనపరిచేందుకు భారత్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. తెహ్రీక్–ఏ–తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ), బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) వంటి ఉగ్రవాద సంస్థలకు భారత్ మద్దతిస్తోందని ఆయన ఆరోపణలు చేశారు. 1971 బంగ్లాదేశ్ యుద్ధ సమయంలో ముక్తి వాహినికి, 1980లలో ఎల్టీటీఈకి భారత్ మద్దతు ఇచ్చిందని, అలాగే 2001–2014 మధ్య ఆఫ్ఘనిస్థాన్–పాకిస్థాన్ సరిహద్దులో అనేక కాన్సులేట్లను నడిపిందని ఆయన చారిత్రక ఉదాహరణలను ప్రస్తావించారు.

# భారత్‌తో కీలక అంశాల్లో అసాధారణ ఏకాభిప్రాయం



**న్యూఢిల్లీ:** భారత్, అమెరికా మధ్య కొన్ని అంశాల్లో విభేదాలు ఉన్నప్పటికీ.. రెండు దేశాల జాతీయ ప్రయోజనాలకు సంబంధించిన కీలక విషయాల్లో అసాధారణ ఏకాభిప్రాయం ఉందని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో అన్నారు. ప్రపంచ రాజకీయాలు, వాణిజ్యం, సాంకేతిక పరిజ్ఞానం, భద్రత వంటి అంశాల్లో ఇరు దేశాల భాగస్వామ్యం 21వ శతాబ్దపు ప్రపంచ గతిని ప్రభావితం చేయగలదని పేర్కొన్నారు. ముంబైలో మంగళవారం నిర్వహించిన 'ఫ్రీడమ్ 250' కార్యక్రమంలో పాల్గొన్న రూబియో ఈ వ్యాఖ్యలు చేశారు.

భారత్ వంటి భారీ దేశంతో అమెరికాకు ఉన్న సంబంధాలు ఎంతో కీలకమని, కొన్ని అంశాల్లో విభేదాలు ఉన్నంత మాత్రాన మొత్తం భాగస్వామ్యాన్ని తక్కువగా అంచనా వేయకూడదని రూబియో అభిప్రాయపడ్డారు. భారత్ శక్తిమంతమైన, ప్రభావవంతమైన, అభివృద్ధి చెందిన దేశమని రూబియో ప్రశంసించారు. అమెరికాకు భారత్ బలమైన భౌగోళిక రాజకీయ భాగస్వామి అని పేర్కొన్నారు. వ్యక్తిగత గౌరవం, ప్రజాస్వామ్య సూత్రాలు, చట్టబద్ధ పాలన వంటి అంశాల్లో రెండు దేశాలకు ఉమ్మడి విలువలు ఉన్నాయని చెప్పారు. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం ఖరారుకు ఇరు దేశాలు దగ్గరగా ఉన్నాయని రూబియో తెలిపారు. పరిష్కరించాల్సిన కొన్ని అంశాలు మాత్రమే మిగిలి ఉన్నాయని చెప్పారు .ఏ రెండు దేశాలూ ప్రతి అంశంలోనూ ఒకే అభిప్రాయంతో ఉండలేవని రూబియో అంగీకరించారు . అయితే, జాతీయ ప్రయోజనాలను ప్రభావితం చేసే ప్రధాన అంశాల్లో భారత్, అమెరికా మధ్య ఉన్న సారూప్యతే తమ సంబంధాలకు బలమని స్పష్టం చేశారు. కాగా, ప్రపంచ వ్యవస్థలో మార్పులు చోటుచేసుకుంటున్న ప్రస్తుత పరిస్థితుల్లో వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధనం, రక్షణ, సాంకేతిక రంగాల్లో పరస్పర సహకారాన్ని పెంచుకోవడం కీలకమని ఇరు దేశాలు భావిస్తున్నాయి. రాబోయే రోజుల్లో వాణిజ్య ఒప్పందం, వ్యూహాత్మక భాగస్వామ్యంపై జరిగే చర్చలు భారత్–అమెరికా సంబంధాల భవిష్యత్తును నిర్ణయించనున్నాయి.

## మీకు తగిన గణపతి స్వరూపం ఏంటో తెలుసా? ఏ నక్షత్రం వారు ఏ గణపతిని ఆరాధించాలి?




సమ్మరీ:గణపతిని ఆరాధించేటప్పుడు నక్షత్రానికి అనుగుణంగా ఆయా స్వరూపాలను పూజిస్తే శుభ ఫలితాలు శీఘ్రంగా లభిస్తాయని శాస్త్రం చెబుతోంది. ఏ నక్షత్రం వారు ఏ గణపతి స్వరూపాన్ని ఆరాధించాలో ఇప్పుడు తెలుసు కుందాం.హిందూ సంప్రదాయంలో గణపతిని ఆటంకాలను తొలగించే విఘ్నేశ్వరునిగా, జ్ఞానానికి, బుద్ధికి అధిపతిగా భావిస్తారు. ఏదైనా పనైనా, పూజైనా మొదలుపెట్టే ముందు మొదటి పూజ గణపతికే చేస్తారు కాబట్టి ఆయనను ప్రథమపూజ్యుడు అని పిలుస్తారు. అసలు గణనాథుని పూజించని వారంటూ ఉండరు. అయితే గణపతిని ఆరాధించేటప్పుడు కొన్ని విషయాలు పరిగణలోకి తీసుకుని ఆరాధించడ ం వలన శుభ ఫలితాలు శీఘ్రంగా లభిస్తాయని తెలుస్తోంది. ఈ విషయం గురించి మరింత విపులంగా తెలుసుకుందాం.

గణపతి ఆరాధనలో ముఖ్యమైన విషయం వేద జ్యోతిష్య శాస్త్రం ప్రకారం మనకు మొత్తం 27 నక్షత్రాలు, 12 రాశులు ఉన్నాయి. ప్రారంభించిన పనుల్లో విఘ్నాలు తొలగడం కోసం, శుభ ఫలితాలు వేగంగా పొందడం కోసం గణనాథుని పూజించాలని శాస్త్రం చెబుతోంది. అయితే గణేశా పురాణం ప్రకారం 32 గణేశా స్వరూపాలు ఉన్నాయని తెలుస్తోంది. ఏ నక్షత్రంలో జన్మించిన వారు ఏ గణపతి ం మంచిదో ఇప్పుడు చూద్దాం.

నక్షత్రం ఆధారిత గణపతి ఆరాధన -- ఒక తాత్విక విశ్లేషణ!

హిందూ సంస్కృతిలో, నక్షత్రాలు కేవలం ఖగోళ వస్తువులు మాత్రమే కాదు, అవి మానవ జీవితంపై ప్రభావం చూపే శక్తి కేంద్రాలుగా పరిగణించబడతాయి. ప్రతి నక్షత్రం ఒక ప్రత్యేకమైన శక్తిని, స్వభావాన్ని కలిగి ఉంటుంది. ఈ శక్తులను సమతుల్యం చేసుకోవడానికి, ప్రతి నక్షత్రానికి ఒక దైవ స్వరూపాన్ని అనుసంధానం చేశారు. గణపతి వివిధ రూపాలను ధరించడానికి కారణం ఇదే. ఆయనలోని ప్రతి రూపం ఒక ప్రత్యేకమైన శక్తిని కలిగి ఉంటుంది, అది ఆయా నక్షత్రాల ప్రభావాన్ని నియంత్రించడానికి తోడ్పడుతుంది. ఈ సందర్భంగా ఏ నక్షత్రం వారు ఏ గణపతి స్వరూపాన్ని ఆరాధించడం మంచిదో చూద్దాం.

అశ్విని – ద్విముఖ గణపతి:
నక్షత్రాలలో మొదటిదైన అశ్విని నక్షత్ర జాతకులు వేగంగా, కొత్త ఆలోచనలతో ముందుకు వెళ్లే స్వభావాన్ని కలిగి ఉంటారు. ద్విముఖ గణపతి రెండు దిశల నుంచి వచ్చే సమస్యలను పరిష్కరించగలడు. అందుకే అశ్విని నక్షత్రం వారు ద్విముఖ గణపతి ఆరాధన వల్ల వేగంగా నిర్ణయాలు తీసుకోవడంలో ఉన్న అడ్డంకులు తొలగుతాయి.

భరణి – సిద్ధ గణపతి:
భరణి నక్షత్ర జాతకులు కష్టపడి పని చేసే స్వభావాన్ని కలిగి ఉంటారు. వీరు సిద్ధ గణపతి ఆరాధన వల్ల, చేసే పనుల్లో విజయం, కార్యసిద్ధిని వేగంగా పొందుతారు.

కృత్తిక – ఉచ్ఛిష్ఠ గణపతి:
కృత్తిక నక్షత్ర జాతకులు చాలా శక్తివంతమైన, అగ్ని తత్వాన్ని కలిగి ఉంటారు. వీరు ఉచ్ఛిష్ఠ గవల్ల సంపదలు, అభీష్టసిద్ధిని పొందుతారు.

రోహిణి – విఘ్న గణపతి:
రోహిణి నక్షత్ర జాతకులు సృజనాత్మకతకు ప్రతీకగా ఉంటారు. కొత్త విషయాలు తెలుసుకోవడం పట్ల ఆసక్తి కలిగి ఉంటారు. వీరు విఘ్న గణపతిని ఆరాధించడం వలన సృజనాత్మక పనుల్లో ఎదురయ్యే అడ్డంకులు తొలగిపోతాయి.

మృగశిర – క్షిప్ర గణపతి:
మృగశిర నక్షత్ర జాతకులు చురుకుదనం కలిగి ఉంటారు. క్షిప్ర గణపతి ఆరాధన వల్ల వారి చురుకుదనాన్ని ఆటంకంగా లేకుండా పనులు వేగంగా, ఎలాంటి జాప్యం లేకుండా పూర్తవుతాయి.

ఆరుద్ర – హేరంబ గణపతి:
ఆరుద్ర నక్షత్ర జాతకులు తీవ్రమైన, లోతైన ఆలోచనలు కలిగిఉంటారు. వీరు హేరంబ గణపతిని ఆరాధించడం వల్ల ధైర్యం, ఆత్మవిశ్వాసం పెరుగుతాయి.

పునర్వసు – లక్ష్మి గణపతి:
పునర్వసు నక్షత్ర జాతకులు దేనినైనా పునరుద్ధరించే శక్తి కలిగి ఉంటారు. వీరు లక్ష్మి గణపతిని ఆరాధించడం వల్ల సంపద, అదృష్టం, శ్రేయస్సు పొందుతారు.

పుష్యమి – మహా గణపతి:
పుష్యమి నక్షత్ర జాతకులు పోషణ భారాన్ని స్వీకరించే వారు, అభివృద్ధి మార్గంలో పయనించే వారై ఉంటారు. వీరు మహా గణపతిని ఆరాధించడం వలన వీరి అన్ని కోరికలు రి, ఆత్మవిశ్వాసం పెరుగుతుంది.

ఆశ్లేష – విజయ గణపతి:
ఆశ్లేష నక్షత్ర జాతకులు జ్ఞానవంతులై, అంతర్దృష్టిని కలిగిఉంటారు. వీరు విజయ గణపతిని ఆరాధించడం వలన చేపట్టిన ప్రతి పనిలో విజయం సాధిస్తారు.

మఖ – నృత్య గణపతి:
మఖ నక్షత్ర జాతకులు నాయకత్వ లక్షణాలు కలిగి ఉంటారు. ఈ జాతకులు నృత్య గణపతిని ఆరాధించడం వలన వీరి జీవితం ఆనందంగా, ఉత్సాహంగా సాగిపోతుంది.

పుబ్బ – ఊర్ధ్వ గణపతి:
పుబ్బ నక్షత్ర జాతకులు సంతోషవంతులై ఉంటారు. వీరు ఊర్ధ్వ గణపతిని ఆరాధించడం వలన వీరి జీవితం ఉన్నత స్థాయికి చేరుతుంది.

ఉత్తర – ఏకాక్షర గణపతి:
ఉత్తర నక్షత్ర జాతకులు స్థిరత్వం కలిగి ఉండి, ఎల్లప్పుడు విజయకాంక్ష కలిగి ఉంటారు. వీరు ఏకాక్షర గణపతిని ఆరాధించడం వలన ఏకాగ్రత, జ్ఞానం పెరుగుతాయి.

హస్త – వరద గణపతి:
హస్త నక్షత్ర జాతకులు క్రియాశక్తి, ప్రతిభకు ప్రతీకగా ఉంటారు. వీరు వరద గణపతిని ఆరాధించడం వలన వీరి కోరికలు తీరి, గణనాథుని ఆశీస్సులు లభిస్తాయి.

చిత్త – త్ర్యక్షర గణపతి:
చిత్త నక్షత్ర జాతకులు సృజనాత్మకత, కళాత్మకత కలిగి ఉంటారు. వీరు త్ర్యక్షర గణపతిని ఆరాధించడం వలన వీరి కళా నైపుణ్యాలు . సత్కారాలు అందుకుంటారు.

స్వాతి – క్షిప్రసాద గణపతి:
స్వాతి నక్షత్ర జాతకులు స్వతంత్ర స్వభావంతో పాటు, కొంత కోప స్వంభావాన్ని కూడా కలిగి ఉంటారు. వీరు క్షిప్రసాద గణపతిని ఆరాధించడం వలన పనులు వేగంగా పూర్తి అవుతాయి. కోరికలు త్వరగా నెరవేరుతాయి.

విశాఖ – హరిద్ర గణపతి:
విశాఖ నక్షత్ర జాతకులు స్వయం శక్తి, లక్ష్య సాధకులుగా ఉంటారు. వీరు హరిద్ర

## కవాసకి నుంచి మరో ప్రీమియం మోటార్‌సైకిల్- ధర ఎంతంటే?



: ప్రీమియం టూ-వీలర్ తయారీ సంస్థ కవాసకి ఇండియా భారత్?లో "2027 కవాసకి 1100" మోడల్?ను లాంఛ్ చేసింది. దీని ధరను రూ. 12.79 లక్షల (ఎక్స్-షోరూమ్)గా నిర్ణయించింది. దేశవ్యాప్తంగా ఉన్న కంపెనీ షోరూమ్‌లలో దీని బుకింగ్స్ ప్రారంభమయ్యాయి. 2027 కవాసకి 1100 పవర్?ట్రెయిన్: కంపెనీ ఈ మోడల్?లో ఎటువంటి యాంత్రిక మార్పులు చేయలేదు. ఈ 'సూపర్-నేకెడ్' మోటార్‌సైకిల్ అన్ని విధాలుగా దాని మునుపటి వెర్షన్‌నే పోలి ఉంటుంది. ఇందులో అదే 1099ఏఏ, లిక్విడ్-కూల్డ్, ఇన్‌లైన్ 4-సిలిండర్ ఇంజిన్‌ను కొనసాగించారు. ఈ ఇంజిన్ 136ష్ట్రజూ పవర్, 113చీఏ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది.ఇదే ఇంజిన్?ను ఇటీవల అప్డేట్ చేసిన అడ్వంచర్ టూరర్ "కవాసకి వెర్సిస్ 1100"లోనూ ఉపయోగించారు. అయితే దీని ట్యూనింగ్?లో స్వల్ప తేడా ఉంది. వెర్సిస్ 1100లో ఈ ఇంజిన్ 135ష్ట్రజూ పవర్, 112చీఏ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది.2027 కవాసకి 1100 హార్డ్?వేర్: ఈ మోటార్‌సైకిల్ హార్డ్‌వేర్ విషయానికి వస్తే, ఇందులో ట్యూబ్యులర్ డైమండ్ ఛాసిస్ ఉంది. ముందు భాగంలో 120ఏఏ ట్రావెల్‌తో 41ఏఏ ఖూణ ఫోర్కులు, వెనుక భాగంలో 136ఏఏ ట్రావెల్‌తో బ్యాక్-లింక్ మోనోషాక్ ఉన్నాయి. ఖూణ ఫోర్కుల్లో కంప్రెషన్, రీబౌండ్ అడ్జస్ట్‌మెంట్లు ఉండగా, మోనోషాక్‌లో ప్రీలోడ్, రీబౌండ్ సర్దుబాటు సౌకర్యాలు ఉన్నాయి.బ్రేకింగ్ కోసం, బైక్ ముందువైపు 310ఏఏ డ్యూయల్ కవాసకి-బ్రాండెడ్ బ్రెంబో డిస్క్?లు, వెనుకవైపు 260ఏఏ సింగిల్ డిస్క్ ఉన్నాయి. 1100లో 5-అంగుళాల ఖీ డిస్‌ప్లే, బై-డైరెక్షనల్ క్విక్‌షిఫ్టర్, మూడు స్థాయిల కార్నరింగ్ ట్రాక్షన్ కంట్రోల్, డ్యూయల్-ఛానల్ ాబాదీూ, క్రూయిజ్ కంట్రోల్, స్మార్ట్‌ఫోన్ కనెక్టివిటీ వంటి అనేక రైడర్ సహాయక ఫీచర్లు ఉన్నాయి.కెర్బ్ వెయిట్ 220 కేజీలు అయినప్పటికీ, అన్ని రకాల రోడ్లపై చాలావరకు బైక్‌ను సులభంగా నియంత్రించవచ్చని కంపెనీ



చెబుతోంది.మార్కెట్లో దీని ప్రత్యర్థులు: దీని ధర రేంజ్?లో ఈ మోటార్‌సైకిల్ రూ. 13.29 లక్షల ధర కలిగిన "హోండా జదీ1000 హార్నెట్ ్రూ" వంటి మోడళ్లతో తలపడనుంది. మరోవైపు, దీని కంటే చిన్నదైన "కవాసకి 900" రూ. 9.99 లక్షలకే అందుబాటులో ఉంది.ఇదిలా ఉండగా కంపెనీ ఇటీవలే తన -సిరీస్‌లో "కవాసకి 300" పేరుతో మరో సరికొత్త మోడల్‌ను ఆవిష్కరించింది. దీన్ని నింజా 300 ఆధారంగా రూపొందించారు. భారత మార్కెట్‌లో ఈ మోటార్‌సైకిల్ కంపెనీ -సిరీస్?లో ఎంట్రీ-లెవల్ మోడల్‌గా నిలవనుంది. దీని మొత్తం డిజైన్‌ను 900 నుంచి తీసుకున్నప్పటికీ, ఇది క్లాసిక్ స్ట్రీట్‌ఫైటర్ లుక్‌లో వస్తోంది. ఈ బైక్‌లో నిటారుగా కూర్చునే రైడింగ్ పొజిషన్, 900 నుంచి స్ఫూర్తి పొందిన స్టైలింగ్, అప్‌డేట్ చేసిన ఇన్‌స్ట్రుమెంట్ కన్సోల్ వంటి ప్రత్యేకతలు ఉన్నాయి.ఈ మోటార్‌సైకిల్‌లో 17-లీటర్ల ఫ్యూయల్ ట్యాంక్ ఉంది. ఇది కొత్త కవాసకి 1100 సుదూర ప్రయాణాలు చేయడానికి వీలు కల్పిస్తుంది. దీని

కెర్బ్ వెయిట్ 220 కేజీలు అయినప్పటికీ, అన్ని రకాల రోడ్లపై చాలావరకు బైక్‌ను సులభంగా నియంత్రించవచ్చని కంపెనీ చెబుతోంది.మార్కెట్లో దీని ప్రత్యర్థులు: దీని ధర రేంజ్?లో ఈ మోటార్‌సైకిల్ రూ. 13.29 లక్షల ధర కలిగిన "హోండా జదీ1000 హార్నెట్ ్రూ" వంటి మోడళ్లతో తలపడనుంది. మరోవైపు, దీని కంటే చిన్నదైన "కవాసకి 900" రూ. 9.99 లక్షలకే అందుబాటులో ఉంది.ఇదిలా ఉండగా కంపెనీ ఇటీవలే తన -సిరీస్‌లో "కవాసకి 300" పేరుతో మరో సరికొత్త మోడల్‌ను ఆవిష్కరించింది. దీన్ని నింజా 300 ఆధారంగా రూపొందించారు. భారత మార్కెట్‌లో ఈ మోటార్‌సైకిల్ కంపెనీ -సిరీస్?లో ఎంట్రీ-లెవల్ మోడల్‌గా నిలవనుంది. దీని మొత్తం డిజైన్‌ను 900 నుంచి తీసుకున్నప్పటికీ, ఇది క్లాసిక్ స్ట్రీట్‌ఫైటర్ లుక్‌లో వస్తోంది. ఈ బైక్‌లో నిటారుగా కూర్చునే రైడింగ్ పొజిషన్, 900 నుంచి స్ఫూర్తి పొందిన స్టైలింగ్, అప్‌డేట్ చేసిన ఇన్‌స్ట్రుమెంట్ కన్సోల్ వంటి ప్రత్యేకతలు ఉన్నాయి.

## మొటిమల నుంచి వృద్ధాప్య ఛాయలను పోగొట్టే వరకు - పసుపు నూనెతో ఎన్నో బెనిఫిట్స్?!



'పసుపు' లేని ఇల్లు ఉండదంటే అతిశయోక్తి కాదు. భారతీయ సంస్కృతిలో దీనికి ప్రత్యేక స్థానమే ఉంది. ఇక దీని వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు అన్నీ ఇన్నీ కావు. అయితే, ఆరోగ్యానికే కాదు సౌందర్య పోషణలోనూ పసుపుది అగ్రస్థానమే. అయితే కేవలం పసుపు మాత్రమే కాదు దీని మొక్క వేళ్ల నుంచి తీసిన ఎసెన్షియల్ ఆయిల్ వల్ల కూడా ఎన్నో ప్రయోజనాలున్నాయంటున్నారు సౌందర్య నిపుణులు. అవేంటి? సౌందర్య పోషణలో ఈ నూనెను ఎలా ఉపయోగించాలి? అనే వివరాలు ఈ స్టోరీలో చూద్దాం.చర్మం తాజాగా: కొన్నిసార్లు చర్మం నిర్జీవంగా కనిపిస్తుంటుంది. ఇలాంటప్పుడు ఒకటిన్నర చెంచా ఆలివ్ ఆయిల్‌లో పసుపు వేళ్ల నుంచి తీసిన ఎసెన్షియల్ ఆయిల్‌ని ఒక్క చుక్క వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని చర్మంపై రాసుకుని మృదువుగా మర్దన చేసుకోవాలని, ఇలా రోజూ రాత్రి పడుకునే ముందు చేయడం వల్ల అలసిన చర్మం తిరిగి తాజాదనాన్ని సంతరించుకుంటుందని చెబుతున్నారు నిపుణులు.మొటిమల నుంచి: సీబమ్ ఉత్పత్తి పెరగడం వల్ల చర్మంపై ఎక్కువ నూనె ఉత్పత్తి అయ్యి జిడ్డుగా మారుతుందని, తద్వారా ముఖంపై మొటిమలు, మచ్చలు ఏర్పడతాయంటున్నారు నిపుణులు. అయితే సీబమ్? ఉత్పత్తిని క్రమబద్ధీకరించి.. జిడ్డుదనాన్ని తొలగించడంలో పసుపు నూనె కీలక పాత్ర పోషిస్తుందని, తద్వారా మొటిమల సమస్య తగ్గే అవకాశం ఉందని వివరిస్తున్నారు. ఎందుకంటే పసుపు వేళ్ల నుంచి తీసిన ఎసెన్షియల్ ఆయిల్‌లో యాంటీ మైక్రోబియల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలతోపాటు యాంటీ ఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉన్నాయని.. అవి మొటిమలు, మచ్చల్ని దూరం చేస్తాయంటున్నారు నిపుణులు.వృద్ధాప్య ఛాయలకు చెక్: ఈ నూనెలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయంటున్నారు నిపుణులు. దీని కోసం నాలుగు చెంచాల బాదం నూనెలో నాలుగు చుక్కల పసుపు ఎసెన్షియల్ ఆయిల్ వేసి బాగా కలపి.. ఈ మిశ్రమాన్ని సన్నని గీతలు, ముడతలు ఉన్నచోట అప్లై చేసి మృదువుగా మసాజ్? చేయాలంటున్నారు. ఈ చిట్కాను రోజూ రాత్రి పడుకునే ముందు పాటిస్తే చక్కటి ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు.కురులకు కూడా:పసుపు నూనె వల్ల చర్మానికే కాదు, కురులకు కూడా చక్కని ప్రయోజనాలు చేకూరతాయంటున్నారు నిపుణులు. చుండ్రుని నివారించడంతో పాటు జుట్టు రాలడాన్ని అరికట్టడంలోనూ ఇది సహాయపడుతుందని వివరిస్తున్నారు. అలాగే, దీనిలో యాంటీ ఫంగల్ గుణాలు ఉండడం వల్ల ఇవి కుదుళ్లలో ఎలాంటి ఇన్ఫెక్షన్లు రాకుండా కాపాడతాయని అంటున్నారు.ఈ జాగ్రత్తలు తప్పనిసరి: ఇన్ని ప్రయోజనాలు ఉన్న పసుపు నూనెను ఉపయోగించే ముందు కొన్ని జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలంటున్నారు సౌందర్య నిపుణులు. అవేంటంటే..ఈ నూనెను నేరుగా చర్మం లేదా కురులపై ని, కొబ్బరి, బాదం, జొజోబా వంటి నూనెలతో కలిపి మాత్రమే వినియోగించాలని సూచిస్తున్నారు.

ఈ నూనెను తక్కువ మోతాదులోనే ఉపయోగించాలని చెబుతున్నారు.ఈ నూనెను ఉపయోగించిన తర్వాత చర్మం చాలా సున్నితంగా తయారవుతుందని, కాబట్టి ఎండలోకి వెళ్లే వారు సన్‌స్క్రీన్ రాసుకోవడం మంచిదని సూచిస్తున్నారు.చివరగా.. ఈ నూనెను వాడే ముందు ఓసారి సౌందర్య నిపుణుల సలహా తీసుకోవడం, ప్యాచ్ టెస్ట్ చేసుకోవడం

## 'ఉదయాన్నే వేడి నీళ్లు' - అనేక ఆరోగ్య సమస్యలు ఉన్నాయంటున్న వైద్యులు!

ఉదయాన్నే వేడినీళ్లు తాగితే చాలు! ఇక అంతా ఆరోగ్యమే అనే అపోహ చాలా మందిలో ఉంది. నిజానికి వేడి నీళ్లతో ఆరోగ్యం కాన్సెప్ట్ సరైందేనా? ఎన్ని నీళ్లు తాగాలి? ఎప్పుడు తాగాలి అనే విషయాలు చూద్దాం



వేడి నీళ్లు తాగడం చాలా మందికి రోజువారీ నియమంగా మారిపోయింది. ఆ అలవాటు ఆరోగ్యానికి మంచిదే, కానీ, కొందరు అవగాహన లేక తాగుతున్నారు. దీని వల్ల అనేక సమస్యలు వచ్చే అవకాశం ఉందని వైద్యులు చెప్తున్నారుఎక్కువ వేడి ఉన్న నీరు, రోజంతా తాగితే ఆరోగ్య ప్రయోజనాలు చేకూరతాయన్న అపోహ పెరిగింది. కొవిడ్ తర్వాత ఈ అలవాటు ఎక్కువైంది. అందులో నుంచి బయటికి రావాలి. నీరు నోట్లో పోసుకోగానే నాలుక, లేదా పెదవులు కాలినట్లు, లేదా, మండినట్లు అనిపిస్తే అది తాగడానికి అనువైన ఉష్ణోగ్రత కాదని గ్రహించాలి.రోజంతా వేడినీరే తాగాల్సిన పనిలేదు. ఉదయం, రాత్రి భోజనం తర్వాత గోరు వెచ్చటి నీళ్లు తాగితే సరిపోతుంది. వేసవిలో అతిగా వేడినీరు తాగితే శరీరంలో ఉష్ణోగ్రత పెరిగే అవకాశం ఉంది. సాధారణంగా 50 నుంచి 60 డిగ్రీల కంటే ఎక్కువ వేడి ఉన్న నీటిని తాగకూడదు. గటగటా తాగేయడం కాకకుండా సిప్ చేస్తూ లేదా నెమ్మదిగా గుటకలు వేస్తూ తాగాలి.

నిరంతరం అతి వేడి నీరు తాగడం వల్ల గొంతు నుంచి కడుపులోకి వెళ్లే ఆహార వాహిక కణజాలం దెబ్బతింటుంది. దీంతో దీర్ఘకాలంలో గొంతు సంబంధింత సమస్యలు తలెత్తుతాయి. కడుపులో అల్సర్లు, గ్యాస్ సమస్యలు ఎక్కువ కావచ్చు. ద్రవాలను వడపోతే క్రమంలో మూత్రపిండాలపై అదనపు భారం పడుతుంది. అధిక వేడితో తాగితే నోటిలో సున్నితమైన పొరలు, నాలుక, చిగుళ్లు కాలే ప్రమాదం ఉంది. కణాలు దెబ్బతిని ఒక్కోసారి క్యాన్సర్?గా మారే అవకాశం ఉంది.

తాగే నీరు మరీ వేడిగా ఉండకూడదు. అలాగే అతిగా కూడా తాగకూడదు. సరైన ఉష్ణోగ్రతలో తీసుకున్నపుడే వేడి నీటి వల్ల పూర్తి ఆరోగ్యం చేకూరుతుంది.గోరు వెచ్చని నీరు తాగడం వల్ల జీర్ణ వ్యవస్థ చురుగ్గా పనిచేస్తుంది. తిన్న ఆహారం వేగంగా అరిగేందుకు, మలబద్ధకం సమస్య తగ్గడానికి సహాయ పడుతుంది.

శరీర ఉష్ణోగ్రత స్వల్పంగా పెరిగి చెమట పడుతుంది. దీంతో వ్యర్థాలు బయటికి వెళ్తాయి. జలుబు, గొంతునొప్పి, వైరల్ ఇన్?ఫెక్షన్లు ఉన్నపుడు వేడి నీరు తాగితే గొంతులో శ్లేష్మం కరిగి ఉపశమనం కలుగుతుంది.

గోరు వెచ్చటి నీరు రక్త నాళాలను విస్తరించేలా చేసి రక్త ప్రసరణను సులభంగా జరిగేలా చేస్తుంది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో గోరువెచ్చని నిమ్మరసం తాగడం వల్ల మెటబాలిజం వేగవంతమై కొవ్వు కరుగుతుంది.

# స్వాములకు బిక్ష ఏర్పాటు చేయటం పూర్వజన్మ సుకృతం



**కామవరపు కోట, అక్టోబర్ 21 :** స్థానిక వీరభద్ర స్వామి వారి ఆలయంలో మాలాధారణ చేసిన స్వాములకు గత పది సంవత్సరాలుగా బిక్ష ఏర్పాటు చేయటం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని శ్రీ వీరభద్ర స్వామి అన్నదాన కమిటీ ఫ్రెండ్ సర్కిల్ సభ్యులు పేర్కొన్నారు. బుధవారం స్వాములు బిక్షా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ భిక్ష కార్యక్రమం బుధవారం నుండి డిసెంబర్ మూడో తేదీ వరకు గురుస్వాములు, స్వాములు, దాతలు సహకారంతో నిర్వహించనున్నట్లు తెలిపారు. స్వాములకు భిక్ష ఏర్పాటు చేయటానికి ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి కూడా అన్నదాన కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. నియమనిష్టలతో మాలాధారణ చేసిన వారికి అన్న ప్రసాదం ఏర్పాటు చేయటం వారిలో ఉన్న భక్తి భావాన్ని తెలియచేస్తుందని అన్నదాన కమిటీ సభ్యుల సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ కోనేరు వెంకట సుబ్బారావు, మాజీ జెడ్పిటిసి కడిమి రమేష్, మాజీ ఉపసర్పంచులు నెక్కలపు సూర్యనారాయణ, మేడూరి రంగబాబు, టిడిపి నాయకులు నూతి రాటాలు, కోనేరు మోహన్, ఏలూరి హరి, సిపిఐ నాయకులు టీవీఎస్ రాజు పాల్గొని స్వాములకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. తొలిరోజు దాతలుగా తోకల ప్రసాద్, తోకల రాజేష్ కుటుంబ సభ్యులు వ్యవహరించారు. అన్నదాన కమిటీ సభ్యులు కడిపి పాపారావు, బొల్లు వెంకట సత్యనారాయణ, వీరమల్ల మధు, నండూరి ప్రభాకర్, తమ్మిశెట్టి సత్యనారాయణ, వాసు, నండూరి భాను, కానూరి సతీష్, మున్నంగి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేయాలి

- **పోలింగ్ స్టేషన్లు, స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ**



**నందిగామ: అక్టోబర్ 21, 2026 :** మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ సంబంధిత అధికారులను ఆదేశించారు. నందిగామ మున్సిపల్ పరిధిలోని పోలింగ్ స్టేషన్లు, స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాలను బుధవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. తొలుత నందిగామ జడ్పీ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్‌లను పరిశీలించిన కలెక్టర్, ఓటర్లు తమ పోలింగ్ బూత్‌లను సులభంగా గుర్తించేలా స్పష్టమైన సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం నందిగామ కె.వి.ఆర్. కళాశాలలో సిద్ధం చేస్తున్న స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్, స్ట్రాంగ్ రూముల్లోని కిటికీలను చెక్కలతో కాకుండా పూర్తిగా ఇటుకలతో మూసివేయాలని సూచించారు. కౌంటింగ్ కేంద్రాల్లోకి ప్రజలకు, సిబ్బందికి వేర్వేరు ప్రవేశ మార్గాలు ఏర్పాటు చేయడంతో పాటు, అవసరమైన సూచిక బోర్డులను స్పష్టంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి సమగ్ర శిక్షణ అందించాలని ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవోలను కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలకు తావులేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, రాజకీయ పార్టీల ప్రతినిధులకు, ప్రజలకు నియమావళిపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ పర్యటనలో నందిగామ ఆర్డీవో జి.అనిల్ కుమార్, మున్సిపల్ కమిషనర్ లోవరాజు, నందిగామ, చందర్లపాడు ఎంపీడీవోలు, నందిగామ రూరల్ సీఐ, సర్వే శాఖ అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# తిరుమలలో ఘనంగా శ్రీమలయప్పస్వామివారి పార్వేట ఉత్సవం



తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలము రుసటిరోజు నిర్వహించే సంప్రదాయ పార్వేట ఉత్సవం బుధవారం ఘనంగా జరిగింది. సాధారణంగా మకర సంక్రాంతి మరుసటిరోజైన కనుమ పండుగనాడు నిర్వహించే ఈ ఉత్సవాన్ని, అధికమాసం కారణంగా నిర్వహించిన నవరాత్రి బ్రహ్మోత్సవాల అనంతరం కూడా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. తిరుమలలో ఉదయం నుంచి భారీ వర్షం కురుస్తుండటంతో, శ్రీవారికి ప్రాతఃకాల ఆరాధన పూర్తయిన అనంతరం శ్రీమలయప్పస్వామివారిని తిరుచ్చిపై ఊరేగింపుగా వైభవోత్సవ మండపానికి తీసుకొచ్చారు. స్వామివారికి ఆరాధన, నివేదన, హారతి సమర్పించారు. పార్వేట ఉత్సవంలో భాగంగా శ్రీమలయప్పస్వామివారి తరఫున అర్చకులు బాణం సంధించి కొంతదూరం ముందుకు వెళ్లి తిరిగి వెనక్కి వచ్చారు. ఈ ప్రక్రియను మూడుసార్లు నిర్వహించారు. దుష్టశక్తులను శిక్షించి, భక్తులను రక్షించడమే పార్వేట ఉత్సవంలోని అంతరార్థమని అర్చకులు వెల్లడించారు.

# ఎన్నికల ప్రక్రియలో పీవో, ఏపీవోల పాత్ర కీలకం




- **ఎస్ఈసీ నిర్దేశించిన ప్రమాణాలతో విధులు నిర్వర్తించాలి**
- **శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి**
- **పీవో, ఏపీవోల శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**విజయవాడ, అక్టోబర్ 21, 2026 :** ఎన్నికల ప్రక్రియను సజావుగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడంలో ప్రిసైడింగ్ అధికారులు (పీవోలు), అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు (ఏపీవోలు) కీలక పాత్ర పోషిస్తారని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పేర్కొన్నారు.
స్థానిక సంస్థల రెండో సాధారణ ఎన్నికల సిబ్బంది శిక్షణలో భాగంగా బుధవారం తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో వీఎంసీ ఎన్నికల పీవో, ఏపీవోలకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పరిశీలించి కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) నిర్దేశించిన నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికల విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని సూచించారు. పోలింగ్‌కు ముందు, పోలింగ్ సమయంలో, ఆ తర్వాత నిర్వర్తించాల్సిన విధుల్లోని ప్రతి అంశంపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, శిక్షణలో వివరించిన విధివిధానాలపై క్షుణ్ణంగా అవగాహన ఏర్పరుచుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని సందేహాలను నివృత్తి చేసుకోవాలని, ఎన్నికల ప్రక్రియలో తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. పోలింగ్ బృందం సభ్యుల మధ్య పటిష్ట సమన్వయం ద్వారా ప్రక్రియను విజయవంతంగా ముగించవచ్చని పేర్కొన్నారు. శిక్షణలో భాగంగా బ్యాలెట్ బాక్సు, బ్యాలెట్ పేపర్, పోలింగ్ మెటీరియల్, ఓటింగ్ ప్రక్రియ, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎన్నికల చట్టాల అమలుతో పాటు నిర్వహించాల్సిన రిజిస్టర్లు, అందించాల్సిన నివేదికలపైనా పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఉదయం ఏడు గంటల నుంచి పోలింగ్ ముగిసే వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై క్షుణ్ణంగా వివరించారు. శిక్షణ కార్యక్రమంలో వీఎంసీ అడిషనల్ కమిషనర్ డా. డి.చంద్రశేఖర్, శిక్షణ కార్యక్రమాల నోడల్ అధికారి డా. డి. హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడలో తొలి ఏకగ్రీవం.. టీడీపీ అభ్యర్థి లలితా కిషోర్‌కు బొండా ఉమా అభినందనలు



**విజయవాడ:** నగరపాలక సంస్థ ఎన్నికల్లో 64వ డివిజన్ టీడీపీ అభ్యర్థి వీరమాచనేని లలితా కిషోర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రత్యర్థి అభ్యర్థులతో పాటు ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరించుకోవడంతో ఆమె ఎన్నిక ఏకగ్రీవమైంది. రిటర్నింగ్ అధికారి ఎన్నిక ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు లలితా కిషోర్‌ను అభినందించారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల్లో ఉన్న సానుకూలతకు ఈ ఏకగ్రీవ విజయం నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ డివిజన్ అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆమెకు సూచించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు.

# శ్రీవారి భక్తులకు అలర్ట్.. తిరుమలలో సిఫార్సు లేఖలు బంద్



శ్రీవారి దర్శనానికి వెళ్లే భక్తులకు అలర్ట్.! స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున తిరుమలలో శ్రీవారి దర్శనం, వసతి కోసం ఎలాంటి సిఫార్సు లేఖలను స్వీకరించబోమని టీటీడీ స్పష్టం చేసింది. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నంతవరకు ఈ నిబంధనలు కొనసాగుతాయని తెలిపింది.
ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సమయంలో స్వయంగా వచ్చే ప్రోటోకాల్ ప్రముఖులకు మాత్రమే దర్శనం, వసతి కల్పిస్తామని టీటీడీ వెల్లడించింది. భక్తులు ఈ విషయాన్ని గమనించి తమ తిరుమల పర్యటనను ప్రణాళిక చేసుకోవాలని, టీటీడీకి సహకరించాలని విజ్ఞప్తి చేసింది. సమిష్టి కృషితో నవరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతం మరోవైపు, శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలను టీటీడీ, జిల్లా యంత్రాంగం, పోలీసుల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించినట్లు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. తిరుమలలోని అన్నమయ్య భవనంలో మంగళవారం టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు, భక్తులకు అందించిన సేవలను వివరించారు. అక్టోబరు 12 నుంచి 20వ తేదీ వరకు జరిగిన బ్రహ్మోత్సవాల్లో దేశవిదేశాల నుంచి వచ్చిన భక్తులకు వాహనసేవలతో పాటు శ్రీవారి మూలమూర్తి దర్శనం కల్పించినట్లు చెప్పారు. గరుడసేవ రోజున భారీ వర్షం కురిసినా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అల్పాహారం, అన్నప్రసాదాలు, బాదం పాలు, సుండలు, జ్యూస్, బిస్కెట్లు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. అక్టోబరు 12 నుంచి 19వ తేదీ వరకు ఎనిమిది రోజుల్లో భక్తులకు అందించిన సేవల వివరాలను టీటీడీ చైర్మన్ వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. 6.46 లక్షల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. రూ. 25.79 కోట్ల హుండీ కానుకలు వచ్చాయి. 22.60 లక్షల అన్నప్రసాదాలను పంపిణీ చేశారు. 2.44 లక్షల మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. 34.34 లక్షల లడ్డూలను విక్రయించారు. గరుడసేవ రోజున చైర్మన్‌తో పాటు పాలకమండలి సభ్యులు, ఉన్నతాధికారులు గ్యాలరీలు, క్యూలైన్లలో పర్యటించి భక్తులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు.

# జాతీయ సరస్ మేళాను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ

- **జాతీయ సరస్ మేళాను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ**
- **వినియోగదారులు, విక్రయదారులతో ముఖాముఖి అభిప్రాయాల సేకరణ**
- **సందర్శకుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మొబైల్ ఏటీఎంల పనితీరు పరిశీలనద**



**విజయవాడ, తేదీ: 21.10.2026 :** విజయవాడలో ని పున్నమి ఘాట్‌లో నిర్వహిస్తున్న జాతీయ సరస్ మేళాను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ బుధవారం క్షేత్రస్థాయిలో విస్తృతంగా పరిశీలించారు. మేళా ప్రాంగణంలోని వివిధ స్టాళ్లను సందర్శించి, దేశవ్యాప్తంగా వచ్చిన స్వయం సహాయక సంఘాల మహిళలు, చేతివృత్తుల కళాకారులు ప్రదర్శనకు ఉంచిన ఉత్పత్తులను పరిశీలించారు. ఆయా ఉత్పత్తుల తయారీ విధానం, నాణ్యత, ధరలు, విక్రయాల వివరాలను స్టాళ్ల నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. వినియోగదారులు, విక్రయదారులతో ముఖా ముఖిగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వినియోగదారులు, విక్రయదారులతో ముఖాముఖి నిర్వహించి, ఉత్పత్తుల నాణ్యత, ధరలు, విక్రయాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. మేళాలో పాల్గొన్న స్వయం సహాయక సంఘాల మహిళలకు తగిన వ్యాపార అవకాశాలు లభిస్తున్నాయా, విక్రయాలు ఏ విధంగా సాగుతున్నాయి అనే అంశాలపై ఆరా తీశారు. మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు జాతీయ స్థాయిలో మార్కెటింగ్ అవకాశాలు కల్పించడంతో పాటు, వారి నైపుణ్యానికి తగిన గుర్తింపు, ఆర్థిక స్వావలంబన లభించేందుకు జాతీయ సరస్ మేళా ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. మొబైల్ ఏటీఎంల పరిశీలన మేళాకు పెద్ద సంఖ్యలో తరలివస్తున్న సందర్శకులకు నగదు లావాదేవీల విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేసిన మొబైల్ ఏటీఎం వాహనాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. వాటి పనితీరును సమీక్షించి, సందర్శకులకు నిరంతర సేవలు అందేలా చూడాలని, నగదు ఉపసంహరణలో ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత బ్యాంకు అధికారులకు సూచించారు. సందర్శకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి మేళా ప్రాంగణంలో పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, భద్రతా ఏర్పాట్లు, సందర్శకులకు అవసరమైన మౌలిక సదుపాయాలపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల మహిళలు, చేతివృత్తుల కళాకారులు తయారు చేస్తున్న ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు, వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడేందుకు జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో జాతీయ సరస్ మేళాను సందర్శించి, ఉత్పత్తులను కొనుగోలు చేయడం ద్వారా మహిళా సంఘాలకు అండగా నిలవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. కలెక్టర్ పరిశీలనలో ఎన్టీఆర్ జిల్లా డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాంచార రావు, సెర్ప్ (అడ్మిన్) డైరక్టర్ కళ్యాణ చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి కలెక్టర్ డా. జి. లక్ష్మీశ



- **జాతీయ సరస్ మేళాలో కలెక్టర్ పర్యటన స్టాళ్ల పరిశీలన.. వినియోగదారులు, విక్రయదారులతో ముఖాముఖి**

**విజయవాడ:** పున్నమి ఘాట్‌లో నిర్వహిస్తున్న జాతీయ సరస్ మేళాను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ బుధవారం పరిశీలించారు. వివిధ స్టాళ్లను సందర్శించి, స్వయం సహాయక సంఘాల మహిళలు, చేతివృత్తుల కళాకారులు తయారు చేసిన ఉత్పత్తుల నాణ్యత, ధరలు, విక్రయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వినియోగదారులు, విక్రయదారులతో మాట్లాడి వ్యాపార అవకాశాలు, అమ్మకాల తీరుపై ఆరా తీశారు. మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు జాతీయ స్థాయిలో మార్కెటింగ్ అవకాశాలు కల్పించడంతో పాటు, వారి ఆర్థిక స్వావలంబనకు సరస్ మేళా దోహదపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సందర్శకుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మొబైల్ ఏటీఎంలను పరిశీలించి, నగదు లావాదేవీల్లో ఇబ్బందులు తలెత్తకుండా నిరంతర సేవలు అందించాలని బ్యాంకు అధికారులకు సూచించారు. మేళా ప్రాంగణంలో పారిశుధ్యం, తాగునీరు, భద్రత, ఇతర మౌలిక సదుపాయాలపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ మహిళలు, చేతివృత్తుల కళాకారులను ప్రోత్సహించేందుకు ప్రజలు మేళాను సందర్శించి ఉత్పత్తులను కొనుగోలు చేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ నాంచారరావు తదితరులు పాల్గొన్నారు.

# పట్టుబడ్డ స్మగ్లింగ్ ముఠా.. భారీగా నగదు, బంగారం స్వాధీనం




విజయవాడ నగరంలో బంగారం స్మగ్లింగ్ ముఠా గుట్టురట్టయింది. విజయవాడ శివారులో డీఆర్‌ఐ అధికారులు తనిఖీలు చేస్తుండగా ఈ ముఠా దొరికింది. వాళ్ల నుంచి ఓ వాహనంతో పాటు బస్సులో అక్రమంగా తరలిస్తున్న విదేశీ కరెన్సీ, బంగారం పట్టుకున్నారు. వాటి విలువ సుమారు రూ. 5.84 కోట్లు ఉంటుందని అంచనా వేస్తున్నారు. బంగ్లాదేశ్ నుంచి కోల్‌కతా మీదుగా హైదరాబాద్‌కు బంగారం తరలిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. స్కార్పియో వాహనంలోని సీక్రెట్ డ్రాలో ఉన్న 60 వేల అమెరికన్ డాలర్లు, 21,500 యూరోల నగదును స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్ వైపు బస్సులో ప్రయాణిస్తున్న ముగ్గురు బంగారం క్యారియర్లను అరెస్ట్‌చేశారు. వారు నడుముకు కట్టుకున్న పౌచ్‌లో 3.147కిలోల బంగారం తరలిస్తున్నట్లు గుర్తించారు.
ఈ ఘటనలో మొత్తం ఐదుగురిని పోలీసులు అరెస్ట్‌చేసి జ్యుడిషియల్ కస్టడీకి తరలించారు. హైదరాబాద్ యూనిట్, విజయ వాడ రీజినల్ యూనిట్ డీఆర్‌ఐ అధికారులు సమన్వయంతో ఈ ఆపరేషన్ చేపట్టారు. బంగారం స్మగ్లింగ్ ముఠాపై దర్యాప్తు కొనసాగు తున్నదని అధికారులు వెల్లడించారు.

## ఒక్కో కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త ఎదగాలి




ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ

- మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి

**విజయవాడ, తేదీ: 21.10.2026 :** గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ప్రతి కుటుంబం నుంచి కనీసం ఒకరు పారిశ్రామికవేత్తగా ఎదిగేలా ప్రోత్సహించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ పిలుపునిచ్చారు. మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించడంతో పాటు, విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు అవసరమైన అవకాశాలను కల్పించాలని అధికారులకు సూచించారు.

విజయవాడ పున్నమి ఘాట్‌లో నిర్వహిస్తున్న జాతీయ సరస్ మేళా--2026 లో భాగంగా, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్మెంట్ ఎస్సెలేషన్ ప్రోగ్రామ్‌లో భాగంగా ఎంటర్‌ప్రైజ్ డెవలప్‌మెంట్ స్టాల్ (బయ్యర్--సెల్లర్ మీట్ గ్యాలరీ) లో బుధవారం మెప్మా, సెర్ప్ ఆధ్వర్యంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన మహిళా పారిశ్రామికవేత్తలు, చేతివృత్తుల కళాకారులతో జిల్లా కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు తయారు చేసిన వివిధ రకాల ఉత్పత్తులను ఆసక్తిగా పరిశీలించి, వాటి తయారీ విధానం, నాణ్యత, మార్కెటింగ్ అవకాశాలు, విక్రయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మహిళలు తయారు చేసిన బ్యాగులు, చెక్క బొమ్మలు, చెక్కతో రూపొందించిన వీణలు తదితర హస్తకళా ఉత్పత్తులను పరిశీలించిన కలెక్టర్, కళాకారుల నైపుణ్యాన్ని, ఉత్పత్తుల నాణ్యతను అభినందించారు. వినూత్నమైన ఉత్పత్తులను రూపొందిస్తూ తమ ప్రతిభను చాటుకుంటున్న మహిళలకు విస్తృత మార్కెటింగ్ అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త" లక్ష్యంతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని మహిళలను వ్యాపార రంగం వైపు మరింతగా ప్రోత్సహించాలని తెలిపారు. మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తులకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడం, కొనుగోలుదారులతో నేరుగా వ్యాపార సంబంధాలు ఏర్పడేలా చూడడం, వారి వ్యాపారాలను విస్తరించేందుకు అవసరమైన సహకారం అందించడం కీలకమని పేర్కొన్నారు. వచ్చే ఏడాది సరస్ మేళా నాటికి ప్రస్తుత సంఖ్యకు రెట్టింపు స్థాయిలో మహిళా పారిశ్రామికవేత్తలను తీర్చిదిద్దే దిశగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. మహిళలకు నైపుణ్యాభివృద్ధి, వ్యాపార నిర్వహణ, ఉత్పత్తుల నాణ్యత పెంపు, మార్కెటింగ్ వంటి అంశాల్లో తగిన మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించినప్పుడే వారి కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, తద్వారా సమాజం సమగ్ర అభివృద్ధి సాధిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. జాతీయ సరస్ మేళా వంటి వేదికలు మహిళా సంఘాల ఉత్పత్తులకు గుర్తింపు తీసుకురావడంతో పాటు, వారి వ్యాపారాభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు. కార్యక్రమంలో విజయవాడ ఆర్డీఓ వి. శ్రీనివాసరావు రావు, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ ఏపీ డైరెక్టర్లు షీలా శ్రీనివాస్, భవ్య శర్మ, సెర్ప్ అదనపు సీఈఓ ఆర్. శ్రీరాములు నాయుడు, ఎన్టీఆర్ జిల్లా డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాంచార రావు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సరస్ మేళాలో రూ.7 కోట్ల వ్యాపారం

- దేశవ్యాప్తంగా స్వయం సహాయక సంఘాల మహిళల ఉత్పత్తులకు విశేష ఆదరణ
- కుటుంబ సమేతంగా మేళాను సందర్శించి మహిళా సాధికారతకు తోడ్పడండి
- ఎన్టీఆర్ జిల్లా డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఏ.ఎన్.వి. నాంచారరావు

**విజయవాడ, తేదీ: 21.10.2026 :** విజయవాడలోని పున్నమి ఘాట్‌లో ఈ నెల 13వ తేదీ నుంచి 31వ తేదీ వరకు నిర్వహిస్తున్న జాతీయ సరస్ మేళా--2026కు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని ఎన్టీఆర్ జిల్లా డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఏ.ఎన్.వి. నాంచారరావు తెలిపారు. ఇప్పటివరకు మేళాలో సుమారు రూ.7 కోట్ల వ్యాపారం జరిగినట్లు వెల్లడించారు. సాధారణంగా ఢిల్లీ, నోయిడా, గుర్గావ్ వంటి ప్రాంతాల్లో నిర్వహించే జాతీయ స్థాయి సరస్ మేళాను తొలిసారిగా ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో నిర్వహించడం విశేషమని ఆయన పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన స్వయం సహాయక సంఘాల మహిళలు, చేతివృత్తుల కళాకారులు ఈ మేళాలో పాల్గొంటూ తమ ఉత్పత్తులను ప్రదర్శించి విక్రయిస్తున్నారని తెలిపారు. 587 స్టాళ్లలో వివిధ రకాల ఉత్పత్తులు మేళా ప్రాంగణంలో మొత్తం 587 స్టాళ్లను ఏర్పాటు చేసినట్లు నాంచారరావు తెలిపారు. ఇందులో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన స్వయం సహాయక సంఘాల మహిళల కోసం 210 స్టాళ్లను కేటాయించినట్లు పేర్కొన్నారు. మహిళలు తయారు చేసిన హస్తకళలు, చేనేత వస్త్రాలు, టెక్స్‌టైల్స్, వివిధ రకాల ఆహార ఉత్పత్తులు సందర్శకులను ఆకట్టుకుంటున్నాయని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు తమ ఉత్పత్తులను విక్రయించుకునేందుకు స్టాళ్లను ఉచితంగా కేటాయించడం ద్వారా వారికి మెరుగైన మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. జాతీయ సరస్ మేళా మహిళల ఆర్థిక స్వావలంబనకు, గ్రామీణ ఉత్పత్తులకు విస్తృత ప్రచారం కల్పించేందుకు దోహదపడుతోందని వివరించారు. 50 స్టాళ్లతో ప్రత్యేక ఫుడ్ కోర్ట్ వివిధ రాష్ట్రాల సంప్రదాయ రుచులను ప్రజలకు పరిచయం చేసేందుకు కుడుంబశ్రీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా 50 స్టాళ్లతో ఫుడ్ కోర్టును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రత్యేక ఆహార పదార్థాలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. సందర్శకులు ఒకే ప్రాంగణంలో వివిధ రాష్ట్రాల ఆహార సంస్కృతులను ఆస్వాదించే అవకాశం ఉందన్నారు. సందర్శకులకు మెరుగైన సౌకర్యాలు మేళాకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు నాంచారరావు తెలిపారు. ప్రాంగణ పరిశుభ్రత కోసం 470 మంది పారిశుధ్య సిబ్బందిని నియమించినట్లు పేర్కొన్నారు. అగ్నిమాపక, విద్యుత్, వైద్య, పోలీస్, ఆర్టీసీ తదితర శాఖల సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నట్లు వివరించారు. మేళాకు ఎలాంటి ప్రవేశ రుసుము లేదని, ప్రజలందరూ ఉచితంగా సందర్శించవచ్చని తెలిపారు. ఈ నెల 21వ తేదీ నుంచి 31వ తేదీ వరకు ప్రతిరోజూ సాయంత్రం రెండు గంటల పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మహిళా సాధికారతకు ప్రజలు సహకరించాలి నగరవాసులు, పరిసర ప్రాంతాల ప్రజలు తమ కుటుంబ సభ్యులతో కలిసి జాతీయ సరస్ మేళాను సందర్శించాలని నాంచారరావు కోరారు. స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను కొనుగోలు చేయడం ద్వారా వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. గ్రామీణ మహిళల ప్రతిభను ప్రోత్సహిస్తూ, స్థానిక ఉత్పత్తులకు ఆదరణ కల్పించడం ద్వారా మహిళా సాధికారతను బలోపేతం చేయవచ్చని ఆయన పేర్కొన్నారు.

## పౌరుషాల పోరు.. దేవరగట్టు



- దేవరగట్టులో బన్ని ఉత్సవం

మాళమల్లేశ్వరస్వామికి పూజలు
అర్ధరాత్రి 12:15 గంటలకు కర్రల సమరం
వెయ్యి మంది పోలీసులతో బందోబస్తు
డ్రోన్లు, నైట్ విజన్ కెమెరాలతో నిఘా

**కర్నూలు** జిల్లా దేవరగట్టులో బన్నీ ఉత్సవం ప్రారంభమైంది. ప్రతి ఏటా దసరా సందర్భంగా మాళమల్లేశ్వరస్వామి కల్యాణోత్సవం అనంతరం నిర్వహించే కర్రల సమరం ఈసారి తిథులు, నక్షత్రాల కారణంగా బుధవారం అర్ధరాత్రి మొదలైంది. తరతరాలుగా వస్తున్న సంప్రదాయంలో భాగంగా పది గ్రామాల ప్రజలు ఈ ఉత్సవంలో పాల్గొంటారు. అయితే, ఏటా ఈ వేడుకలో ఘర్షణలు, గాయాలు చోటుచేసుకుంటుండటంతో ఈసారి హింసకు తావులేకుండా నిర్వహించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. దేవరగట్టు కొండపై మాళమల్లేశ్వరస్వామి కల్యాణం అనంతరం ఉత్సవ విగ్రహాలను పల్లకిలో సింహాసనం కట్ట ప్రాంతానికి తీసుకొస్తారు. ఈ సమయంలో విగ్రహాలను తమ గ్రామానికి తీసుకెళ్లేందుకు వివిధ గ్రామాల ప్రజలు రెండు వర్గాలుగా ఏర్పడి కర్రలతో తలపడతారు. ఈ సంప్రదాయం వెనుక స్థానికంగా పలు స్థలపురాణాలు ప్రచారంలో ఉన్నాయి. అయితే, ఆచారం పేరుతో జరిగే ఈ సమరంలో తలలు పగిలి పలువురు గాయపడటం, గతంలో ప్రాణాలు కూడా కోల్పోవడంతో ప్రతి ఏటా భద్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఉత్సవం ప్రశాంతంగా జరిగేలా జిల్లా కలెక్టర్ సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్ గ్రామస్థులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. సుమారు వెయ్యి మంది పోలీసులతో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. గతంలో ఘర్షణలకు పాల్పడినవారు, అక్రమ మద్యం విక్రయదారులు సహా 190 మందిపై బైండోవర్ చర్యలు తీసుకున్నారు. 40 కార్డన్ సెర్చ్ ఆపరేషన్లలో సుమారు 300 కర్రలను స్వాధీనం చేసుకున్నారు. నిఘాను మరింత కట్టుదిట్టం చేసేందుకు ఐదు చెక్‌పోస్టులు, పది పోలీసు పికెట్లు ఏర్పాటు చేశారు. 110 నైట్ విజన్ సీసీ కెమెరాలు, పది డ్రోన్లతో పర్యవేక్షణ చేపట్టడం తోపాటు రాత్రివేళల్లో వెలుతురు కోసం 700 ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేశారు. గాయపడిన వారికి తక్షణ వైద్యం అందించేందుకు 30 పడకల తాత్కాలిక ఆసుపత్రిని సిద్ధం చేసి, అంబులెన్స్‌ల సంఖ్యను పెంచారు. స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల నేపథ్యంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుం డా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వ్యక్తిగత కక్షలతో కర్రలతో దాడులకు దిగితే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. సంప్రదాయాన్ని గౌరవిస్తూనే హింసకు దూరంగా ఉండాలని కలెక్టర్ గ్రామస్థులకు విజ్ఞప్తి చేశారు. భారీ పోలీసు బందోబస్తు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిఘా ఏర్పాటు చేసిన అధికారులు.. ఈసారి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉత్సవాన్ని నిర్వహించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు.

ఏటా గాయాలు, రక్తపాతానికి వేదికవుతున్న దేవరగట్టు బన్నీ ఉత్సవం ఈసారైనా ప్రశాంతంగా ముగుస్తుందా అన్నది ఆసక్తికరంగా మారింది.

## రామగుండం ప్లాంట్‌పై పూటకో మాట
## రెండున్నరేళ్లుగా తేలని నిర్ణయం



**హైదరాబాద్ :** రామగండంలో 800 మెగావాట్ల థర్మల్‌ప్లాంట్ నిర్మించే విషయంలో కాంగ్రెస్ సర్కార్ పూటకో ప్రకటన చేస్తున్నది. రెండున్నరేండ్లుగా ఎటూతేల్చకుండా సందిగ్ధంలో పడినట్టు తెలుస్తున్నది. ప్రతిసారీ ఏదో మెలిక పెడుతుండటంతో ఒక అడుగు ముందుకు.. రెండడుగులు వెనక్కి అన్నట్టు పరిస్థితి మారింది. మొదట సింగరేణి, జెన్‌కో సంయుక్త భాగస్వామ్యంతో నిర్మిస్తామని చెప్పి.. అభ్యంతరాలు రావడంతో సింగరేణిని తప్పించింది. తర్వాత జెన్‌కు అప్పగించేందుకు అంతా సిద్ధం అయిన తర్వాత మళ్లీ వెనుకడుగు వేసి జెన్‌కోను తప్పించింది. ఇప్పుడు మళ్లీ సింగరేణికే అప్పగిస్తున్నట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇటీవల ప్రకటించడం ప్రభుత్వ డోలాయమాన స్థితికి అద్దం పడుతున్నది. అన్ని వనరులున్నా..రామగుండంలో జెన్‌కోకు 62.5 మెగావాట్ల థర్మల్‌ప్లాంట్ ఉండేది. అయితే ఈ ప్లాంట్ 50 ఏండ్ల కిందినాటిది. ప్లాంట్ జీవితకాలం కూడా ముగియడం, మరమ్మతులకు గురవుతుండటంతో ఈ ప్లాంట్‌ను మూసివేశారు. 500 ఎకరాల్లో ఉన్న ఈ పాత ప్లాంట్ స్థానంలో కొత్తగా 800 మెగావాట్ల ప్లాంట్‌ను నిర్మించాలని జెన్‌కో ప్రతిపాదించింది. కానీ జెన్‌కో ద్వారా నిర్మించే విషయంలో సర్కార్ ఏదీ తేల్చడం లేదు. రామగుండంలో ప్లాంట్ నిర్మాణానికి అన్ని రకాల వనరులున్నాయి. జెన్‌కు స్థలమున్నది. పక్కనే సింగరేణి బొగ్గు గనులున్నాయి. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి నీటిని తీసుకొనే అవకాశమున్నది. యాష్‌పాండ్ కూడా అందుబాటులో ఉన్నది. అయినా సర్కార్ జెన్‌కోకు ఇచ్చేందుకు మొగ్గుచూపడం లేదు. తెలుస్తున్నది. ప్రతిసారీ ఏదో మెలిక పెడుతుండటంతో ఒక అడుగు ముందుకు.. రెండడుగులు వెనక్కి అన్నట్టు పరిస్థితి మారింది. మొదట సింగరేణి, జెన్‌కో సంయుక్త భాగస్వామ్యంతో నిర్మిస్తామని చెప్పి.. అభ్యంతరాలు రావడంతో సింగరేణిని తప్పించింది. తర్వాత జెన్‌కు అప్పగించేందుకు అంతా సిద్ధం అయిన తర్వాత మళ్లీ వెనుకడుగు వేసి జెన్‌కోను తప్పించింది. ఇప్పుడు మళ్లీ సింగరేణికే అప్పగిస్తున్నట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇటీవల ప్రకటించడం ప్రభుత్వ డోలాయమాన స్థితికి అద్దంపడుతున్నది. అయితే ఈ ప్లాంట్ 50 ఏండ్ల కిందినాటిది. ప్లాంట్ జీవితకాలం కూడా ముగియడం, మరమ్మతులకు గురవుతుండటంతో ఈ ప్లాంట్‌ను మూసివేశారు. 500 ఎకరాల్లో ఉన్న ఈ పాత ప్లాంట్ స్థానంలో కొత్తగా 800 మెగావాట్ల ప్లాంట్‌ను నిర్మించాలని జెన్‌కో ప్రతిపాదించింది. కానీ జెన్‌కో ద్వారా నిర్మించే విషయంలో సర్కార్ ఏదీ తేల్చడం లేదు. రామగుండంలో ప్లాంట్ నిర్మాణానికి అన్ని రకాల వనరులున్నాయి. ప్రతిసారీ కొత్త ప్రతిపాదన ఈ ప్లాంట్ విషయంలో ప్రతిసారీ సర్కార్ కొత్త ప్రతిపాదనలను తెరపైకి తెస్తున్నది. ఇప్పటివరకు మూడు ప్రతిపాదనలను ముందుకు తెచ్చింది. మొదట్లో ఈ ప్లాంట్‌ను సింగరేణి, జెన్‌కో సంయుక్త భాగస్వామ్యంతో నిర్మిస్తామని ప్రకటించింది. దీనిని విద్యుత్తు ఉద్యోగులు, ఇంజినీర్లు వ్యతిరేకించారు. దీంతో సింగరేణిని తప్పించిన సర్కార్.. జెన్‌కో ద్వారా చేపడుతామన్నది. ఈ మేరకు జెన్‌కో ఇంజినీర్లు డీపీఆర్ రూపొందించగా, పర్యావరణ అనుమతుల కోసం అధికారులు అంతా సిద్ధంచేశారు. ఇదే సమయంలో సర్కార్ మరో మెలికపెట్టింది. ప్లాంట్‌ను ఎన్టీపీసీ లేదా జెన్‌కోకు అప్పగిస్తామని మంత్రివర్గం స్పష్టంచేసింది. నిర్మాణ వ్యయం విషయంలో ఎన్టీపీసీతో పోల్చితే జెన్‌కోదే తక్కువగా ఉన్నది. ఈ లెక్కన చూసినా జెన్‌కో అప్పగించాల్సి ఉన్నది. అయినా ఎన్టీపీసీపేరిట సర్కారే సందిగ్ధంలో పడింది. తాజాగామళ్లీ సింగరేణికి ఈ ప్లాంట్‌ను అప్పగించనున్నట్టు ప్రకటించింది. అయినా సర్కార్ జెన్‌కోకు ఇచ్చేందుకు మొగ్గుచూపడం లేదు. తెలుస్తున్నది. ప్రతిసారీ ఏదో మెలిక పెడుతుండటంతో ఒక అడుగు ముందుకు.. రెండడుగులు వెనక్కి అన్నట్టు పరిస్థితి మారింది. తర్వాత జెన్‌కు అప్పగించేందుకు అంతా సిద్ధం అయిన తర్వాత మళ్లీ వెనుకడుగు వేసి జెన్‌కోను తప్పించింది. ఇప్పుడు మళ్లీ సింగరేణికే అప్పగిస్తున్నట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇటీవల ప్రకటించడం ప్రభుత్వ డోలాయమాన స్థితికి అద్దంపడుతున్నది. అయితే ఈ ప్లాంట్ 50 ఏండ్ల కిందినాటిది. ప్లాంట్ జీవితకాలం కూడా ముగియడం, మరమ్మతులకు గురవుతుండటంతో మొదట సింగరేణి, జెన్‌కో సంయుక్త భాగస్వామ్యంతో పాత ప్లాంట్ కూల్చివేత ఎప్పుడో? రామగుండం పాత ప్లాంట్‌ను కూల్చేందుకు జెన్‌కో ఇటీవల ఉత్తర్వులు జారీచేసింది. పరికరాలు, స్క్రాప్‌ను వేలం వేస్తే రూ.80కోట్ల ఆదాయం వచ్చే అవకాశమున్నది. రామగుండంలో ప్లాంట్ నిర్మాణానికి అన్ని రకాల వనరులున్నాయి. ప్రతి సారీ కొత్త ప్రతిపాదన ఈ ప్లాంట్ విషయంలో ప్రతిసారీ సర్కార్ కొత్త ప్రతిపాదనలను కానీ టెండర్లు ఖరారు కాకపోవడంతో కూల్చివే త ప్రక్రియ ముందుకు సాగడం లేదు. ప్లాంట్‌ను జెన్‌కోకే అప్పగించాలని, ఆలస్యమ య్యేకొద్దీ నిర్మాణ వ్యయం పెరుగుతుందని జెన్ కో వర్గాలు చెప్తున్నాయి.

## పోలీసు గస్తీకి సుస్తీ.. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో
## దందాలు, సెటిల్ మెంట్లతో ఖాకీలు బిజీ



**హైదరాబాద్ : అక్టోబర్ 19 :** సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరి ధిలో పోలీసు గస్తీ గతి తప్పుతోంది. మెజార్టీ ఎస్హు ఏరియాలలో రౌండ్స్ తిరగడం మర్చిపోయి, ఠాణాలకే పరిమితమవుతున్నారు. ముఖ్యంగా భూ దందాలు, ఇతర సెటిల్మెంట్లతో సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని కొందరు ఎస్ఐలు, సీఐలు, ఏసీ పీలు, డీసీపీలు బిజీ అవుతున్నారనే విమ ర్శలు వినిపిస్తున్నాయి. సైబరాబాద్‌లో పోస్టింగ్ అంటేనే నాలుగు రాళ్లు వెనక్కి వేసుకోవచ్చనే ఆలోచనతో చాలామంది అధికా రులు అక్కడ పోస్టింగ్ కోసం డిపార్ట్మెంట్ లోని పెద్దల వద్ద పైరవీలు చేస్తుంటారని సమాచారం. అనుకున్న పోస్టింగ్ పొందిన తర్వాత ఇక పెట్టిన పెట్టుబడిని తిరిగి పొందే క్రమంలో సదరు అధికారులు బిజీ అయిపో తుంటారనే విమర్శలున్నాయి. శాంతిభద్రతలపై సడలుతున్న పట్టుపెట్టుబడుల పోస్టుంగ్లతో కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతలు పట్టుసడలుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. చాలా మంది అధికారులు విధుల్లో సింహభాగం సమయాన్ని తమ పెట్టుబడిని రాబడగా మార్చుకోవడంలోను, తమను ఆశీర్వదించిన పెద్దలకు సేవలు అందించడంతోనే సరిపోవడంతో.. ప్రజా సమస్యలపై దృష్టిపెట్టలేకపోతున్నారనే టాక్. దీంతో కమిషనరేట్ పరిధిలో గతంలో కంటే ఇప్పుడు దోపిడీ దొంగలు, సంఘ విద్రోహ శక్తులు రెచ్చిపోతున్నారు. కమిషనరేట్ పరిధిలో హత్యలు, అత్యాచా రాలు వంటి నేరాలు పెరగిపోతుండటమే ఇందుకు ఉదాహరణ. ప్రయాణ ఖర్చులు నిందితుల నుంచే వసూలు ! ఏదైనా కేసులో నిందితులను పట్టుకున్నప్పుడు వారిని విచారించి, జైలుకు పంపే వరకు పూర్తి బాధ్యత పోలీసులదే. కాని ప్రస్తుతం కాలం మారింది. నిందితులను అరెస్టు చేసే సమయంలో వైద్య పరీక్షల నిమిత్తం దవాఖానకు తీసుకెళ్లడం, అక్కడి నుంచి కోర్టుకు తీసుకెళ్లడానికి అవసరమైన రవాణా ఖర్చులను నిందితుల కుటుంబ సభ్యులతోనే వసూలు చేస్తున్నారని విమర్శలున్నాయి. మెజార్టీ ఎస్హు ఏరియాలలో రౌండ్స్ తిరగడం మర్చిపోయి, ఠాణాలకే పరిమిత మవుతున్నారు. ముఖ్యంగా భూ దందాలు, ఇతర సెటిల్మెంట్లతో సైబరాబాద్ కమిషనరేట్ పరిధి లోని కొందరు ఎస్ఐలు, సీఐలు, ఏసీ పీలు, డీసీపీలు బిజీ అవుతున్నారనే విమ ర్శలు వినిపిస్తున్నాయి. సైబరాబాద్‌లో పోస్టింగ్ అంటేనే నాలుగు రాళ్లు వెనక్కి వేసుకోవచ్చనే ఆలోచనతో చాలామంది అధికా రులు అక్కడ పోస్టింగ్ కోసం డిపార్ట్మెంట్ లోని పెద్దల వద్ద పైరవీలు చేస్తుంటారని సమాచారం. అనుకున్న పోస్టింగ్ పొందిన తర్వాత ఇక పెట్టిన పెట్టుబడిని తిరిగి పొందే క్రమంలో సదరు అధికారులు బిజీ అయిపో తుంటారనే విమర్శలున్నాయి ఈ క్రమంలోనే ఇటీవల ఒక దొంగతనం కేసులో నిందితులను వైద్య పరీక్షలు జరిపించి, రిమాండ్ తరువాత జైలుకు పంపించేందుకు అవసరమైన ఆటో చార్జీలను నిందితుడి కుటుంబ సభ్యుల నుంచే వసూలు చేయడం గమనార్హం. ఇది ఒక్క సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో మాత్రమే కాదని కమిష నరేట్ పరిధిలోని అన్ని ఠాణాల్లో ఇదే పరిస్థితి ఉందని ఆరో పణలు వినిపిస్తున్నాయి.

## ఈ దసరాకి నా ఆయుధ పూజ వీటికే.. హీరోయిన్ నభా నటేష్ పోస్ట్ వైరల్

దేశవ్యాప్తంగా దసరా సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. గత 9 రోజులుగా నవరాత్రి వేడుకలు వాడవాడలా ఘనంగా జరుగుతున్నాయి. అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి పూజలు నిర్వహిస్తున్నాయి. ఇక విజయదశమి పర్వదినం సందర్భంగా ఆయుధ పూజ నిర్వహించడం సంప్రదాయంగా వస్తోంది. సామాన్యులతో పాటు ప్రముఖులు కూడా ఆయుధ పూజ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో టాలీవుడ్ హీరోయిన్ నభా నటేష్ తన ఆయుధ పూజకు సంబంధించి షేర్ చేసిన ఒక పోస్ట్ ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారింది. 2018లో వచ్చిన నన్నుదోచుకుందువటే సినిమాతో తెలుగు ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది నభా నటేష్. అంతకు ముందు కొన్ని కన్నడ సినిమాల్లో నటించిన ఆమె తెలుగు సినిమాలతోనే మంచి గుర్తింపు వచ్చింది. ముఖ్యంగా ఇస్మార్ట్ శంకర్ సినిమా నభా నటేష్ కు మంచి క్రేజ్, పాపులారిటీ తీసుకొచ్చింది. డిస్కో రాజా, సోలో బ్రతుకే సో బెటర్, అల్లుడు అదుర్స్, మ్యాస్ట్రో ఇలా పలు సినిమాల్లోనూ హీరోయిన్ గా చేసింది నభా. తనదైన అందం, అభినయంతో తెలుగు నాట తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చింది. అయితే హీరోయిన్ గా కెరీర్ ఫుల్ స్పీడ్ ఉంటున్న తరుణంలోనే నభాకు యాక్సిడెంట్ అయ్యింది. దీంతో చాలా నెలల పాటు మంచానికే పరిమితమైందీ అందాల తార.ఇక గతేడాదే డార్లింగ్ సినిమాతో రీ ఎంట్రీ ఇచ్చింది నభా నటేష్. అలాగే ఈ ఏడాది నాగబంధం అనే పాన్ ఇండియా మూవీలోనూ కథానాయికగా చేసింది. అయితే ఈ రెండు సినిమాలు పెద్దగా ఆడలేదు. ప్రస్తుతం నిఖిల్ సిద్ధార్థ్ సరసన స్వయంభు సినిమాలో నటిస్తోంది. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతోన్న ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. అలాగే కన్నడలోనూ ఓ సినిమా చేస్తోందీ ముద్దుగుమ్మ. సినిమాల సంగతి పక్కన పెడితే సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టివ్ గా ఉంటుంది నభా నటేష్. తన సినిమాలు, షూటింగ్స్, ఇతర వ్యక్తిగత విషయాలను ఫాలోవర్లతో షేర్ చేసుకుంటుంది. అలా తాజాగా విజయదశమి ఆయుధ పూజను పురస్కరించుకుని నభా నటేష్ పెట్టిన పోస్ట్ సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది. ఈ సందర్భంగా జిమ్‌లో వర్కవుట్స్ చేసే డంబెల్స్, ఇతర ఎక్విప్‌మెంట్‌తో ఉన్న ఫోటోను షేర్ చేసిన ఆమె.. హ్యాపీ ఆయుధ పూజ అని అభిమానులకు విషెస్ చెప్పింది. నా ఆయుధ పూజ వీటికే చేశాను అనే అర్థం వచ్చేలా ఉన్న ఈ





## రణబాలి 2’ పై క్రేజీ అప్డేట్.. స్టోరీ కూడా చెప్పేసిన డైరెక్టర్ రాహుల్

టాలీవుడ్ స్టార్ కపుల్ విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంటగా నటించిన లేటెస్ట్ సినిమా రణబాలి.దసరా కానుకగా అక్టోబర్ 16న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా బ్లాక్ బస్టర్ టాక్ తో దూసుకుపోతోంది. తెలుగు తో పాటు ఇతర భాషల్లోనూ విజయ్- రష్మికల సినిమాకు మంచి రెస్పాన్స్ వస్తోంది. దసరా సెలవులు కావడంతో ఫ్యామిలీ ఆడియెన్స్ రణబాలి సినిమాను చూసేందుకు క్యూ కడుతున్నారు. దీంతో ఈ సినిమాకు రికార్డు కలెక్షన్లు వస్తున్నాయి. అటు ఓవర్సీస్ లోనూ విజయ్ సినిమాకు రికార్డు వసూళ్లు వస్తున్నాయని ట్రేడ్ నిపుణులు చెబుతున్నారు. ఇక బుక్ మై షోలోనూ గంటకు కనీసం 10వేల టికెట్లు బుక్ అవుతున్నాయి. 1878 కాలంలో రాయలసీమలో సంభవించిన కరువు, ప్రజల కష్టాలు, బ్రిటిష్ పాలకుల ఆగడాలను నేపథ్యంగా తీసుకుని దర్శకుడు రాహుల్ సాంకృత్యాన్ ఈ సినిమాను తెరకెక్కించాడు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీ బడ్జెట్ తో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ సినిమాను నిర్మించారు. హాలీవుడ్ స్టార్ నటుడు అర్నాల్డ్ వాస్లూ ఈ మూవీలో మెయిన్ విలన్ గా నటించడం విశేషం. అలాగే సీనియర్ నటి ఈశ్వరి రావు మరో కీలక పాత్రలో కనిపించారు. అజయ్ అతుల్ ఈ సినిమాకు సంగీతం అందించారు. ఇదిలా ఉంటే రణబాలి సినిమా మంచి సక్సెస్ కావడంతో ఈ సినిమాకు సీక్వెల్ ఉంటుందా? అంటూ ఎన్నో సందేహాలు వ్యక్తం అయ్యాయి ఈ నేపథ్యంలోనే డైరెక్టర్ రాహుల్ సాంకృత్యాన్ ఒక ఇంటర్వ్యూ సందర్భంగా రణబాలికి సీక్వెల్ కాకుండా ప్రీక్వెల్ ఉంటుందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.‘ రణబాలి సినిమాకు ప్రీక్వెల్ తెరకెక్కించాలని నాకు ఎంతో ఆసక్తి ఉంది. రణబాలి తండ్రి, జయమ్మ, గౌడప్పల గత జీవిత కథల ఆధారంగా రణబాలి ప్రీక్వెల్ సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనుకుంటున్నాను. వారి జీవితాలను రణబాలి విధితో, అతని కొడుకు భవిష్యత్తుతో, పోర్టు నుంచి తప్పించుకున్న బ్రిటిష్ వ్యక్తితో ముడిపెడుతూ కథను రూపొందించాలని భావిస్తున్నాను’ అని చెప్పుకొచ్చారు డైరెక్టర్ రాహుల్. ప్రస్తుతం ఈ కామెంట్స్ నెట్టింట వైరల్ గా మారాయి. రణబాలి సినిమా ప్రీక్వెల్ వార్తలపై విజయ్- రష్మికల ఫ్యాన్స్ హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే రణబాలి 2 రావడానికి చాలా సమయం పట్టనుందని తెలుస్తోంది. ఎందుకంటే ప్రస్తుతం విజయ్- రష్మికలు పలు సినిమాలకు కమిట్ అయి ఉన్నారు. ఈ సినిమా పనులు పూర్తి అయిన తర్వాతనే రణబాలి ప్రీక్వెల్ ఉండవచ్చని తెలుస్తోంది.



## పెళ్లి పీటలెక్కనున్న మెగా మేనల్లుడు

మెగా మేనల్లుడిగా సినిమా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టాడు సాయి దుర్గతేజ్. తనదైన యాక్టింగ్, స్టైల్, డ్యాన్స్ లతో సుప్రీం హీరోగా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. మధ్యలో రోడ్డు ప్రమాదం కారణంగా కెరీర్ లో కొంచెం వెనకపడినా రీఎంట్రీలో విరూపాక్ష సినిమాతో ఏకంగా వంద కోట్ల క్లబ్ లో చేరాడీ ట్యాలెంటెడ్ హీరో. అలాగే పవన్ కల్యాణ్ తో కలిసి నటించిన బ్రో సినిమాతోనూ బ్లాక్ బస్టర్ అందుకున్నాడు. సినిమాల సంగతి పక్కన పెడితే.. తెలుగు సినీ ఇండస్ట్రీలో మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్స్ లో సాయి ఒకరని చెప్పవచ్చు. చాలా సార్లు ఆయన పెళ్లి గురించి వార్తలు వచ్చినా అవన్నీ రూమర్లు గానే మిగిలిపోయాయి. అయితే ఇప్పుడు ఎట్టకేలకు ఈ మెగా మేనల్లుడు ఒక ఇంటివాడు కాబోతున్నాడని తెలుస్తోంది. త్వరలోనే ఈ సుప్రీం హీరో కూడా పెళ్లిపీటలెక్కనున్నట్లు టాక్. తన చిన్ననాటి స్నేహితురాలిని సాయి దుర్గతేజ్ వివాహం చేసుకోబోతున్నట్లు టాక్ .నవంబర్ 5వ తేదీన కుటుంబ సభ్యులు, సన్నిహితులు, స్నేహితుల మధ్య ఘనంగా నిశ్చితార్థం జరుపుకోబోతున్నట్లు సమాచారం. ఈ మేరకు ఇరు కుటుంబాల మధ్య చర్చలు కూడా ముగిసాయని, నిశ్చితార్థమైన రెండు నెలలోపే వివాహం కూడా జరిపించాలని ఇరు కుటుంబ సభ్యులు నిర్ణయించుకున్నట్లు వార్తలు వస్తున్నాయి.అయితే సాయి దుర్గతేజ్ ఎంగేజ్మెంట్, పెళ్లి వార్తలపై అటు హీరో ఫ్యామిలీ కానీ, మెగా కుటుంబ సభ్యులు కానీ ఇంకా అధికారికంగా స్పందించలేదు. కానీ ఈ మెగా మేనల్లుడి పెళ్లి వార్తలు ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో హాట్ టాపిక్ గా మారాయి. బ్యాచిలర్ లైఫ్ ను వీడి వైవాహిక బంధం లోకి అడుగుపెట్టబోతున్నట్లు వార్తలు వస్తుండడంతో మెగాభిమానులు తెగ సంబరపడిపతున్నారు. సాయి పెళ్లిపై అఫీషియల్ అనౌన్స్మెంట్ ఇవ్వాలని కూడా మెగాభిమానులు కోరుతున్నారు.

ఇక సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం సంబరాల ఏటి గట్టు అనే పాన్ ఇండియా సినిమాలో నటిస్తున్నాడు సాయి దుర్గతేజ్. డైరెక్టర్ రోహిత్ కేపీ తెరకెక్కిస్తోన్న ఈ పీరియాడికల్ యాక్షన్ థ్రిల్లర్ లో ఐశ్వర్య లక్ష్మి హీరోయిన్ గా నటిస్తోంది. అలాగే ప్రముఖ కన్నడ నటుడు ధనుంజయ కీలక పాత్ర పోషిస్తున్నారు. వీరితో పాటు జగపతిబాబు,

## ఎట్టకేలకు విడుదలకు సిద్ధమైన వెంకీ




త్రివిక్రమ్ మూవీ.. కొత్త రిలీజ్ డేట్ ఇదే

టాలీవుడ్‌లో విక్టరీ వెంకటేష్‌కు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ సినిమాలతో ప్రేక్షకులను అలరించడంలో ఆయనది ప్రత్యేకమైన శైలి. మరోవైపు, తనదైన మాటలు, కథాకథనం, వినోదంతో ప్రేక్షకులను ఆకట్టుకునే దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న తాజా చిత్రం ‘ఆదర్శ కుటుంబం: హౌస్ నెం. 47’ కోసం సినీ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. పలుమార్లు వాయిదా పడిన ఈ సినిమా ఎట్టకేలకు అక్టోబర్ 30న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా ఈ సినిమా రిలీజ్ డేట్ ను వెంకటేష్ సోషల్ మీడియా వేదికగా అనౌన్స్ చేశారు. వెంకటేష్, త్రివిక్రమ్ కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమాపై మొదటి నుంచే మంచి అంచనాలు నెలకొన్నాయి. తొలుత ఈ చిత్రాన్ని అక్టోబర్ 2న విడుదల చేయాలని మేకర్స్ భావించారు. ఆ తర్వాత అక్టోబర్ 9కు వాయిదా వేశారు. అయితే అనుకున్న సమయానికి సినిమా థియేటర్లలోకి రాకపోవడంతో అభిమానులు నిరాశకు గురయ్యారు.సినిమాకు సంబంధించిన కొన్ని పనులు , టెక్నీకల్ వర్క్ సంబంధించిన అంశాల కారణంగా విడుదలను మరోసారి వాయిదా వేశారు. ఫైనల్ గా ఈ సినిమాను అక్టోబర్ 30న విడుదల చేసేందుకు చిత్రబృందం సిద్ధమైంది. వరుస వాయిదాలతో ఎదురుచూస్తున్న అభిమానులకు ఈ వార్త ఊరటనిస్తోంది. వెంకటేష్, త్రివిక్రమ్ గతంలో రచయితగా వచ్చిన సినిమాలు ప్రేక్షకులను అలరించినప్పటికీ, దర్శకుడిగా త్రివిక్రమ్‌తో వెంకటేష్ చేస్తున్న ఈ చిత్రం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. కుటుంబ కథలు, వినోదాత్మక సన్నివేశాలు, భావోద్వేగాలను తెరపై అద్భుతంగా చూపించడంలో వెంకటేష్‌కు మంచి పేరుంది. త్రివిక్రమ్ తనదైన సంభాషణలు, కథనంతో ఈ సినిమాను ఎలా తీర్చిదిద్దారనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది.



## మూడేళ్లు ఆ డైరెక్టర్ ఇంటి చుట్టూ తిరిగా.. నెలకు రూ.50 వేల జాబ్ కూడా వదిలేసా..

సినిమా రంగంలో సక్సెస్ సాధించిన ప్రతి దర్శకుడి వెనుకా ఒక ఆసక్తికరమైన ప్రయాణం ఉంటుంది. తెరపై కనిపించే పేరు, క్రేజ్ రావడానికి ముందు ఎన్నో అవమానాలు, ఎదురుచూపులు, రిజెక్షన్స్ ఎదుర్కొన్నవాళ్లు చాలామందే ఉన్నారు. అలాంటి కష్టాల నుంచి దర్శకుడిగా ఎదిగిన వారిలో శ్రీకాంత్ ఓదెల ఒకరు. దసరా, ది ప్యారడైజ్ వంటి చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆయన.. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన రోజులను తాజాగా ఓ ఇంటర్వ్యూలో గుర్తుచేసుకున్నారు. శ్రీకాంత్ ఓదెలకు చిన్నప్పటి నుంచే సినిమా అంటే ఆసక్తి. అయితే దర్శకుడిగా మారాలనే లక్ష్యంతో ఆయన వేసిన తొలి అడుగులు అంత సులభంగా సాగలేదు. ముఖ్యంగా తనకు ఎంతో ఇష్టమైన దర్శకుడు సుకుమార్ దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేయాలనే కోరికను నెరవేర్చుకోవడానికి చాలా కాలం ప్రయత్నించారట.ఇంటర్మీడియట్ చదువుతున్న సమయంలో శేషు అనే లెక్చరర్ ద్వారా సుకుమార్‌తో పరిచయం ఏర్పడే అవకాశం లభించిందని శ్రీకాంత్ తెలిపారు. ఆ పరిచయాన్ని ఉపయోగించుకుని సుకుమార్ టీమ్‌లో చేరేందుకు ప్రయత్నించినప్పటికీ అప్పట్లో అవకాశం దక్కలేదట. ‘ఆర్య 2’ తర్వాత అన్నపూర్ణ స్టూడియోలో సుకుమార్‌ను కలిసినట్లు శ్రీకాంత్ వెల్లడించారు. అప్పటి నుంచి ఆయన దగ్గర పనిచేయాలనే పట్టుదల మరింత పెరిగిందట. అవకాశం కోసం ఏకంగా మూడేళ్ల పాటు సుకుమార్ ఇంటి చుట్టూ తిరిగినట్లు చెప్పారు.రోజూ ఉదయం అపార్ట్‌మెంట్ దగ్గరకు వెళ్లి సుకుమార్‌ను



## ఆరోవారం ఓటింగ్‌లో దుమ్మురేపుతోన్న రోహిత్.. డేంజర్ జోన్‌లో ఆ ఇద్దరు..

బిగ్ బాస్ ఇంట్లో మూడో వారం కెప్టెన్సీ కంటెండర్ టాస్కులు ఆసక్తికరంగా సాగుతున్నాయి. కంటెస్టెంట్ల మధ్య పోటీ, గొడవలు, భావోద్వేగాలు ఒకవైపు కొనసాగుతుండగా.. మరోవైపు ఇంటి సభ్యుల ఆటతీరుపై బయట ప్రేక్షకుల్లో ఉన్న అభిప్రాయాలను బిగ్ బాస్ స్క్రీన్‌పై చూపించడం హాట్ టాపిక్‌గా మారింది. ముఖ్యంగా షాలినీ, రాం ప్రసాద్, త్రిగుణ్, వర్షిణి, సుధీర్‌లపై వచ్చిన కామెంట్లు ఇంట్లో చర్చకు దారితీశాయి. కెప్టెన్సీ కంటెండర్ టాస్కుల్లో భాగంగా రెండు బజర్‌లను ముందుగా ఎవరు టచ్ చేశారనే దానిపై నరేష్, వంశీ మధ్య వివాదం తలెత్తింది. ఈ విషయాన్ని తేల్చే బాధ్యత త్రిగుణ్‌పై పడింది. మొదట నరేష్ ముందుగా బజర్ పట్టుకున్నాడని చెప్పిన త్రిగుణ్.. ఆ తర్వాత తన నిర్ణయాన్ని మార్చుకున్నాడు. చివరకు వంశీనే ముందుగా బజర్ టచ్ చేశాడని ప్రకటించాడు. ఒకవేళ తన నిర్ణయం తప్పయితే దానికి తానే బాధ్యత వహించి పనిష్మెంట్ తీసుకుంటానని త్రిగుణ్ చెప్పడం ఆసక్తికరంగా మారింది.

మరో టాస్క్‌లో వంశీ, ఝాన్సీ పోటీ పడగా.. ఝాన్సీ విజయం సాధించింది. దీంతో ఆమెకు కెప్టెన్సీ కంటెండర్‌గా నిలిచే అవకాశం రావడంతో పాటు ఫ్యామిలీ ఫోటోను పొందే ఛాన్స్ కూడా దక్కింది. అయితే తనకు లభించిన ఆప్షన్స్‌లో నరేష్‌కు సంబంధించిన లెటర్‌ను ఎంచుకున్న ఝాన్సీ.. దాన్ని ముక్కలు చేయడంతో నరేష్‌కు టెన్షన్ మొదలైంది. తర్వాత కంటెస్టెంట్లకు కాస్త రిలీఫ్ ఇచ్చేలా గార్డెన్ ఏరియాలోకి బిగ్ బాస్ భారీగా ఫుడ్ పంపించాడు. ఇంటి సభ్యులంతా కలిసి ఫుడ్‌ను ఎంజాయ్ చేశారు. కానీ ఆ ఆనందం